ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
29-5-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 118, పేజీలు : 10+4 వెల : 6.50

కేంద్రమంత్రి షెకావత్‌తో సిఎం జగన్ భేటీ

టిడిపికి పూర్వ వైభవం ఖాయం: బాలకృష్ణ


2లో


ఆదివారం రాజమహేంద్రవరంలో జరిగిన మహానాడులో నాగలిపట్టిన చంద్రబాబు, సభకు హాజరైన అశేష అభిమానులు

కురుక్షేత్ర యుద్ధం ప్రారంభం
రాజమహేంద్రవరం దద్దరిల్లే విధంగా మహానాడు ప్రభంజనం
భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో మేనిఫెస్టో: చంద్రబాబు
ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళులు

## రాజకీయ రౌడీలు ఖబడ్దార్

**రాజమహేంద్రవరం బ్యూరో, మే28,(ప్రభాతవార్త):** రాజకీయ రౌడీలు ఖబడ్దార్...మీ ఆటలు సాగవు... కురుక్షేత్ర యుద్ధం ప్రారంభమైంది అంటూ తెలుగుదేశం పార్టీ మహానాడు పండుగ, ఎన్టీఆర్ శత జయంతి వేడుకలో జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సమర శంఖం పూరించారు. తూర్పుగోదావరి జిల్లా వేమగిరిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశానికి జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, ఎన్టీఆర్ తనయుడు సినీ నటుడు నందమూరి బాలకృష్ణ, నందమూరి రామకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు రోజులుగా సుమారు 48 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత ఉన్నా లెక్కచేయకుండా సాయంత్రం హోరుగాలి వర్షంలో సైతం పట్టించుకో కుండా తెలుగుజాతి గర్వపడే విధంగా యుగ పురుషుని శత జయంతి ≫2


కొత్త పార్లమెంటులోకి రాజదండాన్ని తీసుకొస్తున్న ప్రధాని మోడీ

వచ్చే పాతికేళ్లు అమృతకాలం

# పార్లమెంటు చరిత్రలో నవశకం

● కొత్త ప్రజాసామ్య సౌధం జాతికి అంకితం ● రాజదండాన్ని స్పీకర్ ఆసనంవద్ద ప్రతిష్ఠించిన ప్రధాని మోడీ ● కొత్త పార్లమెంటు తీసుకునే నిర్ణయాలు భవిష్యత్ భారతావనికి దోహదం: పిఎం

**న్యూఢిల్లీ, మే 28:** కొత్తపార్లమెంటుభవనం నవీనభారతావని ఆకాంక్షలకు అనుగునంగా పూర్తిచేసుకుందని, ప్రతి భారతీయుడు ఈభవనం ప్రారంభోత్సవంతో గర్వంగా భావిస్తున్నారని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. ప్రధానిమోడీ ఆదివారం కొత్త పార్లమెంటు భవనం ప్రారంభించిన రాజదండాన్ని లోక్‌సభ స్పీకర్ ఆసనం పక్కనే ప్రతిష్టింపచేసారు. అనంతరం కొత్తపార్లమెంటు భవనంలో హాజరయిన ప్రముఖులనుద్దేశించి ఆయన మాట్లాడారు. కొత్తపార్లమెంటుభవనం ముందు ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని ప్రారంభించి అధికారికంగా భవనాన్ని ప్రారంబించినట్లుప్రకటించారు. భారత్ ప్రజాస్వామ్య దేశం మాత్రమే కాకుండాప్రజాస్వామ్యానికి తల్లివంటిదని ఆయన అన్నారు. కొత్త భవనం ఆత్మనిర్భర్‌భారత్‌కు ప్రతీకగా నిలిచిందన్నారు. ఈ కొత్తభవనంలో తీసుకున్న నిర్ణయాలు ఇపుడు భవిష్యత్ భారతావని అభివృద్ధికి దోహదంచేస్తాయన్నారు. భారత్ అభివృద్ధి ఇకపై ఇతర దేశాలకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. నెమలితరహాలో రూపొందించిన పార్లమెంటు లోక్‌సభ హాలులో హాజరయిన ప్రముఖులనుద్దేశించి మోడీ మాట్లాడారు. ఈ అభివృద్ధి ప్రయాణంలో దేశం కొన్ని అడ్డంకులు ఎదుర్కొందని, ఈరోజువాటన్నింటినీ అధిగమించి ముందుకు పోతున్నామన్నారు. దేశంలోని 140 కోట్ల ఆకాంక్షలకు ప్రతీకగా కొత్త పార్లమెంటు ≫7



రాష్ట్ర విభజన సమస్యలను

# వెంటనే పరిష్కరించండి


ఆదివారం న్యూఢిల్లీలో కేంద్రహోంమంత్రి అమిత్‌షాతో సిఎం జగన్ భేటీ దృశ్యం

కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో సిఎం జగన్ భేటీ
రూ. 10 వేల కోట్లుపైగా నిధుల విడుదలపై ధన్యవాదాలు తెలిపిన సిఎం

**విజయవాడ,మే28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర విభజన సమస్యలను తక్షణం పరిష్కరించాలని, కేంద్రం చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు విజ్ఞప్తి చేసారు. రాష్ట్రానికి రూ.10వేల కోట్లకుపైగా రెవెన్యూలోటు నిధులను విడుదల చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. గత మూడు రోజులుగా ఢిల్లీలో పర్యటిస్తున్న సిఎం జగన్మోహనరెడ్డి రాష్ట్రానికి తిరిగి బయలుదేరడానికి ముందు ఆదివారం రాత్రి తొమ్మిదిన్నర గంటల సమయంలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను కలుసుకున్నారు. అమిత్‌షాను సిఎం జగన్మోహనరెడ్డి రాష్ట్రం తరుపున సత్కరించారు. జ్ఞాపికను అందించారు. అమిత్‌షాతో భేటీ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై సిఎం జగన్ కీలకంగా ప్రస్తావించారు. సౌత్‌జోనల్ కమిటీ సమావేశంలో భాగంగా ప్రస్తావించిన విభజన ≫2


ఈ ఉదయం నింగికి దూసుకెళ్లడానికి సిద్ధంగా ఉన్న జిఎస్‌ఎల్‌వి ఎఫ్12 రాకెట్

## జిఎస్‌ఎల్‌వి ఎఫ్12 ప్రయోగం నేడే

విజయవంతంగా కౌంట్‌డౌన్

**శ్రీహరికోట (తడ), మే 28 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ జిఎస్‌ఎల్‌వి రాకెట్‌ను గురితప్పకుండా ప్రయోగించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. సోమవారం ఉదయం 10.42 గంటలకు జిఎస్‌ఎల్‌వి ఎఫ్12 పేరుతో నిర్మితమైన రాకెట్‌ను శాస్త్రవేత్తలు ప్రయోగించనున్నారు. ≫6


ఆదివారం కొత్త పార్లమెంటు ప్రారంభ వేడుకల్లో పాల్గొన్న సిఎం జగన్. చిత్రంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తదితరులు

## కొత్త పార్లమెంటులో జగన్

ప్రారంభ వేడుకల్లో పాల్గొన్న సిఎం

**విజయవాడ,మే28, ప్రభాతవార్త ప్రతినిధి:** భారత దేశ చరిత్రలో నూతన పార్లమెంటు భవన నిర్మాణం సువర్ణాక్షర లిఖితమవుతుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. ఈ అద్భుత భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం లభించడం ఎంతో సంతోషదాయకమన్నారు. నూతనంగా నిర్మించిన పార్లమెంటు భవనాన్ని ఆదివారం ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించి, జాతికి అంకిత మిచ్చారు. ఎంపీలు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రుల కలిసి ఆయన నూతన పార్లమెంటు భవనానికి చేరుకున్నారు. వివిధ మతాల పెద్దలు సిఎం జగన్‌ను ఈ సందర్భంలో కలుసుకుని ఆశీస్సులు అందించారు. పార్లమెంటు భవనం ప్రారంభ కార్యక్రమంలో ఆయన ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి ఆహ్వానితులకు కేటాయించిన సీట్లో కూర్చు న్నారు. ప్రధాని పార్లమెంటు భవనాన్ని ప్రారంభించి, జాతికి అంకితమిస్తూ ప్రసంగిస్తున్న సందర్భం ఉద్విగ్నతకు గురిచేసిందని సిఎం జగన్ వ్యాఖ్యానించినట్లు సమాచారం. ఈ భవన ప్రారంభానికి ముందు సిఎం జగన్ నూతన పార్లమెంటు భవన నిర్మాణాన్ని రికార్డు కాలంలో నిర్మించేందుకు ఎంతో కృషి చేసిన ప్రధాని నరేంద్రమోడీకి సిఎం జగన్ అభినందనలు తెలిపారు. పార్లమెంట్ అనేది ప్రజాస్వామ్య దేవాలయం, అది మన దేశం యొక్క ఆత్మను ప్రతిబింబిస్తుందన్నారు.

నిజమైన ప్రజాస్వామిక స్ఫూర్తితో ఈ చారిత్రాత్మక కార్యక్రమానికి విచ్చేసినట్లు ప్రకటించారు. మన దేశీయ పరిజ్ఞానంతో 75 ఏళ్ల స్వాతంత్ర భారతంలో నూతనపార్లమెంటు నిర్మాణం ≫7

పెట్రోలు ట్యాంకులో పడి

# ముగ్గురు మృతి

రిస్క్ టీమ్ ప్రయత్నించినా దక్కని ఫలితం

**రాయచోటి, మే 28ప్రభాతవార్త:** అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం జాతీయ రహదారిలో ఉన్న బషీర్ ఖాన్ పెట్రోల్ పంపులో పెట్రోల్ ట్యాంక్ క్లీన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు ముగ్గురు పడి మృతి చెందారు. హిందుస్థాన్ పెట్రోలియం లిమిటెడ్ కంపెనీ యాజమాన్యం పెట్రోల్ ట్యాంక్ క్లీన్ చేయడానికి కడప నుంచి ముగ్గురిని ఇక్కడికి పంపడం జరిగింది. ఈ క్రమంలో ఒక వ్యక్తి కిందికి దిగి క్లీన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు ట్యాంక్‌లో పడిపోవడం జరిగింది. అనంతరం అతన్ని కాపాడే క్రమంలో మిగతా ఇద్దరు పడిపోయారు. అగ్నిమాపక దళం, పోలీసులు శ్రమించి ఒకరిని పైకి లాటి హుటాహుటిన ఆస్పత్రికి పంపడం జరిగింది. అతను కూడా ఆస ్పత్రిలో చికిత్స పందుతూ మృతి చెందడం జరిగింది. రెస్క్యూ టీమ్, పోలీసులు శ్రమించి మిగతా ఇద్దరిని బయటకు తీసినా వారు కూడా మృతి చెందడం జరిగింది. ఈ సంఘటనపై బషీర్ ఖాన్ పెట్రోల్ బంక్ యాజమాన్యం తీవ్ర దిగ్భ్రాంతి చెందారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.



## రామవరం వద్ద రోడ్డు ప్రమాదం

ముగ్గురు మృతి, ఒకరి పరిస్థితి విషమం

**విజయనగరం, మే 28 ప్రభాతవార్త :** మండలంలోని కరకవలస పప్పుల మిల్లు వద్ద ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో లోకవరపు గ్రీష్మ (10), దుర్గాసి నాగరాజు (45), లోకవరపు సత్యారావు (40) మృతి చెందిన సంఘటన చోటుచేసు ≫2

# కృష్ణపై మూడు ఆనకట్టలు

నది నీరు సముద్రంలో కలిసిపోకుండా ఒడిసి పట్టేందుకే ఈ చర్యలు: సిఎం జగన్

**విజయవాడ,మే28 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సిఎం జగన్ ఆదేశించారు. ఇప్పటికే ఆ దిశలో కార్యచరణను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ దిశలో నిర్దిష్ట వ్యవధిలో ఆయా ప్రాజెక్టులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందులో భాగంగానే ప్రతిపాదిత సాగునీటి పథకాలన్నింటిని సకాలంలోపూర్తిచేయాలని ఆదేశించారు. ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలను సస్యశ్యామలంచేసేదిశలో సాగునీటి పథకాలను ప్రకటించామన్నారు. సాగునీటి పథకాలు సత్వరం నిర్మాణం పూర్తి చేసుకునే దిశలో చర్యలుండాలన్నారు. సాగు నీటి ప్రయోజనాలను అనుసరించి కొత్త చేపట్టిన ప్రాజెక్టులు నిర్మాణ దశకు చేరుకోవాలన్నారు. కృష్ణా నదిపై 1,323 కి.మీ వద్ద అంటే ప్రకాశం బ్యారేజికి 12 కి.మీ.ల దిగువన 2.70 టిఎంసిల సామర్థ్యంతో బ్యారేజీని నిర్మించనున్నామన్నారు. బ్యారేజీ నిర్మాణానికి అవసరమైన సర్వే, ఇన్వెస్టిగేషన్ పనులు, భూసేకరణ కోసం రూ.102.17 కోట్లను ఇప్పటికే ప్రభుత్వం మంజూరు చేసింది.

సముద్రంలో కలుస్తున్న కృష్ణా వరద జలాలను ఒడిసి పట్టేందుకు ప్రకాశం బ్యారేజి ఎగువన.. పులిచింతలకు దిగువన పది టిఎంసిల సామర్థ్యంతో మరో బ్యారేజి నిర్మించేందుకు సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డిపిఆర్)ను రూపొందించాలని జలవనరుల శాఖను ప్రభుత్వం ఆదేశించింది. ప్రకాశం బ్యారేజికి దిగువన చోడవరం - రామచంద్రాపురం మధ్య రూ.1,215 కోట్లతో, బండి కొల్లంక - రావి అనంత వరం మధ్య రూ.1,350 కోట్లతో బ్యారేజీల నిర్మాణానికి ఇప్పటికే ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. కృష్ణా నదిపై 1,373 కి.మీ వద్ద అంటే ప్రకాశం బ్యారేజికి 62 కి.మీ దిగువన 3.25 టిఎంసిల సామర్థ్యంతో మరో బ్యారేజి నిర్మించనున్నారు. సర్వే, ఇన్వెస్టిగేషన్ తదితర పనులు, భూసేకరణ కోసం రూ.102.20 కోట్లను ఇప్పటికే సర్కార్ మంజూరు చేసింది. కృష్ణానదిపై మూడు బ్యారేజీల నిర్మాణం అంతర్గత జలరవాణా, ఉపరితల రవాణాలకు ఊతం ఇస్తుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ప్రకాశం బ్యారేజి ఎగువన, ≫6




ఆదివారం మహానాడు సభలో మేనిఫెస్టో అంశాలు విడుదల చేస్తున్న చంద్రబాబు. చిత్రంలో బాలకృష్ణ, లోకేష్ తదితరులు

# రాజకీయ రౌడీలు ఖబడ్దార్

≫ వేడుకలకు లక్షలాదిగా తరలి రావడం రాజమహేంద్రవరం దద్దరిల్లే విధంగా మహానాడు, యుగపురుషుడు శత జయంతి వేడుకల ప్రభంజనమని చంద్రబాబు అన్నారు. నాడు క్రీస్తు పూర్వం, క్రీస్తు శకం అని చెప్పుకునే వారని, నేడు ఎన్టీఆర్ పుట్టక ముందు.. ఎన్టీఆర్ పుట్టిన తర్వాత అని చెప్పుకునే విధంగా సినీ జీవితంలో ఆయన చేసిన నటన వేషాలు ఎవరికీ సాధ్యం కాకుండా ఉన్నాయని, అదేవిధంగా తక్కువ కాలంలో రాజకీయంలో చరిత్ర సృష్టించారని నేడు గల్లి నుండి ప్రపంచ దేశాలలో సుమారు వందకు పైగా దేశాలలో ఆయన శత జయంతి వేడుకలు నిర్వహించారంటే ఏ విధంగా గుర్తింపు తెచ్చుకున్నారో అర్థం చేసుకోవాలన్నారు. ఆయన ఆశయాల సాధన కోసం తెలుగుదేశం పార్టీ పేద బడుగు బలహీన వర్గాలు, మహిళలు, రైతులు, యువతకు సముచిత స్థానం కల్పిస్తూ పాలన చేయడం జరుగుతుందన్నారు. జగన్ నాలుగేళ్ల పాలనలో ఆర్థికంగా, రాజకీయంగా మానసికంగా ఇబ్బంది పెట్టారన్నారు. తెలుగుదేశం పార్టీని దెబ్బ తీద్దామనుకున్న వాళ్లు కాలగర్భంలో కలిసి పోయారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.

రాజకీయ రౌడీలు ఖబడ్దార్ మీరు నాలుగేళ్లలో దోచుకున్న దాచుకున్న సొమ్మును తప్పనిసరిగా కట్టిస్తాను.. మీరు ఎక్కడ దాక్కున్నా ఊరుకునేది సహించేది లేదు అంటూ చంద్రబాబు జగన్ ప్రభుత్వాన్ని పరోక్షంగా హెచ్చరించారు. ఎంతో పండుగ వాతావరణంలో మహానాడు ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు పండుగ నిర్వహించుకుంటూ ఉంటే అడ్డంకులు తగులుకుంటూ ఇబ్బందులు పెడతారా ఇటువంటి తప్పుడు రాజకీయాలు పనికిమాలిన రాజకీయాలు చూస్తూ ఊరుకునేది లేదంటూ సైకిల్ స్పీడుతో తొక్కించుకుపోతాం అంటూ హెచ్చరించారు. ప్రతీ ఒక్కరిని ఆదుకునేది కాపాడేది తెలుగుదేశం ప్రభుత్వమేనంటూ ముద్దులకు డబ్బులకు మరోసారి మోసపోయి తప్పు చేయవద్దు అంటూ చంద్రబాబు సూచించారు. అనంతరం భవిష్యత్తుకు గ్యారంటీ అంటూ మేనిఫెస్టో విడుదల చేశారు. మహిళలకు ఆడబిడ్డ నిధి 18 నుండి 59 సంవత్సరాల వరకు ప్రతి నెల ఆడబిడ్డ అకౌంట్లో 1500 రూపాయలు చెల్లిస్తానన్నారు. తల్లికి వందనం పేరుతో చదువుకుంటున్న ప్రతి పిల్లవాడికి ఇంటిలో ఎంతమంది ఉంటే అంతమందికి సంవత్సరానికి రూ.15వేల రూపాయలు చెల్లిస్తామన్నారు. పిల్లలు ఎంతమంది ఉన్నా స్థానిక సంస్థలలో పోటీచేసే అర్హత కల్పిస్తామన్నారు. దీపం పథకం కింద సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా అందజేస్తామన్నారు. ఆడపిల్లలకు ఉచితంగా బస్సు ప్రయాణం కల్పిస్తామన్నారు. యువగళం పేరుతో యువతకు ఐదేళ్లలో 25లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ఉద్యోగం రాని పక్షంలో ప్రతినెల రూ.3వేల రూపాయలు నిరుద్యోగ భృతి కల్పిస్తామన్నారు. రైతులు ఆత్మగౌరవంతో బతికే విధంగా చేస్తామని అన్నదాతకు ఏడాదికి రూ.20వేల రూపాయలు అందజేస్తామన్నారు. ఇంటింటికి మంచి నీరు పథకం పేరుతో కుళాయి కనెక్షన్ ఇప్పిస్తామన్నారు. పూర్..రిచ్.. పథకం ద్వారా పేదవారిని ధనికులు చేయడమే సంకల్పంతో పని చేస్తామన్నారు.

2029కి రాష్ట్రాన్ని ప్రపంచ దేశాలలోనే అగ్రగామిగా చేయాలనుకునే సంకల్పంతో నాడు పాలన చేస్తుంటే మీరు ముద్దులకు మోసపోయి ఒక్కసారి అంటూ అవకాశం కల్పించి రాష్ట్రాన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే విధంగా చేశారన్నారు. నమ్మకంతో సమర్థమైన పాలన అందిస్తామని.. ఇది ప్రారంభం మాత్రమేనని.. భవిష్యత్తులో మరిన్ని రూపకల్పన చేసి ఆర్థిక అసమానతలను తొలగిస్తామని.. కురుక్షేత్ర యుద్ధ౦ మొదలైందంటూ చంద్రబాబు సమర శంఖం పూరించారు. దీంతో సభా ప్రాంగణంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు లేచి నిలుచుని కరతాళ ధ్వనులతో బాణా సంచాల మధ్య తమ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు రాష్ట్ర్టాలలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:28/05/23

DAY - SINGAM SERIES Dr No:188
1st Prize Rs.100000/- 561362
2nd Prize Rs.7000/- 31081
3rd Prize Rs.3500/-
02632 23176 25141 28936 34522
52319 61635 80629 86389 93449
4th Prize Rs.200/-
0118 0617 0784 1874 3548 5181 5440
6355 8354 8870
5th Prize Rs.100/-
0028 1458 1572 2919 2944 2984 4600
6785 7612 9257
6th Prize Rs.50/-
0315 1576 2551 3748 4917 7239 8857
0424 1580 2578 3910 4951 7357 8886
0493 1732 2741 3965 5033 7488 8937
0524 1757 2841 4034 5454 7626 8995
0577 1768 2893 4070 5537 7959 9052
0584 1845 2929 4206 5763 8055 9055
0655 1883 3007 4340 5935 8195 9363
0812 1921 3271 4351 5990 8421 9375
0994 2052 3293 4368 6021 8439 9829
1015 2064 3319 4436 6196 8443 9960
1044 2159 3431 4446 6334 8497
1229 2190 3448 4500 6476 8578
1288 2368 3497 4549 7009 8720
1328 2432 3505 4574 7075 8765
1516 2460 3533 4621 7235 8787

DAY - KUIL SERIES Dr No:188
1st Prize Rs.100000/- 489248
2nd Prize Rs.7000/- 80631
3rd Prize Rs.3500/-
09398 19852 21607 55415 59759
60098 65544 76430 78222 97281
4th Prize Rs.200/-
0057 0379 1824 1902 2893 5591 6806
7583 7596 9499
5th Prize Rs.100/-
0346 1347 1970 2506 6881 6944 7423
7911 8856 9342
6th Prize Rs.50/-
0014 1606 3431 4765 6302 7602 8698
0055 1756 3487 4839 6463 7615 8749
0251 1781 3495 4877 6578 7620 8894
0264 1836 3592 5073 6679 7630 9079
0439 2160 3709 5084 6704 7793 9133
0444 2376 3721 5132 6865 8014 9177
0669 2422 4049 5376 7005 8088 9244
0702 2598 4097 5479 7016 8097 9539
0756 2617 4238 5690 7123 8137 9775
0913 2722 4262 5699 7205 8149 9876
0939 2732 4278 5812 7262 8192
1164 3254 4291 5934 7360 8237
1289 3307 4328 6083 7462 8567
1440 3378 4606 6126 7549 8659
1498 3418 4693 6147 7553 8682

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:28/05/23

DAY - ROSA SERIES Dr No:188
1st Prize Rs.100000/- 998183
2nd Prize Rs.7000/- 89906
3rd Prize Rs.3500/-
09463 24409 41150 44307 46541
50913 58116 58517 60674 74755
4th Prize Rs.200/-
0038 0434 2878 3646 4851 7441 8231
8387 9059 9814
5th Prize Rs.100/-
0874 0930 1804 2952 5135 5529 5597
6039 6656 9534
6th Prize Rs.50/-
0125 1631 2695 4547 6275 7967 9160
0140 1639 3053 4806 6300 8174 9181
0307 1707 3363 4952 6351 8259 9185
0444 1782 3416 5081 6424 8437 9348
0600 1794 3444 5131 6436 8478 9391
0862 1940 3469 5153 6524 8557 9443
0872 1950 3560 5198 6653 8574 9460
1060 2036 3583 5242 6765 8631 9613
1119 2153 3848 5461 6826 8771 9712
1137 2256 3854 5558 6857 8789 9796
1214 2286 3901 5665 6872 8826
1351 2335 3905 5707 7147 8898
1395 2581 3968 5840 7185 8923
1480 2611 4202 5968 7280 9040
1615 2636 4523 5986 7701 9042

DAY - DEAR SERIES Dr No:188
1st Prize Rs.100000/- 639627
2nd Prize Rs.7000/- 93979
3rd Prize Rs.3500/-
05108 30425 31229 36814 37999
46009 68787 83846 88182 98720
4th Prize Rs.200/-
3612 4446 5134 5524 5905 6115 7775
8483 9080 9594
5th Prize Rs.100/-
0074 0819 1300 2948 4518 8735 9096
9368 9426 9936
6th Prize Rs.50/-
0066 1825 2753 4106 5987 7554 9115
0231 1886 2772 4322 6025 7853 9222
0241 1962 2815 4355 6038 8006 9223
0471 1998 2879 4783 6148 8091 9333
0522 1999 2981 4961 6268 8113 9442
0595 2059 3031 4980 6380 8199 9514
0924 2067 3079 5002 6907 8452 9536
1108 2097 3086 5074 6993 8456 9565
1260 2156 3221 5137 7052 8517 9797
1331 2364 3404 5172 7083 8613 9941
1333 2443 3424 5268 7120 8667
1554 2467 3539 5432 7164 8793
1646 2483 3680 5466 7333 8806
1712 2564 3714 5479 7464 8825
1737 2748 3905 5543 7544 8958

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:28/05/23

DAY - THANGAM SERIES Dr No:188
1st Prize Rs.100000/- 233954
2nd Prize Rs.7000/- 12303
3rd Prize Rs.3500/-
03349 16684 21110 22623 24841
61195 66437 69245 69458 95398
4th Prize Rs.200/-
1135 3901 4350 4594 5456 6403 6652
9234 9803 9897
5th Prize Rs.100/-
0220 0902 3634 4222 4494 6268 6714
7115 8425 9618
6th Prize Rs.50/-
0006 1420 2877 4593 6433 7852 8835
0062 1436 2939 4730 6439 7882 9001
0070 1642 3011 4762 6658 7996 9148
0094 1684 3264 4914 6845 8020 9167
0132 1819 3432 5135 6920 8062 9370
0806 1822 3546 5380 6966 8121 9390
0868 1918 3597 5469 7137 8213 9542
0869 2004 3700 5541 7166 8219 9609
0897 2069 3831 5762 7290 8351 9694
1027 2092 3878 6078 7314 8368 9938
1079 2169 3955 6080 7462 8414
1121 2355 4060 6169 7476 8442
1321 2363 4359 6217 7630 8468
1347 2632 4475 6240 7637 8650
1409 2833 4553 6281 7657 8780

DAY - VAIRAM SERIES Dr No:47
1st Prize Rs.50000/- 512489
2nd Prize Rs.7000/- 03255
3rd Prize Rs.3500/-
11229 15392 17283 31430 35544
36275 44900 70710 87530 97765
4th Prize Rs.200/-
0490 0656 0942 2944 4124 5990 8240
8989 9488 9752
5th Prize Rs.100/-
0020 1182 1546 1910 2806 8060 8476
9509 9619 9872
6th Prize Rs.50/-
0117 1794 3923 5531 6623 7776 9310
0209 2007 3945 5702 6648 8065 9576
0212 2106 3954 5765 6668 8098 9625
0476 2329 3989 5856 6850 8211 9665
0765 2454 4098 5970 6931 8285 9712
0831 2699 4222 6003 6969 8308 9726
0849 2739 4257 6011 6977 8417 9784
1151 2753 4466 6039 7247 8468 9809
1197 2763 4628 6161 7250 8578 9879
1205 3025 4754 6277 7270 8673 9903
1275 3107 4781 6278 7469 8896
1410 3134 4930 6357 7513 8943
1499 3438 5026 6429 7540 9089
1643 3694 5293 6480 7561 9093
1747 3886 5363 6486 7643 9161

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:28/05/23

DAY - NALLANERAM SERIES Dr No:188
1st Prize Rs.50000/- 717547
2nd Prize Rs.7000/- 81895
3rd Prize Rs.3500/-
05007 10501 13815 22864 51411
53378 64488 66968 78516 85468
4th Prize Rs.200/-
0437 0997 1914 4524 5127 5217 5687
7023 7893 8979
5th Prize Rs.100/-
0312 1762 2666 4367 4474 4595 4739
7674 8758 9983
6th Prize Rs.50/-
0003 1775 3511 5050 6672 8065 9190
0282 2029 3516 5149 6777 8149 9298
0564 2176 3620 5165 7081 8182 9422
0689 2257 3912 5581 7094 8259 9430
0809 2365 3934 5664 7110 8469 9535
1024 2404 4182 5724 7160 8487 9538
1177 2538 4211 5860 7321 8524 9564
1216 2604 4385 5949 7338 8535 9636
1368 2736 4429 6260 7401 8645 9853
1415 2771 4479 6420 7600 8748 9989
1481 2810 4533 6434 7664 8801
1496 2950 4586 6614 7848 8827
1506 3164 4740 6621 7897 8844
1588 3240 4931 6660 7981 8861
1615 3351 4987 6662 7993 9128

DAY - MANI SERIES Dr No:47
1st Prize Rs.50000/- 943723
2nd Prize Rs.7000/- 59682
3rd Prize Rs.3500/-
24566 28301 33604 39366 40870
47569 52694 67730 67883 93255
4th Prize Rs.200/-
0387 1350 1374 2810 2916 4549 4727
5377 6565 7206
5th Prize Rs.100/-
0090 0436 2579 3334 3409 3537 4642
5732 7414 7537
6th Prize Rs.50/-
0188 1885 2971 4544 6315 7571 8908
0373 1920 3034 4579 6360 7579 8919
0388 1987 3049 4745 6568 7628 9161
0491 2061 3143 4897 6575 7646 9170
0665 2102 3224 4900 6586 7678 9217
0804 2178 3240 4902 6602 7704 9504
1119 2208 3306 4923 6619 7940 9518
1213 2297 3624 5013 6698 8009 9532
1229 2323 3732 5187 6849 8400 9562
1247 2470 3784 5194 6865 8496 9736
1356 2548 3982 5437 7062 8498
1589 2682 4143 5569 7136 8504
1639 2775 4144 5616 7194 8775
1654 2931 4514 5914 7390 8799
1663 2948 4528 6040 7505 8809

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:28/05/23

DAY - KUMARAN SERIES Dr No:188
1st Prize Rs.50000/- 553370
2nd Prize Rs.7000/- 38902
3rd Prize Rs.3500/-
09042 26158 26799 34771 38017
45500 48554 68201 83513 97867
4th Prize Rs.200/-
0852 1245 4047 5127 5331 5379 5768
6782 7958 9715
5th Prize Rs.100/-
0407 0835 2315 3162 3441 3974 5901
8180 8776 9135
6th Prize Rs.50/-
0080 1705 3308 4720 5771 7192 8980
0178 1708 3320 4948 5866 7260 9102
0290 1761 3410 5073 5884 7294 9150
0403 1816 3424 5084 6022 7319 9195
0520 2171 3496 5102 6128 7388 9262
0541 2231 3673 5230 6233 7424 9294
0759 2286 3701 5318 6290 7456 9408
0761 2411 3769 5319 6296 7534 9433
0782 2463 3853 5342 6404 7726 9465
0851 2472 3916 5449 6435 7814 9709
0875 2501 3938 5534 6446 7950
0978 2881 4018 5604 6662 8569
1151 2912 4071 5632 7086 8654
1193 3149 4345 5741 7095 8660
1257 3230 4366 5770 7105 8700

DAY - VISHNU SERIES Dr No:188
1st Prize Rs.50000/- 138681
2nd Prize Rs.7000/- 52321
3rd Prize Rs.3500/-
11859 12937 22514 23401 36022
49740 84903 88293 94251 99035
4th Prize Rs.200/-
3197 4319 4343 5528 5616 6238 6786
7099 8921 9711
5th Prize Rs.100/-
0501 2807 3214 4008 4712 5091 5248
5546 8503 8924
6th Prize Rs.50/-
0045 1393 3131 5003 5920 7438 9222
0080 1443 3170 5066 5932 7489 9390
0347 1452 3266 5086 5981 7563 9447
0400 1477 3364 5253 6115 7571 9533
0497 1669 3438 5356 6265 7685 9630
0770 2316 3453 5406 6291 7690 9650
0854 2399 3748 5541 6448 7826 9695
0903 2424 4110 5544 6851 8136 9765
0922 2549 4140 5558 6894 8186 9773
0966 2603 4324 5631 7093 8387 9931
1028 2633 4447 5639 7187 8478
1125 2849 4451 5641 7258 8758
1279 2872 4701 5677 7322 8765
1305 3025 4777 5838 7323 8774
1367 3094 4781 5918 7404 9098

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:28/05/23

SWARNALAXMI SERIES Dr No:188
1st Prize Rs.50000/- 672128
2nd Prize Rs.7000/- 83436
3rd Prize Rs.3500/-
15226 26105 26644 37378 48965
59430 61424 72841 83721 94393
4th Prize Rs.200/-
2798 3638 3955 6424 7248 7758 7948
8087 9144 9914
5th Prize Rs.100/-
0694 0819 0847 1878 5982 6185 6320
6698 7706 8371
6th Prize Rs.50/-
0018 1125 3036 4271 5379 6585 8694
0162 1396 3253 4272 5438 6956 8836
0243 1582 3524 4516 5446 6974 8969
0295 2129 3584 4527 5647 6994 9042
0312 2187 3614 4812 5783 7052 9213
0402 2194 3631 4833 5999 7066 9512
0483 2246 3775 4841 6011 7194 9631
0497 2310 3853 4852 6178 7249 9652
0576 2429 3890 5129 6260 7694 9732
0657 2492 3911 5130 6284 7792 9781
0722 2688 3931 5158 6418 7993
0751 2761 4084 5212 6426 8042
0776 2896 4131 5287 6427 8140
0843 2941 4179 5338 6465 8414
1038 3006 4205 5345 6472 8563

DAY - LION SERIES Dr No:47
1st Prize Rs.50000/- 214854
2nd Prize Rs.7000/- 47353
3rd Prize Rs.3500/-
14478 25745 36497 47934 58110
58682 69612 71872 82418 93401
4th Prize Rs.200/-
0318 1289 1549 2697 3033 4701 7183
7507 7843 8548
5th Prize Rs.100/-
0526 2843 4290 5136 5480 5822 5905
6350 9252 9379
6th Prize Rs.50/-
0085 2137 3532 5139 6001 7811 9161
0258 2146 3656 5150 6078 7911 9351
0739 2305 3810 5162 6492 8010 9373
0741 2376 3872 5164 6578 8099 9382
0853 2679 4086 5237 6695 8124 9465
0912 2769 4227 5240 6856 8366 9798
1195 2841 4229 5314 7073 8382 9802
1283 2933 4234 5461 7086 8407 9807
1339 3012 4473 5482 7092 8511 9890
1473 3036 4477 5572 7185 8653 9961
1649 3074 4616 5717 7535 8732
1760 3216 4849 5730 7581 8752
1857 3303 4885 5765 7621 9003
1952 3433 4985 5808 7773 9034
2087 3444 5039 5892 7783 9112

# సైకో పాలనను సాగనంపుదాం

## కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేసిన ఎవ్వరినీ వదిలేది లేదు: మహానాడు సభలో నారా లోకేష్



**రాజమహేంద్రవరం బ్యూరో, మే28,(ప్రభాతవార్త):** గడిచిన నాలుగేళ్లుగా అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులు పాలు చేస్తున్న రాష్ట్రంలో సైకో పాలనను సాగనంపుదామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం వేమగిరిలోని మహానాడు సభలో ఆయన ప్రసంగించారు. చంద్రన్న అభివృద్ధి, సంక్షేమం చేస్తే.. జగన్ అవినీతి చేస్తున్నాడని, చంద్రన్న నిలబెడితే జగన్ పగలగొడుతున్నాడని, చంద్రన్న హీరో అయితే జగన్ జీరో అని లోకేష్ పేర్కొన్నారు. ప్రతి పక్షంలోఉండగా పార్టీ జెండా పట్టుకుని ఎన్ని ఇబ్బందులు ఎదురైనా మొక్కవోని దీక్షతో పనిచేస్తున్న పసుపు సైన్యం కార్యకర్తలకు అన్ని వేళలా అండగా ఉంటానని లోకేష్ ప్రకటించారు.కార్యకర్తలను వేధింపులకు గురిచేసిన వాళ్ళు అమెరికా నుంచి అమలాపురంలో ఎక్కడ ఉన్నా సరే, వదిలేది లేదని ఆయన అన్నారు. తన పాదయాత్రను అడ్డు కోవడానికి రాజారెడ్డి రాజ్యాంగం ద్వారా జీఓ తెచ్చారని ఆయన విమర్శించారు. సాగనిస్తే పాదయాత్ర, అడ్డుకుంటే దండయాత్ర అని చెప్పానని, ఎవరూ అడ్డుకోలేక పోయారని లోకేష్ గుర్తు చేశారు. అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం ముందుకు సాగుతున్నానని ఆయన అన్నారు. "ప్లూటు జింక ముందు ఊదు... సింహం ముందు కాదు... ఎన్ని అడ్డంకులు కల్పించినా తగ్గేదేలా" యాత్ర సాగిస్తున్నానని లోకేష్ అన్నారు. ఈ పాదయాత్రలో ప్రజలు కష్టాలు, కన్నీళ్లు తెలుసుకుంటున్నానని అన్నారు. జగన్ పాలనలో అన్ని ధరలు పెంచేసి, చెత్తమీద కూడా పన్ను వేశారని ఆయన పేర్కొంటూ రేపొద్దున మనం పీల్చే గాలిమీద కూడా పన్ను వేసినా ఆశ్చర్యపోనక్కర్లేదని వ్యాఖ్యానించారు. పేదలను దోచుకుంటున్న జగన్ సైకో ..ఈ సైకో పాలన పోయి, 2024లో చంద్రన్న పాలన వసు_ందని లోకేష్ ధీమా వ్యక్తం చేశారు.

# రోడ్డు ప్రమాదం

≫ కుంది. గంట్యాడ ఎస్.ఐ కిరణ్‌కుమార్ నాయుడు అందించిన వివరాల ప్రకారం విజయ నగరం నుంచి గంట్యాడ వైపు వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు పరస్పరం ఢీకొనడటంతో గ్రీష్మ, దుర్గాసి నాగరాజు అక్కడికక్కడే మృతి చెందగా స్థానికులు అందించిన సమాచారం మేరకు 108 వాహనంలో లోకవరపు సత్యారావు, సూరమ్మలను చికిత్స నిమిత్తం విజయనగరం కేంద్రాసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో విశాఖ కెజి హెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ లోకవరపు సత్యారావు మృతి చెందాడు. కేసు నమోదుచేసి పంచనామా అనం తరం పోస్టుమార్టం నిమిత్తం విజయనగరం కేంద్రాసుపత్రికి తరలిం చారు. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో వసాది గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

# ముగ్గురు మృతి

≫ **ప్రాణాన్ని లెక్కచేయకుండా మృతదేహాలను బయటకు తీసిన మీసాల ఆనంద్ :**

పెట్రోల్ ట్యాంక్‌లో మరణించిన మృతదేహాలను సంబేపల్లి మండల దుద్యాల గ్రామం కొండ కింద హరిజనవాడకు చెందిన మీసాల ఆనంద్ తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పెట్రోల్ ట్యాంకర్‌లోకి దిగి శవాలను బయటికి తెచ్చారు. లోపలికి వెళ్లిన ఆనంద్ ఊపిరాడినప్పుడు బయటకు వచ్చి ఆక్సిజన్ పెట్టుకొని మళ్లీ ట్యాంకర్లోకిదిగి సాహస వీరుడుగా ప్రజల మన్ననలు పొందారు.

# టిడిపికి పూర్వవైభవం ఖాయం

## మహానాడు సభలో బాలకృష్ణ



**రాజమహేంద్రవరం బ్యూరో, మే28, (ప్రభాత వార్త):** అన్ని వర్గాల ప్రజలను అవస్థలపాలు చేసి, అన్ని వ్యవస్థలను నాశనం చేసిన ప్రస్తుత పాలన పోయి, తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం రావడం ఖాయమని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. రాజమహేంద్రవరం వేమగిరిలోని మహానాడు సభలో ఆయన ప్రసంగించారు. ఆనాడు ఎన్టీ ఆర్ తెలుగుదేశం పార్టీ పెట్టి అధికారంలోకి వచ్చాక ఎన్నో సంస్కరణలు తెచ్చారని, పేదవాడి ఆకలి తీర్చారని, అందరిలో రాజకీయ చైతన్యం తెచ్చారని, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు ఇచ్చారని ఆయన వివరించారు. అందుకే ఆయన మహానుభావుడు అయ్యాడని, మహాను భావుడు అవ్వాలంటే మహోన్నత వ్యక్తిత్వం, ఆదర్శం వంటి మంచి లక్షణాలు ఉండాలన్నారు. మళ్లీ తెలుగుదేశం పూర్వవైభవం సంతరించు కుని చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని బాలకృష్ణ చెబుతూ అందుకు కార్యకర్తలు కృషిచేయాలని పిలుపునిచ్చారు.

# కేంద్రమంత్రి షేకావత్‌తో సిఎం జగన్ భేటీ



కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షేకావత్‌కు జ్ఞాపికను అందజేస్తున్న సిఎం జగన్

**విజయవాడ,మే28,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టుకు సవరించిన అంచనాలను అనుసరించి నిధులు కేటాయింపు అంశంపై కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ షేకావత్‌తో ఏపీ సీఎం జగన్ బేటీ అయ్యారు.గత మూడు రోజులుగా సీఎం జగన్ ఢిల్లీ పర్యటనల్లో ఉన్నారు.కేంద్రఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో తొలిరోజు బేటీ అయ్యారు.నిన్న నీతిఆయోగ్ పాలకమండలి సమావేశంలో పాల్గొన్నారు.నేడు పార్లమెంటు భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు,అంతకు ముందు ఆయన కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్రసింగ్ షేకావత్‌ను కలుసుకున్నారు.పోలవరం ప్రాజెక్టు సత్వరం పూర్తి కావడానికి సహక రించాలని అభ్యర్ధిచారు.సాంకేతిక నిపుణుల సలహాలు,సూచనల అనంతరం ఢయాఫ్రంవాల్‌దెబ్బతిన్న చోట్ల పునర్‌నిర్మాణం చేసుకుంటూ పనులు చేపట్టామన్నారు.ఇందుకు నిధులు కేటాయించడంతో పాటు, ప్రాజెక్ట్ అత్యంత వేగవంతంగా నిర్మించడానికి రూ.10వేలకోట్లు నిధులు కేటాయించాలని ఆయన మంత్రికి విజ్ఞప్తి చేసారు. ప్రాజెక్టు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తాను సొంతంగా సొంత ఖజానా నుంచి రూ.2600.74 కోట్ల ఖర్చు చేసిందన్నారు.ఇందుకు సంబంధించిన పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాల్సిందిగా తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరారు.పోలవరం ప్రాజెక్టు అంచనాలను టెక్నికల్ అడ్డయిజరీ కమిటీ రూ.55,548 కోట్లుగా నిర్ధారించిందన్నారు. వెంటనే దీనికి ఆమోదం తెలపాల్సిందిగా కోరుతున్నట్లు తెలిపారు..మంచి నీటి సరఫరా అంశాన్ని కుడా పోలవరం ప్రాజెక్టులో భాగంగా చూడాలన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో కాంపొనెంట్ వారిగా నిబంధనలను సడలించాలని విజ్ఞప్తిచేసారు.

# వెంటనే పరిష్కరించండి

≫ సమస్యలు, వాటి పరిష్కారం ప్రక్రియపై అమిత్‌షా, సిఎం జగన్ నడుమ చర్చ జరిగింది. రాష్ట్ర విభజన జరిగి 9 ఏళ్లు పూర్తయిన ఇప్పటికి ఆస్తుల పంపకం సహా విభజన సమస్యలన్ని కుడా పెండింగ్‌లో ఉన్నాయని,వాటిని తక్షణమే పరిష్కరించాలని సిఎం జగన్ కేంద్రమంత్రి అమిత్‌షాను కోరారు.రాష్ట్ర భవిష్యత్తును ఉజ్వలంగా మార్చగల వైద్యం, విద్య, వ్యవసాయం, గృహ నిర్మాణం తదితర రంగాల్లో వివిధ కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల కల్పనా ప్రాజెక్టులు కుంటుపడకుండా గట్టిగా అమలు చేశామని సిఎం జగన్ అమిత్‌షాకు తెలిపారు. ఆర్థికంగా సంక్షోభ సమయలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను ఆదుకునేందుకు తన శక్తిమేరా ప్రయత్నం చేసింది. ఎన్ని అడ్డంకులు ఉన్నా, ఎన్ని ఇబ్బందులున్నా తన వంతు కృషి చేసిందన్నారు.రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల గురించి సిఎం జగన్ అమిత్‌షాకు వివరించారు.పోలీసు వ్యవస్థను పటిష్టంగా అమలు చేస్తున్నామన్నారు.రాష్ట్రంలో ఇటీవల చోటు చేసుకున్న పరిస్థితులపై సిఎం జగన్ అమిత్‌షా వద్ద ప్రస్తావించినట్లు సమాచారం. రాష్ట్రంలో చోటు చేసుకున్న ఆయా సంఘటన సందర్భంలో పోలీసు చురుగ్గా వ్యవహరించిందని తెలిపారు.మరింత పటిష్టంగా స్త్రీలకు వ్యతిరేకంగా జరుగుతున్న నేరాలను నియంత్రించేందుకు వీలుగా దిశ యాక్ట్‌కు చట్టబద్ధత కల్పించేందుకు సహకరించాలని కోరారు. రాష్ట్రాభివృద్ధికి అన్ని విధాలుగా సహకరించాలని అమిత్‌షాను సిఎం జగన్మోహనరెడ్డి కోరారు.నూతన విద్యాసంవత్సరం నుంచి విద్యావిధానంలో పూర్తి స్థాయి మార్పులు తీసుకుని వస్తున్నట్లు తెలిపారు.దీని వలన పూర్వ ప్రాథమిక విద్యాస్థాయి నుంచే విద్యార్థుల్లో సామాజిక విజ్ఞాన అవగాహన కలుగుతుందని వివరించారు.ఆరు కేటగిరిల్లో ఈ విద్యా విధానం ఉంటుందని తెలిపారు,ఉన్నత విద్యా వ్యవస్థలోను మార్పులు తీసుకుని వచ్చినట్లు తెలిపారు.ఉద్యోగ,ఉపాధి కల్పన దృష్టిలోఉందని తెలిపారు.పోలవంం ప్రాజెక్ట్‌తో సహా ఇతర సాగునీటి ప్రాజెక్టులను పూర్తి_ చేసేందుకు సహకరించాలని అమిత్‌షాకు సీఎం జగన్ విజ్ఞప్తి చేసారు.బాలికలు,మహిళలపై జరుగుతున్న దాడులు,అత్యాచారాల నియంత్రణకు నిర్దేశించిన దిశ యాక్ట్ చట్టబద్దతకు సహకరించాలని కోరారు. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలకు ఏపిజెన్‌కో విద్యుత్‌ను సరఫరా చేసింది. జూన్ 2, 2014 నుంచి జూన్ 10, 2017 వరకు విద్యుత్‌ను అందించింది. కేంద్ర ప్రభుత్వ నిర్దిష్ట ఆదేశాల మేరకు ఆ విద్యుత్ పంపిణీ జరిగింది. దీనికోసం రూ.6,284 కోట్లను చెల్లించాల్సి ఉంది. ఈ విషయాన్ని తెలంగాణ డిస్కంలు గుర్తించాయి. కాని ఇప్పటి వరకు ఎలాంటి చెల్లింపులు చేయలేదు. ఇదే సమయంలో తమ ఆర్థిక అవసరాలను తీర్చుకోవడానికి ఏపి విద్యుత్ సంస్థలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నాయి. ఈ విషయంలో కేంద్రం నిర్దిష్ట ఆదేశాలను ఇచ్చినా తెలంగాణ స్పందించలేదన్నారు.కేంద్రం ఈ విషయాన్ని పరిష్కరించాలన్నారు. దీనివల్ల ఏపి విద్యుత్ సంస్థలు బలపడతాయి. బిల్లుల చెల్లింపులకు ఆ డబ్బులు ఉపయోగపడతాయి.అని సీఎం జగన్‌కు అమిత్‌షాకు వివరించారు.ఇదే సమావేశంలో రాష్ట్ర్టంలో తాజా రాజకీయ పరిణామాలపైన సీఎం జగన్‌ను అమిత్‌షాను ఆరా తీసారు.తాము చాలా స్పష్టంగా ప్రభుత్వం పరంగా పేదల సంక్షేమానికి కట్టుబడి ఉంటామని సీఎం వైఎస్ జగన్ అమిత్‌షాకు వివరించారంటునా ్నరు.తాము ఎన్నికల్లోకి చేసిన పనులు చేప్పే ప్రజల్లోకి వెళ్తామన్నారు.రాజకీయ సైద్దాంతికంశాలు ఎలా ఉన్న తాము కేంద్రంతో మైత్రిబంధంతో ఉంటామని సీఎం జగన్ అమిత్‌షాకు చెప్పినట్లు సమాచారం.సీఎం జగన్ చేసిన అనేక వినతులకు సంబంధించి అమిత్‌షా సానుకూలరీతిలోనే స్పందించారంటున్నారు.సీఎం జగన్ రేపు ఉదయం ప్రత్యేక విమానంలో ఢిల్లీ పర్యటనను ముగించుకుని ఏపీ తిరిగి వస్తారన్నది ఇప్పటి సమాచారం.

## వారం - వర్జ్యం

**29-5-2023 సోమవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
జ్యేష్ఠ మాసం, శుక్ల పక్షం, కార్తి రోహిణి
నవమి ఉ.08-34; ఉత్తర రా.01-53
వర్జ్యం ఉ.07-38 ల 09-22
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** విద్యార్థులకు శుభ యోగం. కుటుంబ గౌరవం పెంపొందుతుంది.

**వృషభం:** పనులు పూర్తి చేస్తారు. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**మిథునం:** చర్చలు వాయిదా పడతాయి. ఉద్యోగులకు అధికారుల వత్తిడి ఉంటుంది.

**కర్కాటకం:** స్త్రీలకు శుభ యోగం. ఉత్సాహంగా గడుస్తుంది.

**సింహం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమి స్తారు. సమస్యలు తీరి ఊరట లభిస్తుంది.

**కన్య:** ఆరోగ్య సమస్యలుంటాయి. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.

**తుల:** సంతోషంగా గడుస్తుంది. శారీరక, మానసిక అలసటకు లోనవుతారు.

**వృశ్చికం:** ధర్మ రక్షణకై పాటు పడతారు. క్రయ-విక్రయాలు యథాతథం.

**ధనుస్సు:** రుణాలు చేస్తారు. అనుకోని సంఘటనలు జరిగే అవకాశం.

**మకరం:** విద్యార్థులకు పోటీ పరీక్షల్లో విజయం లభిస్తుంది. చర్చలు వాయిదా.

**కుంభం:** వృథా ఖర్చులు చేస్తారు. శుభ వార్తలు వింటారు.

**మీనం:** చిరు వ్యాపారులకు యథాతథం. పెట్టుబడులను వాయిదా వేయడం మంచిది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## సింహవాహనంపై అనంత తేజోమూర్తి దర్శనం

**తిరుపతి,మే 28 ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుపతినగరంలోని శ్రీగోవిందరాజ స్వామి ఆలయంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్స వాల్లో ఆదివారం ఉదయం గోవింద రాజులు ఎంతో పరాక్రమవంతమైన సింహాన్ని వాహనంగా చేసుకుని భక్తులకు దర్శనమిచ్చారు. మృగాల్లో రారాజు సింహం, గాంభీర్యానికి చిహ్నం సింహం. యోగశాస్త్రంలో సింహం వాహన శక్తికి, శీఘ్రగమ నానికి ఆదర్శం. ఉదయం స్వామివారి వాహన సేవ ఆలయ మాఢవీధుల్లో ఊరేగగా భక్తుల గోవింద నామస్మరణలతో కర్పూర నీరాజనం పట్టారు. గజ రాజులు ముందు నడుస్తుండగా భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ వైభవంగా జరిగింది.

వాహనసేవ అనంతరం ఆలయంలోపల శ్రీదేవి భూదేవి సమేత గోవిందరాజస్వామివారి ఉత్స వర్లకు ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చర ణలతో స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామి, కంకణ భట్టార్ ఏపి శ్రీనివాస దీక్షితులు,ఆలయ డిప్యూటీ ఇఒ శాంతి, ఎఇఒ రవికుమార్, సూపరింటెండెంట్ నారాయణ, ఆలయ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ పాల్గొన్నారు.

## తిరుపతిలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**తిరుపతి,మే 28 ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, విశ్వవిఖ్యాత సినీనటుడు స్వర్గీయ ఎన్టీరామారావు శతజయంతివేడుకల్లో భాగంగా ఆదివారం ఉదయం తిరుపతిలో వైభ వంగా నిర్వహించారు. తెలుగుయువత నాయకులు, టిడిపి పార్టీ నేతలు కలసి ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి ప్రత్యేక పూజలతో, పూలమా లలతో అలంకరించారు. ఈ సందర్భంగా ఇక్కడ కేక్ను కట్చేసి కార్యకర్తలు సంబరాలు జరుపుకు న్నారు. శతజయంతి ఉత్స వాల్లో మహానాడులో భాగంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు నిర్వహించు కోవడం సంతోషకరమని టిడిపి రాయలసీమ మీడియా కోఆర్డినేటర్ బి.శ్రీధర్వర్మ తెలిపారు.



## భోగ శ్రీనివాసునికి ప్రత్యేక సహస్రకలశాభిషేకం

**తిరుమల,మే 28ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆల యంలో ఆనందనిలయంలోని సన్నిధిలో కొలువైన భోగశ్రీనివాసమూర్తికి ఆదివారం ఉదయం వేదో క్తంగా ప్రత్యేక సహస్రకలశాభిషేకం నిర్వహించారు. పల్లవరాణి సామవై కౌతుకమూర్తి మనవాళ పెరుమాళ్ (భోగశ్రీనివాసమూర్తి)ను ప్రతిష్టించిన రోజు పురస్కరించుకుని ఆలయంలోపల అర్చకులు గరుడాళ్వార్ సన్నిధిలో జరిపించారు. శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామి, భోగశ్రీనివాసమూర్తి, విశ్వక్సే నులవారిని వేంచేపుచేసి, వేంకటేశ్వరుని మూలమూర్తికి ముందు గరుడాళ్వార్ సన్నిధిలో భోగ శ్రీనివాసమూర్తిని, ఆయనకు అభిముఖంగా విశ్వక్సే నులవారిని ఉంచారు. అనంతరం శ్రీవారి మూలమూర్తిని భోగశ్రీనివాసమూర్తికి కలుపుతూ దారం కట్టి అనుసంధానం చేశారు. భోగశ్రీనివాస మూర్తికి నిర్వహించే అభిషేకాది క్రతువులు మూల మూర్తికి నిర్వహించినట్లవుతుంది. అనంతరం వేదపండితులు వేదపారాయణం చేయగా, అర్చక స్వాములు ప్రత్యేక సహస్రకలశాభిషేకం వైభవంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్స్వామి, టిటిడి ఇఒ ఏవి ధర్మా రెడ్డి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ శ్రీహరి, పార్పత్తేదార్ ఉమామహేశ్వరరెడ్డి, ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

# యుగపురుషుడు ఎన్టీఆర్



ఆదివారం రాజమహేంద్రవరంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న చంద్రబాబు, బాలకృష్ణ తదితరులు

### ఘనంగా శతజయంతి ఉత్సవాలు

### ఎన్టీఆర్కి చంద్రబాబు, బాలయ్య నివాళి

**రాజమహేంద్రవరం బ్యూరో, మే28, (ప్రభాత వార్త):** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు దివంగత మాజీ సిఎం నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్స వాలను రాజ మహేంద్రవరంలో ఘనంగా నిర్వహించారు. రాజమహేంద్రవరం కోటిపల్లి బస్టాండ్లోని ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, సినీనటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇద్దరు సంయుక్తంగా ఎన్టీఆర్ శత జయంతి ఉత్స వాల్లో పాల్గొనడంతో టిడిపి శ్రేణులు ఉత్సాహంతో జై చంద్రబాబు, జై బాలయ్య, జైజై బాలయ్య అంటూ నినదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యుగపురు షుడు నందమూరి తారక రామారావు అని కొని యాడారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, కులం, మతం, ప్రాంతం బేధాభిప్రాయాలు లేకుండా ప్రతీ ఒక్కరి అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. నేడు ఆ మహనీయుని శత జయంతి ఉత్స వాలను పురస్కరించుకుని ఆయన ఆశయాల సాధన కోసం అహర్నిశలు కృషి చేస్తామన్నారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నిమ్మకాయల చినరాజప్ప, మాజీ మంత్రులు బండారు సత్యనారాయణ మూర్తి, చిక్కాల రామచంద్రరావులు ఎన్టీఆర్ విగ్ర హానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రుద్రరాజు పద్మ రాజు, మత్సేటి శివ సత్యప్రసాద్, నిమ్మలపూడి గోవింద్, ఆళ్ల ఆనందరావు, మజ్జి పద్మ, సూరపనేని రంగారావు తదితరులు పాల్గొన్నారు.

**జేబుదొంగలు హల్చల్...**

ఎన్టీఆర్ శతజయంతి ఉత్స వాలను పురస్క రించుకుని రాజమహేంద్రవరం కోటిపల్లి బస్టాండ్లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుర్పించేందుకు టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ హాజరు కావడంతో టిడిపి శ్రేణులు, బాలయ్య అభిమానులు పోటాపోటీగా తమ నేతలను కలవా లని, సెల్ఫీలు దిగాలని ప్రయత్నించడంతో రద్దీ పెరిగింది. ఇదే అదునుగా చూసిన జేబు దొంగలు పలువురు జేబులకు పనిచెప్పారు. అదేవిధంగా ఒక పాత్రికేయుని చేతికి ఉన్న బ్రాస్ లెట్ కాజేశారు. దీంతో తమ నేతలతో సెల్ఫీలు ఎలా ఉన్నా తమ జేబులు గుల్లయ్యాయని లబోదిబోమంటూ వాపోయారు.

## భోళాశంకరుని దర్శనం కోసం జనం తహతహ!

### రెప్పపాటు దర్శనం కోసం గంటల కొద్ది నిరీక్షణ



**శ్రీకాళహస్తి,మే 28 ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయా నికి రెండు రోజులుగా భక్తులు కదలి తరంగాల్లా కదలి వస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఆలయం భక్తులతో కిక్కిరిసింది.ఎటు చూసినా భక్త జనమే. ఎటు చూసినా వాహనాల రద్దీయే కనబడింది. వరుస సెలవులతో జిల్లాలోని ఆలయాలు కిట కిట లాడుతున్నాయి. ఓ వైపు ఎండ మాడు పగల గొడుతున్నా లెక్క చేయక భక్తులు కదలి వచ్చారు. దాంతో వాయులింగేశ్వరుని దర్శనం కోసం భక్త జనులు సతమతమయ్యారు.ఓ వైపు వారాంతపు రద్దీ మరో వైపు గురుగ్రహం రాశిమారిన సందర్భంగా గురుదక్షిణామూర్తిపూజల కోసం తమిళనాడు,కర్నాటకల నుంచి తండోపతండాలుగా కదలి వచ్చారు.ఆదివారం 30వేలకుపైగా భక్తులు దర్శనం చేసుకున్నారని, ఐదువేలకు పైగా రాహుకేతు దోష నివారణ పూజలు జరిపించుకున్నారని దేవస్థానం ప్రకటించింది.

శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి శ్రద్దలతో వచ్చే భక్తులకు బస సదుపాయాలు ఓ సమస్యగా మారగా శని,ఆదివారాల్లో పొద్దుపోయాక వచ్చే భక్తులకు తిండికి తిప్పలు తప్పటం లేదు.గతంలో చోటు చేసుకున్న కొన్ని సంఘటనలతో ఇఒ వికెసాగర్బాబు వచ్చిన భక్తులకు ప్రసాదాల అందుబాటుకు సంబంధించి పరిశీ లించుకున్నారు. నెల రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తుల తాకిడి పెరుగు తుంది. అయితే ఇక్కడకు వచ్చిన భక్తుల తిప్పలు వర్ణనాతీతంగా మారింది. ఇక్కడి ఆలయం రూపురేఖలుమార్చటానికి భక్తుల సౌకర్యార్థం రూపొందించిన మాస్టర్ ప్లాన్ అమలు అరచేతిలో స్వర్గంగా మారింది.

**శుక బ్రహ్మాశ్రమం వరకు బారులు తీరిన కార్లు:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల వాహనాలు పార్కింగ్ చేయటానికి సరైన సదుపాయం లేదు. సన్నిధివీధిలో ఎక్కడ బడితే అక్కడ పార్కింగ్ సదుపాయం కల్గించారు. కానీ ఎక్కడా నిలువ నీడ లేదు. దేవస్థానం ముక్కుపిండి పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తున్నారు తప్ప వారికి కనీస సదుపాయాలే కల్పించాలనే ధ్యాస లేకపోవటం శోచనీయం. శనివారం ఉదయం నుంచి ఆలయానికి వచ్చిన ఇతర రాష్ట్రాల భక్తులు పడ్డ తిప్పలు వర్ణనాతీతం. ఆలయం నుంచిసుమారు రెండు కిలో మీటర్ల దూరంలోని శుకబ్రహ్మాశ్రమం వరకు కార్లుబారులు తీరాయి.

## ఎన్టీఆర్కు నమ్మకం ద్రోహం చేసిన వారే పొగుడుతున్నారు

### ఎపి చలనచిత్రాభివృద్ధి సంస్థ చైర్మన్, నటుడు పోసాని



**విజయవాడ, మే28,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ పేరు ఉచ్చరించడానికి అర్హత లేని నమ్మద్రోహులు ఆయనను పొడుగుతుంటే ఆశ్చర్యం కలుగుతుందని ఎపి చలనచిత్రాభివృద్ధి సంస్థ చైర్మన్, నటుడు పోసాని కృష్ణమురళి వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్ శత జయంతి ఉత్స వం ఎన్టీఆర్ విజ్ఞాన్ ట్రస్టు, దేవినేని నెహ్రు చారిటబుల్ ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ స్మారక లలిత కళా పురస్కారాన్ని ఈ కార్యక్ర మంలో ఎన్టీఆర్ విజ్ఞాన్ ట్రస్టు, దేవినేని నెహ్రు చారిటబుల్ ట్రస్టు నిర్వహకులు నందమూరి లక్ష్మీ పార్వతి, దేవినేని అవినాష్లు పోసానికి అంద జేసారు. ఈ సందర్భంగా పోసాని అత్యంత ఉద్వేగంతో మాట్లాడుతూ విపక్షనేత చంద్రబాబుపై తీవ్రస్థాయి విమర్శలుచేసారు. ఎన్టీఆర్ లక్ష్మీ పార్వ తిని తనకు తాను ఇష్టపడి,కుటుంబ సభ్యులతో వివరించి చేసుకున్నారన్నారు. వారు ఆస్తుల ఎక్కడ లక్ష్మీపార్వతికి దక్కుతాయోనని భయపడి, ఎన్టీ ఆర్తో ఆమె పెళ్లిని వ్యతిరేకించారన్నారు. లక్ష్మీ పార్వతి ఎన్టీఆర్ ఆస్తులకు ఆశపడలేదన్నారు. లక్ష్మీ పార్వతిని సాకుగా చూపి, ఎన్టీఆర్ కుటుంబ సభ్యు లను నమ్మించి ఆయనను చంద్రబాబు దారుణంగా దెబ్బతీసాడన్నారు.మహానీయుడు ఎన్టీఆర్ గురించి తెలియని వారుండరన్నారు. లక్ష్మీపార్వతి ఏటా ఎన్టీఆర్పేరిట అవార్డులు ఇస్తుందన్నారు.ఈ అవార్డు తనకు రావడం సంతోషంగా ఉందన్నారు.

చంద్రబాబు పరోక్షంగా చంపేసిన మహనీయుడు ఎన్టీరామారావు అన్నారు. వైఎస్సార్సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్చార్జీ దేవినేని అవినాష్ మాట్లా డుతూ జాతి గర్వించదగిన మహానేత ఎన్టీఆర్ అన్నారు. ఆయన తెలుగువారి పౌరషం విశ్వవ్యా ప్తంగా చూపించారన్నారు. ఆడపడుచులకు ఆస్తి హక్కు, పేదలకు సంక్షేమం అందించిన మహానేత అన్నారు. ఎన్టీఆర్ మద్యనిషేధం తీసుకుని వస్తే, ఆయనను వెన్నుపోటు పొడిచి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు తిరిగి అమలులోకి తెచ్చార న్నారు. కిలో బియ్యం రూ.రెండు ధరను రూ.అయి దుకు పెంచారన్నారు.తిరిగి దివంగత రాజశేఖరరెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత రూ.రెండు పథకం అమలులోకి వచ్చిందన్నారు.ఇప్పుడు సిఎం జగన్ రూపాయికే కిలో బియ్యం సక్రమంగా అందరికి అందిస్తున్నారన్నారు.

మాజీ మంత్రులు పేర్నినాని,వెల్లంపల్లి శ్రీనివాస్, చలనచిత్ర దర్శకుడు రాంగోపాల్ వర్మ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్రంలో వివిధ ఎన్టీఆర్ శత జయంతి ఉత్స వాలను ఆయన అభి మానులు ఘనంగా నిర్వహించారు. అన్నదానాలు, అవసరతలో ఉన్నవారికి ఆర్థిక చేయూత, రక్తదాన శిబిరాలు నిర్వహించారు.

టిడిపి రాజమం డ్రి మహానాడులోను, విజయవాడ సమీపంలోని టిడిపి రాష్ట్ర కార్యాలయంలోను ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి ఉత్స వాలు జరి గాయి. ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో కృష్ణాజిల్లాలో పలు చోట్లు ఎన్టీఆర్ శతజయంతిని నిర్వహించారు. విశాఖ, శ్రీకాకుళం, గుంటూరు,ప్రకాశం,పల్నాడు,ఎన్టీఆర్,ఏలూరు.పశ్చి మగోదావరి తదితర జిల్లాల్లో టిడిపి ఆధ్వర్యం లోను, పలుచోట్ల వైకాంగ్రెస్ పార్టీకి చెందిన ఎన్టీఆర్ అభిమానుల ఆధ్వర్యంలోను ఎన్టీఆర్ శతజయంతి ఉత్స వాలు జరిగాయి.

## 23 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

### 16 మంది అరెస్టు



**మైదుకూరు, రాజంపేట అర్బన్, మే 28 ప్రభాతవార్త :** కడప జిల్లాలోని మైదుకూరు, అన్నమయ్య జిల్లా తుమ్మలబైలు ప్రాంతంలో 23 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకొని 16మందిని టాస్క్ పోర్సు పోలీసులు అరెస్టు చేశారు. డిఐజి సెంథిల్ కుమార్ ఆదేశాల మేరకు డిఎస్పీలు మురళీధర్, చెంచుబాబు పర్యవేక్షణలో రెండు టీమ్లు శని వారం రాత్రి నుంచి కూంబింగ్ చేపట్టారు. డిఎస్పీలు మురళీధర్, చెంచుబాబు మాట్లాడుతూ ఆర్.ఐ. చిరంజీవికి చెందిన ఆర్ఎస్ఐ నరేష్ బృందం కడప సబ్ కంట్రోల్ నుంచి సిఎల్ బావి బేస్ క్యాంపు చేరుకుని అగ్నిగుండాల మీదుగా తిప్పిరెడ్డిపల్లి చేరుకున్నారని తెలిపారు. అక్కడ నుంచి జోరగొడ్లు ప్రాంతానికి ఉదయం 6 గంటల సమయానికి చేరుకొగా కొందరు ఎర్ర చందనం దుంగలను మోసుకొని వస్తూ కనిపిం చారు. వారిని చుట్టుముట్టి 14 మందిని అరెస్టు చేశారు. వారి నుంచి 17 ఎర్రచందనం దుంగలు, ఒక లగేజీ ఆటో, రెండు మోటారు సైకిళ్లు, 13 పిడిలేని ఇనుప గొడ్డళ్ల స్వాధీనం చేసుకున్నారు. అరెస్టుయిన వారిలో అనంతపురం జిల్లా కదిరికి చెందిన మేకల నాగ మల్లప్ప నాయుడు (47), కడప జిల్లా ఖాజీపేటకు చెందిన ఇడగొట్టు నగేస్ (54), మైదుకూరుకు చెందిన ఇడగొట్టు నాగేశ్వర రావు (32), ఇడగొట్టు శ్రీనివాసులు (57), బ్రహ్మం గారి మఠానికిచెందిన దేవల్ల సుబ్బరాయుడు (39), చాపాడుకు చెందిన తమ్మిశెట్టి వెంకటసుబ్బయ్య (34) శ్రీపతి ప్రీదిపాల్ (21), రామరాజశేఖర్ (34), శ్రీరామ జాస్వా (25), ప్రొద్దుటూరు టౌన్కు చెందిన మామిళ్ల నాగేంద్ర (25), ఇల్లూరు వినోద్ (20), కడప టౌన్కు చెందిన మల్లెలబోయిన వెంకటేశు (46), అనంతపురం జిల్లా కుంట మండ లానికి చెందిన దండి సూరి (32), సత్యసాయి జిల్లా గాలంపేటకు చెందిన మొలకల శేషాద్రి (37) ఉన్నారు.

అదే విధంగా ఆర్.ఐ. సురేష్ కుమార్ రెడ్డి టీమ్కు చెందిన లింగాధ్ సానిపాయి బేస్ క్యాంపు నుంచి పొంతరేవల మీదుగా కూంబింగ్ చేస్తుండగా, అన్నమయ్య జిల్లా రాజంపేట రేంజిలోని తుమ్మలబైలు చేరుకొని చిప్పగొందిదోన వద్దకు రాగా, అక్కడ కొందరు ఎర్రచందనం దుంగలు మోసుకొని వస్తూ కనిపించారు. వారిని చుట్టుముట్టే ప్రయత్నం చేయగా, కొందరు పారిపోగా, ఇద్దరిని పట్టుకున్నారు. వీరి నుంచి 6 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. వీరిని తమిళ నాడు తిరువన్నామలై జిల్లా జమునా మత్తూరుకు చెందిన శివరాజ (30), శివమణి (45)గా గుర్తించారు. మొత్తం 23 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకోగా, వీటి విలువ రూ. 40 లక్షలు ఉంటుందని డిఎస్పీలు తెలిపారు. ఈ కేసులను బాలకృష్ణ, సి.ఐ., మోహన్ నాయక్ ఎస్.ఐ.లు దర్యాప్తు చేస్తున్నారు.



## 31 నుంచి కురుక్షేత్రలో వేంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలు

**తిరుమల, మే 28 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయానికి అనుబంధంగా హర్యానా రాష్ట్రం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కురుక్షేత్రలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్స వాలు ఈనెల 31నుండి ప్రారంభమవుతాయి. జూన్ 8వ తేదీ వరకు వైభవంగా నిర్వహించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు సిద్ధమయ్యారు. బ్రహ్మోత్స వాలకు 30వతేదీ మంగళవారం సాయంత్రం 6గంటలకు అంకురార్పణ నిర్వహి స్తారు.

బ్రహ్మోత్స వాల్లో వాహనసేవలు ఉదయం 8గంటల నుంచి 9వరకు,రాత్రి 7.30గంటల నుండి 8.30గంటల వరకు జరుగుతాయి. జూన్ 4వతేదీ సాయంత్రం 5గంటల నుంచి 7వరకు స్వామివారి కల్యాణోత్స వం, చివరగా జూన్ 9వతేదీ శుక్రవారం సాయంత్రం 5గంటల నుండి రాత్రి 8వరకు పుష్పయాగం నిర్వహిస్తారు. 31వతేదీ సాయంత్రం ధ్వజారోహణం,రాత్రి పెద్దశేషవాహన సేవ, జూన్ 1వతేదీ గురువారం ఉదయం చిన్నశేషవాహనం, రాత్రి హంసవాహనం, జూన్ 2వతేదీ శుక్రవారం ఉదయం సింహవాహనం, రాత్రి ముత్యపుపందిరివాహనం, 3వతేదీ ఉదయం కల్పవృక్షవాహనం, రాత్రి సర్వభూపాలవాహనం, 4న ఉదయం మోహినీఅవతారం, సాయంత్రం కల్యాణోత్స వం, రాత్రి గరుడవాహనం, 5వతేదీ ఉదయం హనుమంతవాహనం, రాత్రి గజవా హనం, 6వతేదీ ఉదయం సూర్యప్రభవాహనం, రాత్రి చంద్రప్రభవాహనం, జూన్ 7వతేదీ ఉదయం రథోత్స వం, రాత్రి అశ్వవాహనం, 8వతేదీఉదయం చక్రస్నానం, రాత్రి ధ్వజావరోహణం జరుగుతుంది.

## పురుగుల మందు సేవించి భార్య మృతి

### ఆ విషాదం భరించలేక రైలు కింద పడి భర్త ఆత్మహత్య

**దేవనకొండ,మే 28,ప్రభాతవార్త:** కడుపునొప్పి తాళలేక వివాహిత మహిళ పురుగుల మందు సేవించడంతో చికిత్స పొందుతూ కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో కోలుకోలేక మృతిచెందింది. భార్య మృతిని జీర్ణించుకోలేని భర్త కర్నూలు సమీపంలోని దూపాడు రైల్వేస్టేషన్ దగ్గర రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. దేవనకొండ మండలంలోని గుడిమిరాళ్ల గ్రామానికి చెందిన బోయ మునలి రాముడు కుమారుడైన రంగనాయ కులు పత్తికొండ మండలం చిన్నహుల్తి గ్రామానికి చెందిన లతతో గత 18నెలల క్రితం వివాహమైంది. అయితే శనివారం కడుపునొప్పి తాళలేక లత(22) పురుగుల మందు సేవించింది. విషయం తెలుసు కున్న భర్త,కుటుంబ సభ్యులు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కోలుకోలేక ఆదివారం అర్ధరాత్రి సమయంలో మృతిచెందింది.

భార్య మృతిని జీర్ణించుకోలేని మృతురాలి భర్త రంగనాయకులు(28) రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతులకి 10నెలల పసిబాలుడు ఉన్నాడు. పసితనంలో ఏమీ తెలియని ఆ చిన్నారి తల్లిదండ్రులను కోల్పోవడంతో అనాథ అయ్యాడు. ఇరువురు మృతితో కుటుంబ సభ్యులలో విషాద చాయలు అలముకున్నాయి. ఇరు కుటుంబాల సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని స్థానిక పోలీసులు తెలిపారు.

## నందమూరి కుటుంబంలో ఒకే ఒక్క మగాడు జూ. ఎన్టీఆర్

### - రాంగోపాల్ వర్మ




**విజయవాడ,మే28,ప్రభాతవార్త ప్రతినిధి:** నందమూరి తారక రామారావు పట్ల ఆయన కుటుంబ సభ్యుల్లో నిజమైన గౌరవం ఉన్న వ్యక్తి జూనియర్ ఎన్టీఆర్ అని ప్రముఖ చలనచిత్ర దర్శకుడు రాంగోపాల్ వర్మ వ్యాఖ్యానించారు. ఆయన విజయవాడలో ఆదివారం ఎన్టీఆర్ శత జయంతి సభలో మాట్లాడుతూ రామరావుగారి కుటుంబంలో ఒకే ఒక్క మగాడు కాబట్టే జూ. ఎన్టీఆర్మీద గౌరవంతో ఆయన కుటుంబ సభ్యులు నిర్వహించిన శత జయంతి సభకు హాజరు కాలేదన్నారు.ఎన్టీఆర్ను చంపిన వారే ఇప్పుడు రక్తం తుడుచుకుని వచ్చి,అభిషేకాలు చేస్తుంటే అంతకన్నా పెద్ద జోక్ మరొకటి లేదన్నారు.మీకు ఒక సీరియస్ జోక్ చెబుతాను,ఎవ్వరు నవ్వలేని జోక్ ఇప్పుడు రాజమండ్రిలో జరుగుతుందన్నారు. ఇది ఎంత పెద్ద జోక్ అంటే స్వర్గంలో ఉన్న ఎన్టీ రామారావు నవ్వాలో, ఏడవాలో తెలియనిదన్నారు. అల్లుడైన వ్యక్తి ఎన్టీఆర్ను దారుణంగా టార్చర్ చేసి, ఏడిపించి చంపారన్నారు. మళ్లీ ఇప్పుడు ఆయనే దండలు వేయడం జోక్ అని ఆరోపించారు. ఎన్టీఆర్ చివరి రోజుల్లో లక్ష్మీపార్వతి ఆయనకు సేవలు చేసారన్నారు.ఆమెను ఎన్టీఆర్ ఇష్టపడి పెళ్లి చేసుకున్నారన్నారు. ఇది ఆయన బహిరంగంగానే ప్రకటించి,జనం మధ్య చేసుకున్న పెళ్లి అన్నారు. ఎన్టీఆర్, లక్ష్మీపార్వతి మాయలో పడ్డారని చాలా మంది అంటున్నారు.అంటే ఆయనకు అవగాహన లేదా? అలాంటప్పుడు ఆయనకు ఎందుకు దండలు వేస్తున్నారని ప్రశ్నించారు.

లక్ష్మీపార్వతిని పలు వేధింపులకు చంద్రబాబు, ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు గురిచేసారన్నారు. రజనీకాంత్ కుడా చంద్రబాబు పక్కన కూర్చుని ఆయనను పొడిగారన్నారు. ఆ రకంగా ఆయనకుడా ఎన్టీఆర్కు వెన్నుపోటు పొడిచి నట్లేనన్నారు. ఎన్టీ ఆర్ను అడ్డుపెట్టుకుని చంద్రబాబు జనం మధ్యకు వెళ్లాలనుకుంటున్నారన్నారు. ఎన్టీఆర్ జాతి గర్వించ దగిన మహానటుడన్నారు.

## ఎన్టీఆర్కు వారసులు వారు కాదు..

### - నందమూరి లక్ష్మీ పార్వతి



**విజయవాడ,మే28,ప్రభాతవార్తప్రతినిధి:** రక్త సంబంధాన్ని మరిచి ఎన్టీఆర్ అధికారాన్ని బలవం తంగా లాక్కొన్న వారెవ్వరు ఆయనకు వారసులు కాలేరని ఏపీ తెలుగు, సంస్కృత అకాడమీ అధ్యక్షురాలు, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు భార్య నందమూరి లక్ష్మీపార్వతి కీలక వ్యాఖ్యలు చేసారు.దేవినేని నెహ్రూ,ఎన్టీ విజ్ఞాన్ ట్రస్టు నిర్వహించిన శతజయంతి ఉత్సవ సభలో ఆమె మాట్లాడుతూ సొంత మనుషులే వెన్నుపోటు పోవడంతో ఎన్టీఆర్ మానసిక క్షోభకు గురయ్యార న్నారు.వారు ఎన్టీఆర్ వారసులు కారన్నారు.లోకేష్ అసలే కాదన్నారు.ఎన్టీఆర్కు తుది వరకు అండగా నిలిచింది దేవినేని నెహ్రు అన్నారు.ఆయనే ఎన్టీ ఆర్కు వారసుడున్నారు.ఒక సామాజిక వివక్ష నుంచి కాపాడి నా గౌరవాన్ని,వ్యక్తిత్వాన్ని నిలబెట్టిన వ్యక్తి వైఎస్ జగన్ అన్నారు. ఒక దశలో ఆమెను చంద్ర బాబు, ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు చులకన చేసి తీరును గుర్తుకు తెచ్చుకుని తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. తన వాస్తవ జీవితాన్ని చూపించిన చలనచిత్ర దర్శకుడు ఆర్జీవీకి ఆమె సభాముఖంగా ధన్యవాదాలు తెలిపారు.తనకు అన్యాయం జరిగి నప్పుడు మీడియా తనను పట్టించుకోలేదన్నారు. అప్పట్లో నా గొంతు విన్పించకుండా మీడియా అడ్డుకుంది.జగన్ వల్ల నా గొంతు అనేక మంది వింటున్నారన్నారు.ఈ శతాబ్ది ఎన్టీఆర్దన్నారు.

వార్త

మార్పు లేకుండా ఉండడం ప్రకృతికి, జీవితానికి విరుద్ధం.

-ఆల్డస్ హక్స్లీ

# సంక్షోభం అంచున బైడెన్ పయనం!

ప్రపంచదేశాలకు దిశా నిర్దేశం చేసే అగ్రరాజ్యం ఇపుడు అప్పుల ఊబిలో కూరుకుపోతోంది. రుణభారం పెరుగుతోంది. వ్యయం పెరగడంతో అవసరమైన ప్రభుత్వ వ్యయాలకు నిధులు నిండుకుండటంతో అమెరికా ఇపుడు రుణ పరపతిని పెంచుకునే స్థితికి చేరింది. అమెరికా ఆర్థికశాఖ వివరాల ప్రకారం చూస్తే ఈ వారంలోనే నగదు నిల్వలు 38.8 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. 2017నుంచి చూస్తే అత్యంత తక్కువగా ఉన్నట్లు లెక్క. అంతకు ముందు రోజు 49.5 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అదే ఈనెల 12వ తేదీతో ముగిసిన వారంలో చూస్తే 140 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ట్రెజరీ ఖాతా ఇప్పటికే విపరీతమైన ఒత్తిడిలో కొనసాగుతోంది. 31.4 లక్షలకోట్ల రుణపరపతి సీలింగ్‌ను పెంచకోని పక్షంలో ఆర్థిక సంక్షోభం, మాంద్యం దిశగా వెళ్లిపోతుందని ఆర్థిక మంత్రి మాజీ ఫెడ్‌రిజర్వు ఛైర్‌పర్సన్ జానెట్ ఎల్లెన్ హెచ్చరించారు కూడా. ఇప్పటికే ఈ రుణపరపతి సీలింగ్‌ను పెంచుకునేందుకు సెనేట్‌లో ఆమోదం పొందినప్పటికీ ప్రతినిధుల సభలోనే చిక్కులు వచ్చిపడుతున్నాయి. వ్యయంలో కోత విధించాలని, ఇతర దేశాలకు ఆర్థికసాయంలో మరింతగా ఆచితూచి వ్యవహరించాలని, అలా ఎందుకు చేయడం లేదని ప్రతినిధుల సభలోని రిపబ్లికన్లు వాదిస్తూ వస్తున్నారు. రానున్న అధ్యక్ష ఎన్నికల్లో ఈ అస్త్రం తమకు ఉపకరిస్తుందన్న లక్ష్యంతో రిపబ్లికన్లు రుణపరపతి సీలింగ్‌ను ఎత్తివేసేందుకు మద్దతు ఇవ్వడాన్ని కావాలనే తాత్సారంచేస్తున్నారు. రుణపరపతి పరిధులు ఎప్పుడో దాటిపోవడంతో ఇపుడు ఆర్థిక మంత్రి తనకున్న విచక్షణాధికారాలను ఉపయోగించుక తప్పదు. 67 ట్రిలియన్ డాలర్ల ప్రత్యేక తక్షణావసర వ్యయం కింద చేపట్టేందుకు ఆర్థికమంత్రికి విచక్షణాధికారాలున్నాయి. రిపబ్లికన్లు మరీ మొండిపట్టుతో కొనసాగితే ఇపుడు అదే చర్యలకు ఉపక్రమించేందుకు డెమొక్రాట్ల ప్రభుత్వం నిర్ణయించింది. ఇదేవిధానం నిరంతరం కొనసాగడం కష్టమని రుణపరపతి సీలింగ్ పరిమితిని పొడిగింపు జూన్‌లోపే పరిష్కరించుకోని పక్షంలో ఆర్థిక మాంద్యంలోకి వెళ్లతప్పదని అమెరికా ఆర్థికమంత్రి చేస్తున్న హెచ్చరికలు ఇపుడు బైడెన్ ప్రభుత్వాన్ని మరింత ఒత్తిడిని పెంచుతున్నాయి. నెలాఖరులోపు బైడెన్ ప్రభుత్వం రిపబ్లికన్లతో ఒక డీల్‌కు వచ్చి పరిష్కరించుకోని పక్షంలో అమెరికా రేటింగ్స్‌పరంగా కూడా దెబ్బతినే ప్రమాదం ఉంది. ఇప్పటికే ట్రెజరీ బాండ్ల రాబడుల ఆదాయం కంటే దిగువకు పడిపోయాయి. విక్రయించుకోవాలనే ఇన్వెస్టర్లు మొగ్గుచూపిస్తే ఆర్థికంగా ఈ దెబ్బ పుల్లో బయటపడడం నిలిచిపోక తప్పదు. రిపబ్లికన్ల వైపునుంచే ఎన్నికైన స్పీకర్ కెవిన్ మెకార్థీ నిర్ణయంలపైనే ఇపుడు డెమొక్రాట్ల భవిష్యత్తు ఆధారపడింది. డీల్ కుదిరేందుకు సానుకూల వాతావరణం కనిపిస్తోంది. ఇప్పటికే స్పీకర్ ప్రకటించినా ఇంతవరకూ ఎటూతేలలేదు. జనవరి మధ్యస్థంనాటికి అమెరికా ఫెడ్ ప్రభుత్వం రుణ పరపతి 31 లక్షలకోట్ల డాలర్లకంటే అధిగమించి వెళ్లింది. పరిమితులు పొడిగించకుండా ఇక ముందుకు వెళ్లడానికి అవకాశమే లేకుండాపోయింది. జూన్ 15 నాటికి ట్రెజరీ శాఖ నిధులు 100 బిలియన్ డాలర్ల కొరతతో ఉంది. పన్ను రాబడులు ప్రభుత్వ వ్యయం కంటే అత్యంత తక్కువ మొత్తంలో ఉన్నాయి. దీనివల్లనే ఇపుడు బైడెన్ ప్రభుత్వం అత్యవసరంగా రుణసీలింగ్‌ను పెంచుకోవాల్సిన అవసరం ఏర్పడింది. రానున్న అధ్యక్ష ఎన్నికలకు రిపబ్లికన్లు ఈ అస్త్రాన్ని ప్రయోగించి విస్తృత ప్రచారం చేసుకోవాలనే ఇన్నట్లు ఇప్పటికే సీలింగ్‌ను పొడిగించే అంశంపై ఎటూ తేల్చకుండా నాన్చుతున్నారు. ఇపుడున్న పరిస్థితులు అధిగమించాలంటే ఆర్థికశాఖ ఆధ్వర్యంలో ప్లాటినమ్ కాయిన్ జారీ చేయాల్సిన అవసరం ఉందని, 1997 నాటి కరెన్సీ చట్టంప్రకారం ఏకరణం అయినా చూపించి ఎంత పెద్ద విలువతో అయినా ప్లాటినమ్ కాయిన్ ముద్రించుకోవచ్చనే ఆర్థికశాఖకు అధికారం ఉంది. ఇపుడు ఈ విచక్షణాధికారాలతోనే బైడెన్ భవిష్యత్తులో గండం నుంచి గట్టెక్కాలని చూస్తున్నారు. అంతే కాని రిపబ్లికన్లకు తల్లొగ్గితే భవిష్యత్తులో డెమొక్రాట్లు ప్రజల్లోకి వెళ్లడమే కష్టం అవుతుందన్న భావన కూడా ఆపార్టీ ఎంపీల్లో నెలకొని ఉంది. ఇపుడు రాజకీయాలను పక్కనపెడితే అమెరికాకు అత్యవసర బిల్లుల చెల్లింపుల కోసం అయినాసరే నిధుల అవశ్యకత ఎంతో ఉంది. గతంలో 2011లో ఒబామా హయాంలో కూడా ఈ ట్రిలియన్ డాలర్ నాణెం ముద్రణ అంశం చర్చకు వచ్చింది. అయితే ఆచరణకు రాలేదు. ఇపుడు ఈ ట్రిలియన్ డాలర్ నాణెం అంశం పక్కనపెడితే జూన్ 1లోపు రిపబ్లికన్లతో డీల్‌కు రాకపోతే బైడెన్ సర్కారుకు చెల్లింపులు చేయలేనంతగా ఆర్థిక సంక్షోభం ఎదురవుతుంది. ఫలితంగా దేశానికి వచ్చే పెట్టుబడులు తగ్గుతాయి. అంతర్జాతీయ రేటింగ్ తగ్గుతుంది. విదేశీ చెల్లింపులు సైతం వాయిదా వేసుకోవాల్సిన పరిస్థితి తలెత్తుతుంది. బైడెన్ సర్కారు మీనమేషాలు లెక్కిస్తూ పోతుంటే, భేషజాలను పక్కన పెట్టి ముందు రుణపరపతి సీలింగ్‌ను ఎత్తివేయించుకోకుంటే అమెరికా ఆర్థిక భవిష్యత్తు అంధకారమే అవుతుందనడంలో ఎలాంటి అనుమానం లేదు. గత ప్రభుత్వాల్లో కూడా ఇదేపరిస్థితి వచ్చింది. ఒబామా హయాంలో అయితే అమెరికా షట్‌డౌన్‌కు గురయింది. అత్యవసర చెల్లింపులు మినహా మరే ఇతర చెల్లింపులు చేసే పరిస్థితి లేదు. క్రమేపీ ఆరోజు గండాన్ని ఒబామా గట్టెక్కగలిగారు. అక్కడినుంచి ట్రంప్ సర్కారులో కూడా ఆర్థిక మూలాలు కొంతవరకూ దెబ్బతిన్నాయి. అదే పరిస్థితి ఇపుడు బైడెన్ సర్కారు సైతం ఎదుర్కొంటున్నది. సత్వరమే పరిష్కారం లభించని పక్షంలో అమెరికా ఆర్థికమాంద్యంవైపుమరుసుకు పోగలదనడంలో ఎలాంటి సందేహంలేదు.

మానవ జీవితంలో ఏదీ స్థిరమైనది కాదు. కనుక సంపద వచ్చినప్పుడు పొంగిపోవటం, బాధలలో క్రుంగిపోవడం తగదు.



సోక్రటీస్

మనిషి విలువ అతని మాటలనుబట్టి, చేతలను బట్టికాక, అతను జీవితంలో ఎలా మారుతున్నాడనే దాని మీదనే ఆధారపడి ఉంటుంది.



అరవింద ఘోష్

# నాన్-షెడ్యూల్డ్ ఆదివాసీలకు దిక్కెవరు?

*5వ షెడ్యూల్డు ప్రాంతంలో ప్రధానంగ భూమిసమస్య షెడ్యూల్డు ఏరియాలో అమలయ్యే1/70 వంటి చట్టాలున్నప్పటికీ ఈ ప్రాంతాలలో 7.50లక్షల ఎకరాల భూమి అన్యాక్రాంతమై ఉన్నది. షెడ్యూల్డు హోదాలేని ప్రాంతాలలో ఆదివాసీ భూముల పరిస్థితి అగమ్యగోచరం. ఈ చట్టం అమలులో లేనందున ఆదివాసీలు నష్టపోతున్నారు. కొన్నివేల ఎకరాల భూములు భూస్వాముల చేతులలోకి వెళ్లాయి. భూ వివాదాలు సివిల్ కోర్టు పరిధిలోకి వస్తున్నందున భూస్వాములు, ధనికులు, గిరిజనే తరులు అమాయక ఆదివాసీలను కోర్టులచుట్టూ తిప్పుతూ ఆర్థికంగా దివాలా తీయిస్తున్నారు. అధికరణలు 330, 332,334 ప్రకారం పార్లమెంటు నుండి కిందిస్థాయి వార్డుసభ్యుల వరకు షెడ్యూల్డు ఏరియాలో ఆదివాసీలకే చెందుతాయి. కానీ నాన్- షెడ్యూల్డు ఏరియాలోని వీరు పరుల పాలనలో మగ్గుతున్నారు.*

**గుమ్మడి లక్ష్మీనారాయణ**

వజ్రోత్సవ భారతావనిలో సమస్త ప్రజానీకం అభివృద్ధి పేరుతో ముందుకు సాగుతుంటే రాజ్యాంగ రక్షణలు ఉండి అమలుకు నోచుకోని ఆదివాసీలు మరోపక్క అటవీ ఫలసాయంపై నిర్బంధాన్ని ఎదుర్కొంటూ దుర్భర జీవితాన్ని గడుపుతున్నారు. స్వాతంత్ర్య ఫలాలకు సుదూరంలో 5వ షెడ్యూల్డు హోదా పొందని ఆదివాసీ గూడెలు ఉమ్మడి రాష్ట్రంలో 805 దాకా ఉన్నాయి. అసలు వీరి జీవనానికి భరోసా ఏది? వీరికి కనీస హక్కులేమిటి? వీరిపై పాలకుల వైఖరేమిటి? ప్రజాస్వామిక పాలనలో వీరికి ఏపాటి న్యాయం జరుగుతోంది? అనేవి సమాధానం లేని ప్రశ్నలు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 59,18,073 మంది గిరిజనులు ఉన్నారు. రాష్ట్ర జనాభాలో 6.6 శాతం. షెడ్యూల్డ్ ప్రాంతాల్లో నివసించే తెగలు 30. మైదాన ప్రాంతాలలో నివసించే తెగలు 5 కలిపి మొత్తంగా 35 ఉన్నాయి. గిరిజనులలో 70 శాతం మంది షెడ్యూల్డ్‌ఏరియా ప్రాంతంలో నివసిస్తుండగా, మరో 30శాతం మైదాన ప్రాంతాలలో నివసిస్తున్నారు. రాష్ట్రంలోని షెడ్యూల్డు ప్రాంతం 31,485 చ.కి.మీ. పరిధిలోని ఆదిలాబాద్, విజయనగరం, వరంగల్, ఖమ్మం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, విశాఖపట్నం, శ్రీకాకుళం, మహబూబ్‌నగర్ (9) జిల్లాలోని 107 మండలాల్లో విస్తరించి ఉన్నది. వాటిలో 46 మండలాల్లో పూర్తిగాను, 61 మండలాల్లో పాక్షికంగానూ ఆదివాసీలు నివసిస్తున్నారు. ఇందులో 5,948 గ్రామాలు రాష్ట్రపతి గెజిట్‌లో గుర్తించబడినవి. ఇంకా నాన్ -షెడ్యూల్డు గ్రామాలుగా మిగిలినవి 805. వీటికి షెడ్యూల్డ్ గుర్తింపు లేదు. 1950 రాజ్యాంగ గెజిట్లో షెడ్యూల్డు గ్రామాలను గుర్తించే ప్రభుత్వ అధికారులు దట్టమైన అటవీ ప్రాంతాలలోకి వెళ్లేమార్గం లేక గుర్తించలేదు. అది ఒక కారణమైతే సాంకేతిక లోపంగా భావించిన ప్రభుత్వం 1980దశకంలో అప్పటి ప్రభుత్వ గిరిజన జిల్లాల్లో సర్వే చేయించింది. ఈ 805 గ్రామాలను 5వ షెడ్యూల్డులో చేర్చమని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ఫైలు పంపించినప్పటికీ ఆమోదం పొందలేదు. ఇలా 72 ఏళ్ల నిరీక్షణలో రాష్ట్రంలో 78.24 శాతం గ్రామాలకు నేటికీ కరెంటు సౌకర్యం లేదు. 68.8 శాతం గిరిజన విద్యార్థులు ప్రాథమిక విద్యలోను, ఉన్నత విద్యలోను వెనుబడి ఉన్నారు. షెడ్యూల్డు ఏరియా విద్యార్థుల అక్షరాస్యత శాతం పురుషులది 17 శాతం, మహిళలది 8.68 శాతంగా ఉంది. నేటికీ 90శాతం గిరిజనులు కనీస వసతి సౌకర్యాలు లేక జీవిస్తున్నారు. 49 శాతం గిరిజనులు పౌష్టికాహార లోపంతో జీవిస్తున్నారు. 65 శాతం గిరిజనులు దారిద్ర్యపు రేఖకు దిగువన జీవిస్తున్నారు. ఆదివాసీ మహిళలలో ప్రతి వెయ్యి మందికి 80 మంది ప్రసవ సమయంలో బిడ్డతోసహా తల్లి కూడా మృత్యువాతపడుతున్నారు. రాష్ట్రంలో ప్రసవ సమయంలో చనిపోయే మహిళల సగటు 3.65 శాతంగా ఉంది. శిశుమరణాల రేటు రాష్ట్రంలో 53 శాతంగా ఉండగా, ఒక్క ఆదిలాబాద్ ఏజెన్సీలలోనే 63శాతంగా ఉంది. రాష్ట్రంలో 90శాతం మంది ఆదివాసీ గిరిజనులు రక్తహీనతతో బాధపడుతున్నారు. రాష్ట్రంలో 9జిల్లాల్లో ఆదివాసీల అభివృద్ధికై సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటిడిఏ)లు పనిచేస్తున్నా నేటికీ నాన్-షెడ్యూల్డు గూడెలకు ఐటిడిఏల నుండి ఆర్థిక ఫలాలు అందక సతమతమవుతున్నారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో దేశంలోని ఆదివాసీ సామాజిక పరిస్థితిని మెరుగుపరుచుటకు ప్రత్యేక పరిపాలన విధానాన్ని ఏర్పాటుచేశారు. రాజ్యాంగ నిర్మాణంలో గిరిజనుల కోసం నిర్దేశించిన 5వ షెడ్యూల్డ్‌లో ప్రత్యేక విధివిధానాలు, షెడ్యూల్డు ప్రాంతాల పరిపాలన విధానం రాజ్యాంగంలో షెడ్యూల్డు కింద పేర్కొనబడిన రాజ్యాంగ అధికరణం244 వివరిస్తుంది. గిరిజన సంక్షేమ, అభివృద్ధి విషయాలపై సలహాలు ఇచ్చేందుకు గిరిజన శాసన సభ్యులతో కూడిన సలహా మండలి



ఏర్పాటు జరుగుతుంది. పార్లమెంటు లేదా శాసనసభ్యులు చేసే చట్టాలు ఏజెన్సీ ప్రాంతాలలో అమలు చేసే విషయంలో రాష్ట్ర గవర్నర్‌కు అధికారం ఉంటుంది. గవర్నర్ ఆమోదించిన నిబంధనలు రాష్ట్రపతి ఆమోదంపై అమలులోకి వస్తాయి. గవర్నరును సంప్రదించిన తరువాత ఏ ప్రాంతాన్ని అయినా షెడ్యూల్డు ప్రాంతాలుగా ప్రకటించవచ్చు. అలా ప్రకటించకపోవడం వలన సుమారుగా రెండు లక్షల మంది ఆదివాసీలు విద్య, ఉద్యోగ, రాజకీయ, సంక్షేమ అభివృద్ధి ఫలాలను పొందలేకపోతున్నారు. 1939 సంవత్సరాల ముందు షెడ్యూల్డు ప్రాంత ఆదివాసీ గిరిజనులు ఎలాంటి పరిస్థితుల్లో ఉండే వారో స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లకు కూడా నాన్-షెడ్యూల్డు ఆదివాసీలు అదే స్థితిలో ఉన్నారు. నాన్ షెడ్యూల్డు ఆదివాసీ గిరిజనులకు స్వాతంత్ర్యం ఇంకా రాలేదేమో? వారికి రాజ్యాంగం ఇంకా అమలు కావలసిఉంది. షెడ్యూల్డు ఏరియాలలో గత 31 సంవత్సరాలుగా 805 గ్రామాలలో రెండు లక్షల మంది ఆదివాసీలు తమ హక్కుల గురించి పాలకుల దృష్టికి తెచ్చినా ఫలించడం లేదు. 2005లో ప్రభుత్వం నియమించిన కోనేరు రంగారావు కమిటీ సూచనలు (74) ఆమోదిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జి.ఓ.నెం 1049సైతం నాన్-షెడ్యూల్డు గ్రామాలను షెడ్యూల్డు ప్రాంతంలో కలపాలనే చూపుతున్నాయి. ఇన్నాళ్లుగా 5వ షెడ్యూల్డు సాధన కమిటీ, వామపక్ష ఇతర రాజకీయ పార్టీలు, సంస్థలు ఒత్తిడి తేగా కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ మేల్కొంది. 2001 జనాభా వివరాలు రాష్ట్ర కేబినెట్ ఆమోదం కోసం ఫైలును తిరిగి రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖకు పంపింది. ఈలోగా ఎన్నోసార్లు మంత్రి మండలి సమావేశాలు జరిగాయి. కానీ ఆ ప్రతిపాదన మాత్రం కేబినెట్ మంత్రి మండలి ఆమోదానికి పెట్టడం లేదు. ఎందుకంటే 5వ షెడ్యూల్డులోని నాన్-షెడ్యూల్డు గూడెంలలో అపారమైన ఖనిజ సంపద, బొగ్గు నిక్షేపాలు, అల్యూమినియం బాక్సైట్, సున్నపురాయి గ్రానైట్స్, ఇసుక మొదలగు ఖనిజ సంపదతో నిండి ఉన్నాయి. అందువలన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ఆదివాసీ గూడెలను షెడ్యూల్డు ప్రాంతంగా గుర్తించినట్లయితే 5వ షెడ్యూల్డు ఏరియాలోని ఆదివాసులకు సర్వహక్కులు ఉంటాయి. కనుక అక్కడి ఖనిజ సంపదను వెలికి తీయాలంటే పెసా చట్టం ప్రకారం ఆదివాసీలతో గ్రామసభ నిర్వహించి ఆ సభల తీర్మానం పొందిన తరువాతనే ఖనిజాలను వెలికి తీసే పరిస్థితి ఏర్పడుతుంది. అందుకే ఈ రాజ్యం నాన్ షెడ్యూల్డు ప్రాంతాలను షెడ్యూల్డు ప్రాంతంగా గుర్తించడం లేదని అనుకోవచ్చు. ఆదివాసీల సంక్షేమం కోసం పాటుపడవలసిన ఈ రాజ్యం ఆదివాసీల మనుగడను పూర్తిగా అంతం చేసే విధంగా వ్యవహరిస్తుంది. అంటే ఆదివాసీ ప్రజానీకం ప్రజాస్వామ్య వ్యవస్థలో భాగం కాదా? వారిపట్ల ఈ రాజ్యాంగానికి ఇంత నిర్లక్ష్య వైఖరి ఎందుకు? 5వ షెడ్యూల్డు ప్రాంతంలో ప్రధానంగ భూమిసమస్య షెడ్యూల్డు ఏరియాలో అమలయ్యే1/70 వంటి చట్టాలున్నప్పటికీ ఈ ప్రాంతాలలో 7.50 లక్షల ఎకరాల భూమి అన్యాక్రాంతమై ఉన్నది. షెడ్యూల్డు హోదాలేని ప్రాంతాలలో ఆదివాసీ భూముల పరిస్థితి అగమ్యగోచరం. ఈ చట్టం అమలులో లేనందున ఆదివాసీలు నష్టపోతున్నారు. కొన్నివేల ఎకరాల భూములు భూస్వాముల చేతులలోకి వెళ్లాయి. భూ వివాదాలు సివిల్ కోర్టు పరిధిలోకి వస్తున్నందున భూస్వాములు, ధనికులు, గిరిజనేతరులు అమాయక ఆదివాసీలను కోర్టులచుట్టూ తిప్పుతూ ఆర్థికంగా దివాలా తీయిస్తున్నారు. అధికరణలు 330, 332,334 ప్రకారం పార్లమెంటు నుండి కిందిస్థాయి వార్డుసభ్యుల వరకు షెడ్యూల్డు ఏరియాలో ఆదివాసీలకే చెందుతాయి. కానీ నాన్-షెడ్యూల్డు ఏరియాలోని వీరు పరులపాలనలోమగ్గుతున్నారు. వీరు ప్రత్యేకమైన సంస్కృతి, ఆచార, సంప్రదాయాలు, జీవన విధానం కలిగి ఉంటారు. స్థానికేతరుల పాలనలోదోపిడికీ గురవుతున్నారు. కేవలం అటవీ ఫలసాయం, పరస్పర వస్తుమార్పిడితో సహజీవనం సాగించే ఆదివాసీలు నేటికీ నాన్-షెడ్యూల్డు ఏరియాలలోఉండడం సవరించిన చట్టాలవల్ల అటవీ అధికారుల దౌర్జన్యాలు పెరుగుతున్నాయి. ఆదివాసీలు షెడ్యూల్డు ఏరియా హక్కులకు నోచుకొనేది ఎప్పుడు? కనీసం ప్రజాసమస్యలపై పోరాడేప్రజాసంఘాలు, మానవ హక్కుల, పౌరహక్కుల సంఘాలు, ప్రధాన ప్రతిపక్ష, రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సేవా సంస్థలు దీనిని గురించి మాట్లాడే పరిస్థితి లేదు. షెడ్యూల్డు హోదా కోసం నాన్ షెడ్యూల్డు ఏరియా గ్రామాల ఆదివాసీలు సంఘటితమై మరో చారిత్రక పోరాటానికి సన్నద్ధం కాకపోతే ఆదివాసీల మనుగడ ప్రశ్నార్థకమే! ●

# మానవత్వాన్ని మంటగలుపుతున్న మూఢనమ్మకాలు!

**పూసాల సత్యనారాయణ**

మూఢనమ్మకాల వలన మానవీయ విలువలు మానవత్వం మంట కలుస్తున్నాయి. ఇది అక్షరాలా నిజం. దయ్యాలు, భూతాలు క్షుద్రపూజలు అతీతశక్తుల గురించి టీవీ సిరియల్స్, ఇతర వినోద కార్యక్రమాల్లో ప్రసారం చేయడం వలన ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. అబద్ధాలని నిజమని ప్రచారం చేయడం కూడా సాంఘిక నేరమే అవుతుంది. చదువు అజ్ఞాన అంధకారాన్ని తరిమి కొడుతుందా లేదాదగ్గరకు చేస్తుందా తెలుస్తూనే ఉంది. పండితులు, మేధావులు పట్టాలు పుచ్చుకున్న వారు, పిహెచ్‌డి చేసిన ఉద్దండులు కూడా గుడ్డిగా నమ్మడం వారి అజా నానికి అద్దంపడుతుంది. అసలే భారత దేశం మూఢనమ్మకాలకు పుట్టినిల్లు. దానికితోడు బాబాలు, మాఠాధిపతులు, స్వామీజీలు, ఆధ్యాత్మికవేత్తలు అగ్నికి ఆజ్యం పోసినట్లు అశాస్త్రీయమైనవి, సనాతన సంప్రదాయం పేరిట ప్రవచనాలు చేసి ప్రజలను పక్కదారులు పట్టిస్తున్నారు. విజ్ఞాన స్పృహ లేని పాలకులు వారికే ఎర్రతివాచీలు పరచి స్వాగతం పలికి సాష్టాంగ నమస్కారాలు చేస్తున్నారు. దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు. దేశం ఎటువైపు ప్రయాణం చేస్తుందో ప్రజలు గమనించవలసిన అవసరం ఉంది. ఇప్పుడు మూఢనమ్మకాలు మనిషిని శాసించే స్థాయికి ఎదిగిపోయాయి అంటే మనమే దాన్ని పెంచి పోషించి తలపై పెట్టుకొని ఊరేగుతున్నాం. 'నీ ఆలోచన రూపమే నీవు' అన్న పరమార్థం తెలియక తాను కూర్చున్న కొమ్మనే గొడ్డలితో నరుకుతున్నాడు. ఇది మూర్ఖత్వం కాకుండా మరేమీ అవుతుంది. రుజువుగాని అతీతశక్తుల కొరకు ఆరాటపడి అసలే చిన్నదైన అమూల్య జీవితాలను మరింత చిన్నదిగా చేసుకొంటున్నారు. ఆకును నలిపినప్పుడే అసలు వాసన బయటపడుతుంది. విషయాన్ని హేతువాదం అన్న పాదరసంతో కడిగితే అసలు రంగు తెలుస్తుంది. ప్రశ్నించే తత్వంలేని మనిషి వాస్తవాన్ని తెలుసుకోలేడు. ఈ సూత్రం ఆధారంగానే నికోలస్ కోపర్నికస్ సూర్యకేంద్ర సిద్ధాంతాన్ని రూపొందించాడు. దానిని రుజువు చేసింది గెలీలియో భౌతిక శాస్త్రవేత్త. ప్రశ్నించే తత్వంతోనే సర్ఐజాక న్యూటన్ ఖగోళ శాస్త్రవేత్త గురుత్వాకర్షణ సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. విశ్వరహస్యాలు ఛేధించారు. విజయ సంకేతం ఎగురవేశారు. ముందు తరానికి వెలుగుబాట చూపారు. వైజ్ఞానిక స్పృహతో వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రసారమాధ్యమాలు సమాజంలో ఉన్న కుళ్లను ఎండగట్టాలి. కానీ వాటిని బలోపేతం చేయడం సరైనది కాదు. సినీ, టివి రచయితలకు ప్రజలకు మంచి సందేశం ఇచ్చే ఇతివృత్తం దొరకడం లేదా? క్షుద్రపూజలు, చేతబడులు, పిశాచాలు తప్ప. వీటి విషయంలో ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చినప్పటికీ ఏమి ప్రయోజనం లేదు. మతాలు, సంస్కృతి సంప్రదాయాల ముసుగులోప్రాణాలు కోల్పోతున్నారు. ఒక చోట కోయదొర చెప్పాడని భార్య ఆరోగ్యం కోసం పసికందును నరబలి ఇచ్చాడో భర్త. మరోచోట మంత్రాలు, బాణామతి నెపంతో స్త్రీని నగ్నంగా ఊరేగించి చెట్టుకు కట్టేసి రాళ్లతో కొట్టి చంపారు. ఇది మనిషి చేసే పనేనా? మానవత్వం ఉందా? ఎంత ఘోరం, పౌరహక్కులకు భంగం కలుగుతుంది. హేతుబద్ధమైన నమ్మకం వలన సదాచారాలు పుడుతాయి. అర్థంలేని ఆచారాల వలన సతీసహగమనం బాణామతి, అంటరానితనంపుట్టింది. పాతుకొనిపోయిన మూఢనమ్మకాలను రూపుమాపుటకు నడుం బిగించిన వారిలో కందుకూరి వీరేశలింగం, ఈశ్వరచంద్ర, విద్యాసాగర్, డాక్టర్ అంబేద్కర్, జోత్యిరావుఫూలే, రాజా రామ్మోహన్ రాయ్, మొదలైన సంఘసంస్కర్తలు ఉన్నారు. బ్రిటిష్ వారితో పోరాటం చేసి చట్టాలు తీసుకొచ్చారు. వారి జీవితాలను త్యాగం చేసి సమాజంలో మార్పును తీసుకొచ్చారు. నేటి విద్యావంతులు వాటిని పట్టుకొని వేళ్లాడుతున్నారు. ఆలోచనా విధానం మారాలి. మానవీయ విలువలు కాపాడాలి. ప్రసార మాధ్యమాలు, వ్యాపార కేంద్రాలుగా మారవద్దు. రాజకీయాలకు అతీతంగా శాస్త్రీయ దృక్పథంతో నిజాయితీగా పనిచేసినప్పుడే సమాజంలో పెనవేసుకొనిపోయిన మూఢనమ్మకాలను కూకటివేళ్లతో పెకిలించవచ్చు. అందరు నిర్మాతలు, రచయితలు ఆ దిశగా అడుగులువేయాలి. ●

# వివాదాలలో చిక్కుతున్న విశ్వవిద్యాలయాలు

**జి.వి.ఆర్**

సమాజానికి దిక్సూచిగా నిలవాల్సిన తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయాలు ప్రస్తుతం వివాదాలకు కేంద్ర బిందువుగా మారుతున్నాయి. రాష్ట్రంలోని పలు ప్రభుత్వ వర్సిటీల ఉపకులపతులు (వీసీ) ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు తావిస్తోంది. కొందరు ప్రభుత్వ ఆదేశాలనూ బేఖాతరు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. తాజాగా తెలంగాణ వర్సిటీ వ్యవహారం ముదిరి రోడ్డున పడి, ఉపకులపతి, కళాశాల విద్యా శాఖ కమిషనర్ ఢీ అంటే ఢీ అంటున్నారు. ఒకరు నియమించిన రిజిస్ట్రార్‌ని మరొకరు తొలగించి కొత్త వారిని నియమిస్తూ ఉత్తర్వులు ఇస్తుండటంతో ఈ వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. తెలంగాణ వర్సిటీలో అనధికార పదోన్నతులు, అక్రమ నియామకాలు, నిధుల దుర్వినియోగం తదితర అంశాల్లో వీసీపై విజిలెన్స్, ఎసిబికి ఫిర్యాదు చేయాలని విశ్వవిద్యాలయం పాలక మండలి సమావేశంలో తీర్మానించడం గమనార్హం. దీంతోపాటు పలు ఇతర వర్సిటీల్లోనూ పాలన గాడి తప్పింది. గతంలో ఎప్పుడూ లేనంతగా ప్రస్తుత ఉపకులపతులు అందరూ పలువురు ఆరోపణలు, విమర్శలు ఎదుర్కొంటున్నారు. దీనికి ప్రధాన కారణం అలసత్వం, అసమర్థత, అనుభవం లేకపోవడం. రాష్ట్ర యూనివర్సిటీల నేటి ఉపకులపతులు 2021 సంవత్సర మధ్యకాలంలో పదవీ బాధ్యతలు తీసుకున్నారు. దాదాపు రెండు సంవత్సరాలు పూర్తి అయినా ఇంతవరకు యూనివర్సిటీల ప్రధాన సమస్యలైన అధ్యాపకుల కొరత, నిధులలేమి, అంతర్జాతీయ, జాతీయస్థాయిల్లో యూనివర్సిటీ గుర్తింపుకి కావలసిన పనితనం, విద్యార్థుల ఉపాధి, నైపుణ్యాలను మెరుగుపరచడం లాంటి ప్రధాన సమస్యలను వదిలేసి ఇష్టం వచ్చినట్లు అక్రమ నియామకాలు, పదోన్నతులు, కక్ష్య సాధింపులు, సరైన నిర్ణయాలు తీసుకోకపోవడం లాంటి అంశాల వల్ల ప్రస్తుత ఉపకులపతులు అసమర్థంగా ఉంటూ ప్రధాన సమస్యలను ఫోకస్ చేయకుండా, యూనివర్సిటీలను అభివృద్ధి చేయాలనే భావనను కోల్పోతున్నట్లు తెలుస్తున్నది. విశ్వవిద్యాలయాల వీసీలపై తరచూ ఆరోపణలు వస్తుండటం ప్రభుత్వానికి తలనొప్పిగా మారుతోంది. వారి నియామకాల సమయంలో ఉదాసీనంగా వ్యవహరించడమే ఇందుకు కారణమని విద్యావేత్తల, విద్యార్థి నాయకుల అభిప్రాయం. ఉపకులపతుల నియామకం కోసం 2021లో జరిగిన సెర్చ్ కమిటీల సమావేశాల సమయంలోనే పలువురి పేర్లపై ఆరోపణలు వచ్చాయి. విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలతో మూడేళ్లపాటు ఓ ఆచార్యుడి గైడ్ షిప్ విశ్వవిద్యాలయం రద్దు చేసింది. ఆ విషయం సర్కారు దృష్టికి వెళ్లినా ఆయన్ను ఒక వర్సిటీకి ఉపకులపతిగా నియమించారు. ఇప్పుడు ఆయనే ప్రభుత్వానికి తలనొప్పిగా మారారు. మరికొందరు రాజకీయ నాయకుల సిఫార్సుతో వీసీలుగా నియమితులయ్యారన్న విమర్శలు ఉన్నాయి. ప్రొఫెసర్‌గా పదేళ్ల అనుభవం లేని వారిని, గతంలో అవినీతి ఆరోపణలు ఉన్న వారికి, నిబంధనల ప్రకారం ఎక్కువ వయస్సు ఉన్నవారికి, మొదటి దఫాలో పెద్దగా పనిచేయకున్నా మళ్లీ రెండోసారి ఇవ్వడం లాంటి అంశాలే వారి నియామక ప్రక్రియ ఎలా జరిగిందో అర్థమవుతుంది. రాష్ట్రంలో రెండో అతిపెద్దదయిన కాకతీయ విశ్వవిద్యాలయంలో పదవీ విరమణ పొందిన ఆచార్యుడుని రిజిస్ట్రార్ కొనసాగిస్తుండడం విమర్శలకు తావిచ్చింది. ఆయన పదవీకాలాన్ని మరో యేడాది పొడిగిస్తూ సర్కారు జీవో ఇవ్వడం విడ్డూరం. ఇంతకుముందు ఎప్పుడూ రెండు తెలుగు రాష్ట్రాల్లో విశ్రాంత ఆచార్యుడిని రిజిస్ట్రార్‌గా నియమించిన దాఖలాలు లేవు. కాకతీయ యూనివర్సిటీలో అధ్యాపకుల మీద కక్ష్యసాధింపు చర్యలు జరుగుతున్నాయని స్వయంగా అధ్యాపకుల సంఘం వినతులు ఇవ్వడం విచారకరం. తమ అనుమతి లేకుండా ఏ ఒక్క ఉద్యోగినీ నియమించరాదని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినా, కొద్ది రోజుల క్రితం జెన్టీయూహెచ్‌లో పొరుగు సేవలకింద పలువురిని నియమించడం చర్చనీయాంశంగా మారింది. ఓవైపు కళాశాలలు స్వయంప్రతిపత్తి దిశగా అభివృద్ధి చెందాలని యూజీసీ చెబుతుండగా, ఈ వర్సిటీలో ఓ విభాగానికి అటానమస్ హోదా రద్దు చేసి ఇంజినీరింగ్ కళాశాలలో విలీనం చేయాలన్న నిర్ణయం వివాదాస్పదంగా మారింది. వర్సిటీ పరిధిలో డైరెక్టర్లు, ప్రిన్సిపాళ్లను పదవీకాలం ముగియకముందే మారుస్తూ ఉన్నారన్న రిజిస్ట్రార్ పదవీకాలాన్ని తరచూ పొడిగిస్తుండడం గమనార్హం. వర్సిటీలో పలు నిర్ణయాల అమలులో పర్యవేక్షణ కొరవడిందన్న విమర్శలు ఉన్నాయి. బాసర ఆర్జీయూకేటీలో భోజనం బాగుండటం లేదని, మెస్ గుత్తేదారును మార్చాలని తొమ్మిది నెలల క్రితం విద్యార్థులు ఆందోళన చేశారు. వారం రోజుల్లో కాంట్రాక్టు రద్దుచేస్తామని అప్పట్లో వీసీ ప్రకటించారు. తర్వాత ఐటిమంత్రి సైతం ఆరా తీశారు. అయినా ఇప్పటికీ పాత కాంట్రాక్టరే కొనసాగుతున్నారు. ఇటీవలి వరకు డైరెక్టరు రూ.5 లక్షల వరకు చెక్ పవర్ ఉండేది. కొన్ని రోజుల క్రితం దాన్ని తొలగించడం చర్చనీయాంశంగా మారింది. ఇక ఉస్మానియా యూనివర్సిటీలో పిహెచ్‌డి ఫీజును రూ.2,500 నుంచి ఏకంగా ఇప్పుడు రూ.25వేలు పెంచడం విమర్శలకు తావిచ్చింది. పరిశోధన విద్యార్థులకు ప్రోత్సాహకంగా ఫెలోషిప్‌లు ఇవ్వడానికిబదులు, పేద విద్యార్థులు పరిశోధనకు దూరం చేసేలా అధిక ఫీజులు పెంచడం సరికాదని విద్యార్థుల అభిప్రాయం. శాతవాహన వర్సిటీ ఉపకులపతి రాగానే 12-బి స్టేటస్ తీసుకురావడంలో కృషి చేసినా అక్కడ కూడా క్రీడా విభాగంలో ఒక అధ్యాపకుని ఆధ్వర్యంలో నిధులు దుర్వినియోగం జరిగిందని, ఆయనను తొలగించాలని విద్యార్థి సంఘాలు ఆయనను తొలగించాలని విన్నవించినా ప్రయోజనం లేదు. ఆయన పదవీ విరమణ పొందినా ఇప్పటికీ ఆయన పెత్తనమే నడుస్తోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. యూనివర్సిటీలను అభివృద్ధి చేయమని పలు వివాదాలు ఉన్నప్పటికీ వారి పనితనంతో యూనివర్సిటీలు అభివృద్ధి చేస్తారని ప్రభుత్వం నియమిస్తే ఇష్టం వచ్చినట్లు ఉపకులపతులు ప్రవర్తిస్తున్న తీరు విద్యార్థులకు, అధ్యాపకులకు నచ్చుటం లేదు. వారి గుణాత్మక నిర్ణయాలు, పరిపాలన అనుభవం, మాత్రమే యూనివర్సిటీకి దోహదపడతాయి. రెండు సంవత్సరాలు పూర్తి అయిన రెగ్యులర్ అధ్యాపకుల నియామకాలను ఉపకులపతులు కృషి చేయట్లేదు. కొత్త కోర్సుల ప్రస్తావన లేదు. ఉన్న కొన్ని కోర్సుల నిర్వహణ కూడా సరిగా లేదు. సకాలంలో పిహెచ్‌డి ప్రవేశాలు కూడా చేయట్లేదు. పిజి.పిహెచ్‌డి శాస్త్రీయ బద్ధంగా లేకుండా, ఫీజులను అధికంగా పెంచారు. ఇలా చాలా వివాదాల్లో ప్రస్తుత ఉపకులపతులు సమయాన్ని వెళ్లదీస్తున్నారు. ఇప్పటికైనా ఉపకులపతులు అందరు యూనివర్సిటీల అభివృద్ధికై, అంతర్జాతీయ గుర్తింపులకై, విద్యార్థులు ఉపాధి, నైపుణ్యాల పెంపుకై కృషి చేయాలి. కనీసం మిగిలిన యేడాది పదవీకాలంలో అయినా వర్సిటీలలో వివాదాలకు తావులేకుండా పనిచేస్తారని ఆశిద్దాం. ●

# ప్రజావాక్కు



### బలహీనస్థితిలో న్యాయవ్యవస్థ!

జార్ఖండ్ రాష్ట్ర హైకోర్టు భవనాన్ని ప్రారంభిస్తూ న్యాయస్థానాల తీర్పులు అమలు కావడం లేదని భారత రాష్ట్రపతి ఆవేదన వెలిబుచ్చారు. నిజానికి ఇది మన ప్రజాస్వామ్యవ్యవస్థకు ప్రమాద సూచిక! మనరాష్ట్రంలోనే రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన కోర్టు తీర్పుల ఉల్లంఘన కేసులు ఇప్పటికే నాలుగువేల పైచిలుకు ఉన్నాయి. అసలు తీర్పులు రావడానికే చాలా కాలం పడుతుంది. ఇక వచ్చిన తీర్పులు కూడా అమలు కావడం లేదు. మరల తీర్పు అమలుకు బాధితులు కోర్టులనే ఆశ్రయించాల్సిన దుస్థితి నెలకొంది. ఈ విపరిణామం పాలకులకు న్యాయవ్యవస్థ పట్లఏమాత్రం గౌరవం లేకపోవడమే! తీర్పులకు వక్రభాష్యాలుచెప్పడం, జడ్జీలకు ఉద్దేశాలుఆపాదించడం, చట్టసభల్లో తీర్పులపై వెలికివ్యాఖ్యలు చేయడంచూస్తున్నాం. మరో బాధాకరమైన అంశం. ఈ వికృతాలపై ఏ మేధావీ నోరు విప్పడు. చట్టాలపై గౌరవం లేని వారికి అధికారం ఇస్తే ఇలాంటి పరిణామాలే చోటుచేసుకుంటాయి. అంతిమంగా ప్రజల్లోనే మార్పు రావాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఎన్టీఆర్‌కి భారత రత్న ఇవ్వాలి

ఎన్టీఆర్ సినిమా రంగానికి చెందిన వారే కానీ దేశనాయకుడు కూడా. ఆయన స్వాతంత్ర్య పోరాటాల్లో పాల్గొనలేదు. ఆయన దేశానికి సేవ చేసింది కూడా చాలా తక్కువ. అయితే తెలుగు భాషాభివృద్ధికి ఆయన ఎంతోకృషి చేశారు. దేశవిదేశాల్లో ఆంధ్రప్రదేశ్‌కి పేరుప్రఖ్యాతులను గుర్తింపును తీసుకొచ్చారు. నేషనల్ ఫ్రంట్‌తో జాతీయరాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్నారు. ఈ కారణాలతో ఎన్టీఆర్‌కి భారత రత్న ఇవ్వవచ్చునా! సినిమా రంగానికి చెందిన వారికి భారతరత్న వంటి అత్యున్నత పురస్కారం ఇవ్వరని తెలిసికూడా ఎన్టీఆర్‌కి భారతరత్న ఇవ్వాల్సిందేనంటూ పట్టుబట్టడం ఎందుకు? ఇంతకన్నా దాదా సాహెబ్ ఫాల్కే రఘుపతి వెంకయ్య వంటి అవార్డుల కోసం ప్రయత్నాలు చేయడం సముచితంగా ఉంటుంది.

-మిథునం, హైదరాబాద్

### పటిష్ట కార్యాచరణ అవసరం

విద్యారంగంలో అభ్యసనా సంక్షోభం దేశాభివృద్ధికి విఘాతం కలిగిస్తుందని పాలకులు గుర్తించాలి. చిన్నారుల విద్యాప్రమాణాల పెంపుదలకు ప్రణాళికాబద్ధమైన కార్యాచరణను తక్షణం పట్టాలెక్కించాలి. పాఠశాల విద్యావ్యవస్థను గాడిన పెడితేనే ఈ బృహత్కార్యం సాధ్యమవుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సారించి తగిన బోధన సిబ్బందిని, మౌలిక వసతులను ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించుటకు చిత్తశుద్ధితో ప్రయత్నం చేయాలి.

-పిన్నింటి బాలాజీరావు, హనుమకొండ

### ప్లాస్టిక్ ముప్పు

పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్‌ను నియంత్రించాలని నిరంతరం ప్రభుత్వం కృషిచేస్తున్నా కిందిస్థాయి సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా రోజురోజుకు ప్లాస్టిక్‌వాడకం పెరిగిపోతున్నది. ప్లాస్టిక్ కవర్లు వాడవద్దని అధికారులు వ్యాపార వర్గాల్లో నిత్యం అవగాహన కల్పిస్తున్నా వారిలో ఎటువంటి మార్పు రావడం లేదు. దీంతో రోజురోజుకు ప్లాస్టిక్ వాడకం పెరిగిపోతున్నది. రోడ్లపై ప్రజలు చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను పారేస్తుండడంతో మినీడంపింగ్ యార్డులా మారుతున్నది. వాటిని మూగజీవాలు చిందరవందర చేస్తూ రోడ్లపైకి ఈడ్చుకువస్తున్నాయి. దీంతో రోడ్లన్నీ చెత్తాచెదారంతో నిండిపోతున్నాయి. ఎక్కడపడితే అక్కడప్లాస్టిక్ కవర్లు పారవేయడంతో దుర్గంధం, దుర్వాసన వెదజల్లుతోంది. అంతేగాకుండా పర్యావరణానికి ఇబ్బంది కలుగుతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులునిఘా పెట్టి, ప్లాస్టిక్ కవర్లు వాడకుండా చర్యలు తీసుకోవాలనిపలువురుకోరుతున్నారు. ప్రభుత్వపరంగాప్లాస్టిక్ ప్రత్యామ్నాయవస్తువులకు పెట్టుబడులు పెంచి తగిన ప్రోత్సాహకాలు ఇవ్వాలి. చేనేతరంగానికిఊతంఇస్తే ప్లాస్టిక్‌వాడకం తగ్గించవచ్చు.

-సి.హెచ్.సాయిరుత్విక్, శ్రీకాకుళం

### నిండా మునిగిన రైతులు!

రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. మే మాసం ముగుస్తున్నా రైతుభరోసాఊసేలేదు. గతమార్చి, ఏప్రిల్ మాసాల్లో కురిసిన అకాల వర్షాలకు రైతులు పూర్తిగా నష్టపోయారు. రైతులను పరామర్శించింది లేదు. అనుకున్నది లేదు. ఇంత వరకు పంట నష్టం అంచనాలు పూర్తి చేయని దౌర్భాగ్యస్థితి. మరోవైపు వివిధ పథకాలకు తీసుకున్న భూములకు పరిహారం ఇవ్వకుండా రైతులను పలు ఇబ్బందులకు గురిచేస్తున్నారు. అడిగితే పోలీసులుజులుం. ఎదురు కేసులు! రైతులను ఇలా ఏడిపిస్తున్న పాలకులకు రైతుల ఉసురు తప్పకుండా తగులుతుంది.

-ఉప్పలపాటిరాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### వైద్యసదుపాయాలు కల్పించాలి

మన తెలంగాణ రాష్ట్రంలో బాసర, యాదగిరిగుట్ట, ధర్మపురి, వేములవాడ, కాళేశ్వరం, ఆలంపురం భద్రాచలం, బీచ్‌పల్లి కొండగట్టు, మద్దిమడుగు, ఉమామహేశ్వరం ఇలా అనేక పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. ఈ పుణ్యక్షేత్రాలకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు వస్తుంటారు. అందువలన భక్తులకు జబ్బు చేస్తే ఇబ్బందులు రాకుండా పుణ్యక్షేత్రాలలో మెరుగైన వైద్యసేవలు అందించాలి. తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి ఈ విషయాన్ని గమనించి తెలంగాణ పుణ్యక్షేత్రాలలో మెరుగైన వైద్యసేవలు అందించేలా చూడాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

## ఒక్కరోజులో కరోనా కేసులు 400, మృతులు 2

### దేశంలో మొత్తం బాధితులు 4,49,89,744

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే28:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24గంటల్లో దేశవ్యాప్తంగా 400 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,89,744కిచేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,52,908మంది కోలుకోగా 4972 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,864కి చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,69,152కి చేరగా,80,20,262మంది వరకు కోలుకున్నారు.1,48,552 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 69,05,864కి చేరింది.అందులో 68,31,994మంది కోలుకున్నారు.71,927మంది మరణించారు.కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసులసంఖ్య 40,88,265కి చేరింది. అందులో 40,47,779మందికోలుకున్నారు.40,355మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితులసంఖ్య 36,10,475కి చేరింది.అందులో 35,72,315మంది కోలుకున్నారు. 38,079 మంది మరణించారు.

## మూడేళ్ల పరిమితితో రాహుల్‌కు పాస్‌పోర్టు జారీ

### నేడు అమెరికా పయనం

**న్యూఢిల్లీ, మే 28:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి స్థానిక కోర్టు నిరభ్యంతర ధ్రువపత్రం జారీచేసిన రెండు రోజుల తర్వాత ఆదివారం కొత్త ఆర్డినరీ పాస్‌పోర్టు అందుకున్నారని సంబంధిత వర్గాలు తెలిపాయి. రాహుల్‌గాంధీకి పాస్‌పోర్టు జారీ చేస్తున్నట్లు పాస్‌పోర్టు కార్యాలయం ఆదివారం ఉదయం హామీ ఇచ్చిందని, మధ్యాహ్నంలోగా రాహుల్ పాస్‌పోర్టు అందుకున్నారని కార్యాలయం అధికారులు తెలిపారు. మూడు నగరాలపర్యటన నిమిత్తం అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కోకు సోమవారం సాయంత్రం వెళ్లడానికి రాహుల్‌గాంధీ సిద్ధమయ్యారు. తాను ఎంపీగా కొనసాగినప్పుడు తనకు జారీ చేసిన పాత దౌత్య పాస్‌పోర్టును రాహుల్‌గాంధీ సరెండర్ చేసిన తర్వాత సాధారణ పాస్‌పోర్టు కోసం ఆయన దరఖాస్తు చేసుకున్నారు. మోడీ ఇంటిపేరుకు సంబంధించి రాహుల్‌గాంధీ వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో దాఖలైన పరువునష్టం కేసులో గుజరాత్‌కోర్టు ఆయనను దోషిగా నిర్ధారించి రెండేళ్ల శిక్ష విధించా తదనంతరం ఆయన ఎంపీగా అనర్హుడైన విషయం తెలిసిందే. శాన్‌ఫ్రాన్సిస్కో పర్యటనలో భాగంగా ప్రతిష్ఠాత్మక స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలోని విద్యార్థులతో రాహుల్‌గాంధీ సంభాషిస్తారు. అలాగే అక్కడ నిర్వహించే మీడియా సమావేశంలో ఆయన ప్రసంగించనున్నారు. వాషింగ్టన్ డీసీలోని మేధావులు, చట్టసభ్యులతో రాహుల్‌గాంధీ సమావేశాలు నిర్వహిస్తారు. అమెరికాలో వారం రోజులపాటు సాగే పర్యటనలో భాగంగా భారతీయ అమెరికన్‌లనుద్దేశించి రాహుల్‌గాంధీ ప్రసంగించే అవకాశం ఉంది. అలాగే చట్టసభ్యులతో, మేధావులతో, వాల్‌స్ట్రీట్ అధికారులతో, యూనివర్సిటీ విద్యార్థులతో భేటీ కానున్నారు. వచ్చే నెల న్యూయార్క్‌లో భారీ బహిరంగసభలో పాల్గొనడంతో రాహుల్‌గాంధీ పర్యటన ముగియనున్నది. న్యూయార్క్‌లోని జేవిట్స్ సెంటర్‌లో ఈ భారీ బహిరంగసభ జరగనున్నది. రాహుల్‌గాంధీకి పదేళ్లకు బదులు మూడేళ్ల కాలానికే సాధారణ పాస్‌పోర్టు జారీకి సంబంధించి శుక్రవారం ఢిల్లీలోని కోర్టు నిరభ్యంతర సర్టిఫికెట్ మంజూరు చేసింది. పాస్‌పోర్టుకాలపరిమితిపై బిజెపి నేత సుబ్రమణియన్‌స్వామి లేవనెత్తిన అభ్యంతరం దృష్ట్యా రాహుల్‌గాంధీకి పాస్‌పోర్టును పదేళ్లకు బదులుగా మూడేళ్లకే ఇచ్చారు. నేషనల్ హెరాల్డ్ కేసు పెండింగ్‌లో ఉన్నందున, దీనికి సంబంధించి రాహుల్‌గాంధీ కోర్టువిచారణకు తప్పకుండా స్వయంగానైనా, ఆయన న్యాయవాది కాని హాజరుకావాల్సి ఉన్నదని, కేసు విచారణకు ఆటంకం కాని, ఆలస్యం కానీ కాకూడదని కోర్టు పేర్కొంది. కాగా, ఈ కేసులో సుబ్రమణియన్‌స్వామి ఫిర్యాదిదారుడు కాగా రాహుల్‌గాంధీ నిందితుడు. మామూలుగానైతే సాధారణ పాస్‌పోర్టు పెద్దవాళ్లకు పదిసంవత్సరాల కాలపరిమితికి జారీ చేస్తారు. రాహుల్‌గాంధీ ప్రాతినిధ్యం వహిస్తున్న కేరళలోని వాయనాడ్ లోక్‌సభ నియోజకవర్గం ఖాళీ అయినట్లు గత మార్చి 24న ప్రకటించారు. రాహుల్‌గాంధీపై పరువునష్టం కేసు దాఖలై ఆయనకు రెండేళ్ల జైలుశిక్ష పడటంతో లోక్‌సభ సభ్యత్వానికి ఆయన అనర్హుడైన సంగతి విదితమే. కాగా, తనకు పాస్‌పోర్టు నిమిత్తం నిరభ్యంతర సర్టిఫికెట్ జారీ చేయాలని కోరుతూ మంగళవారం రాహుల్‌గాంధీ కోర్టును ఆశ్రయించారు.



## ప్రపంచదేశాల్లో 76.69 కోట్లకు చేరిన వైరస్ రోగులు

### 69.36 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, మే 28:** ప్రపంచదేశాల్లో కరోనా రోజురోజుకూ పెరుగుతూ పోతోంది. ప్రపంచ వ్యాప్తంగా ఇప్పటివరకూ 76.69 కోట్లమందికికరోనాసోకి వారిలో 69.36 లక్షలమంది చనిపోయినట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థ నివేదికలు చెపుతున్నాయి. ఇప్పటివరకూ చూస్తే 1335కోట్ల 52 లక్షల 64 వేల 024 డోసులు టీకాలు వేసినట్లు సంస్థ వెల్లడించింది. కాగా కొత్తగా 2,65,656 కేసులు వెలుగులోకి వచ్చాయి. యూరోప్ దేశాల్లో 27,64 కోట్లకేసులు వెలుగులోకిరాగా పశ్చి పసిఫిక్ దేశాల్లో 20.37 కోట్లకేసులు నమోదు అయ్యాయి. ఉత్తర,దక్షిణ అమెరికాదేశాల్లో మొత్తం 19.27 కోట్లవరకూ కేసులు వెలుగులోకి రాగా ఆగ్నేయాసియా దేశాల్లో 6.12కోట్లకేసులు నమోదయ్యాయి.తూర్పుమధ్యధరా ప్రాంత దేశాల్లో ఇప్పటివరకూ 2న33,74,172 కేసులునమోదయినట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థ వెల్లడించింది. ఇక ఆఫ్రికా దేశాల్లో మొత్తం 95,30,267 కేసులు ఉన్నట్లు నిర్ధారణ అయింది. ఇవన్నీ కూడా ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రాంతీయ కేంద్రాలనుంచి సేకరిం చిన గణాంకాలే. ఇక అమెరికా పరంగాచూస్తే ఇప్పటివరకూ 10.34కోట్లకేసులు వెలుగులోకి వచ్చాయి.అదే చైనాలోఅయితే ఆదేశం చూపిస్తున్న లెక్కలప్రకారం 9.92 కోట్లకేసులు నున్నట్లు తేలింది.భారత్‌లో 4,50 కోట్లకేసులు వెలుగులోకి రాగా మరణాలు 5,31,843వరకూ నమోదయ్యాయి. అలాగే ఫ్రాన్స్‌లో 3.90కోట్ల కేసులు, జర్మనీలో అయితే 3.84కోట్లకుపైగా నమోదయినట్లు వెల్లడించింది. ఇక బ్రెజిల్‌లో కూడా3.75కోట్ల కేసులు వెలుగులోకివచ్చాయి. జపాన్‌లో 3.38కోట్లు, కొరియాలో 3.15కోట్లు, ఇటలీలు 2.58కోట్లు, బ్రిటన్‌లో 2.46 కోట్లు, రష్యా సమాఖ్యలో 2.29కోట్లు, తుర్కియేలో 1.70 కోట్లవరకూ కేసులు నమోదయినట్లు వెల్లడించింది.

## ఆడపిల్ల పుట్టిందని ఏనుగుపై ఊరేగింపు



### ఆకుటుంబంలో సంతోషాల సంబరం

**కొల్హాపూర్, మే 28:** తమ కుటుంబంలో 35 సంవత్సరాల తర్వాత ఆడపిల్ల పుట్టిందని,లక్ష్మీదేవితో సమానమని చెపుతూ ఆ కుటుంబంమొత్తం అంగరంగ వైభవంగా వేడుకలునిర్వహించింది.మహారాష్ట్రలోని కొల్హాపూర్‌జిల్లా పచ్‌గావ్‌లోనివసించే గిరీష్‌పాటిల్‌కు ఐదునెలల క్రితం కూతురుపుట్టగా ఆయన సంతోషంతో పట్టలేకపోయారు. ముద్దుగా ఆమెకు ఐరా అని పేరుపెట్టుకున్నాడు. 35ఏళ్లుగా తమ కుటుంబంలో ఆడ సంతానమే లేదని, అటువంటిది ఇపుడు బాలిక జన్మించడంతో తన బిడ్డను ఇంటికి ఆహ్వానించేందుకు ఘనంగా ఏర్పాట్లుచేసాడు. అంతేకాకుండా ఏనుగు అంబారీపై ఊరేగింపుగా ఇంటికి తీసుకువచ్చాడు. డప్పు వాయిద్యాలమధ్య తన బిడ్డను అందరికీ చూపిస్తూ ఘనంగా గిరీష్‌పాటిల్ తీసు కువచ్చాడు. ఎంతోకాలంగా ఆడపిల్ల కోసం తమ వంశం ఎదురుచూస్తోందని పేర్కొన్నారు. ఇంతకాలం తర్వాత తమకు ఆడపిల్ల పుట్టడం ఎంతో సంతోషం కలిగించిం దన్నారు. ఆడపిల్ల పుట్టిందంటే ఇప్పటికీ చాలా ప్రాంతాల్లో వివక్ష కొనసాగుతూనే ఉంది. ఆడబిడ్డ కడుపులో ఉందని తెలియగానే బలవంతంగా అబార్షన్లు చేయిస్తున్న వారు కూడా లేకపోలేదు. అలాంటి తరుణంలో తన ఇంటికి వారసురాలిగా వచ్చిన బాలికను భారీ ఊరేగింపుతో ఇంటికి తీసుకు వచ్చిన వైనం అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచింది.

# ఢిల్లీలో రెజ్లర్ల నిరసనపై పోలీసుల అణిచివేత

**మహాప్రదర్శన నిర్వహిస్తున్న రెజ్లర్లను అదుపులోకి తీసుకున్న ఢిల్లీ పోలీస్, ఘాజీపూర్ సరిహద్దు వద్ద రైతునేతల అడ్డగింత**





**న్యూఢిల్లీ, మే 28:** కొత్తపార్లమెంటు భవనానికి రెండు కిలోమీటర్లలోపే 35 రోజులుగా నిరవధిక నిరసన చేస్తున్న మహిళా రెజ్లర్లను పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకుని బస్సుల్లోకి ఎక్కించారు. కొత్త పార్లమెంటుభవనం ప్రారంభోత్సవ సందర్భంలోనే టాప్ రెజ్లర్లు వినేష్ ఫొగాట్, సాక్షిమాలిక్, భజరంగ్‌పునియా వంటివారు పార్లమెంటు భవనం వైపుగా ప్రదర్శన నిర్వహించేందుకు ముందుకు రావడంతో పోలీసులు వారిని నిబంధనలు ఉల్లంఘించారని అడ్డుకున్నారు. ఒలింపిక్, కామన్‌వెల్త్ గేమ్స్ మెడల్ విజేతలు ఛాంపియన్లను సైతం పోలీసులు పట్టుకుని లాక్కుంటూ వెళ్లి బస్సుల్లో కుక్కారు. అథ్లెట్లు అందరూ కలిసి మహిళా సమ్మాన్ మహాపంచాయత్ నిర్వహించేందుకు నిర్ణయించారు. రెజ్లింగ్ ఫెడరేషన్ చీఫ్ బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్ అధికార బిజెపి ఎంపి కూడా అయిన సింగ్‌పై మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధిస్తున్నాడని, అనేకమంది మహిళా అథ్లెట్లు అతని దాష్టీకాలకు బలయ్యారని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ ఆరోపణలపైనే దేశవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలను కూడా నిర్వహించి బ్రిజ్‌భూషణ్‌ను ముందు అరెస్టు చేయాలన్న డిమాండ్ వచ్చింది.

జంతర్‌మంతర్‌వద్ద ఢిల్లీపోలీసులు భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టంచేసారు. నిరసన తెలుపుతున్న ప్రాంతంలో మహాపంచాయత్ నిర్వహణకు ప్లాన్ చేస్తున్నారన్న సమాచారంతో మరింతగా భద్రతపెంచారు. అయితే రెజ్లర్లు మాత్రం తమ నిరసనప్రదర్శనను కొనసాగించేందుకు ముందుకు రావడంతోపోలీసులకు రెజ్లర్లకు మధ్య వాగ్వాదంపెరిగి ఉద్రిక్తతలకు దారితీసింది. వినేష్ ఫొగాట్, సంగీతాఫొగట్‌లు భద్రతా బారికేడ్లను దాటుకుని ముందుకు వచ్చే ప్రయత్నంచేసారు. మొత్తం అందరినీ బస్సుల్లోకి ఎక్కించి అక్కడినుంచి తరలించామని, పరిస్థితి ప్రశాంతంగానే ఉందని ఢిల్లీ శాంతిభద్రతల విభాగం ప్రత్యేక కమిషనర్ దీపేంద్ర పాఠక్ పేర్కొన్నారు. అథ్లెట్లను అందరినీ నిబంధనలు ఉల్లంఘించినందుకుగాను అదుపులోకి తీసుకున్నామని, న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని, విచారణ తర్వాత నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. గతనెల 23వ తేదీనుంచి రెజ్లర్లు తమ నిరసనను కొనసాగిస్తున్నప్పటినుంచి పోలీస్ అధికారులు ఆ నిరసన ప్రాంతాన్ని క్లియర్‌చేయాలని శతవిధాలా ప్రయత్నించారు. పార్లమెంటు ప్రారంభోత్సవాన్ని బహిష్కరించిన 20 ప్రతిపక్ష పార్టీలనాయకులు పోలీసుల చర్యలను తీవ్రంగా ఖండించారు.

పోలీసుల అణిచివేత చర్యలు, దమననీతి వం టివి తమ నిరసనను అడ్డుకోలేవని, తమ నిరసన మరిం తగా కొనసాగిస్తామని ప్రకటించారు. ఇదిలా ఉంటే ఘాజి పూర్ సరిహద్దు వద్ద రెజ్లర్ల మహాపంచాయత్‌కు మద్దతుగా వస్తున్న కిసాన్‌నేత రాకేష్ తికాయత్ మరికొందరిని అడ్డుకున్నారు.

వారందరినీ ఢిల్లీకి వచ్చేందుకు అనుమతించలేదు. రెజ్లర్ల నిరసనను బలవంతంగా అణిచివేత చర్యలకు పాల్పడుతున్న పోలీస్ చర్యలపై సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారామ్‌ఏచూరి, ఎఐసిసిప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా,జార్ఖండ్ సిఎం హేమంత్‌సోరెన్, ఇతర విపక్ష పార్టీల నాయకులు తీవ్రంగా ఖండించారు.

# 12న పాట్నాలో ప్రతిపక్షాల ఐక్య సమావేశం



**న్యూఢిల్లీ, మే 28:** ప్రతిపక్ష పార్టీలన్నీ కూడా వచ్చేనెల 12వ తేదీ పాట్నాలో సమావేశం అయి 2024 సార్వత్రిక ఎన్నికలకుగాను ఒక నిర్దిష్టమైన వ్యూహం రూపొందించేందుకు నిర్ణయించాయి. సుమారు 18కిపైగా భావసారూప్యత కలిగిన ప్రతిపక్షాలు ఈ మహాసభకు హాజరవుతారని అంచనా. అయితే ఇది కేవలం సన్నాహక సమావేశం మాత్రమేనని, తర్వాత ప్రధాన కూటమి సమావేశం జరుగుతుందని ఒక పార్టీ నేత తెలిపారు. మొత్తం 20 మందిప్రతిపక్ష పార్టీలు సమైక్యంగా కొత్తపార్లమెంటుభవనం ప్రారంభోత్సవాన్ని బ్యాయ్ కాట్‌చేసాయి. పార్టీలన్నీ కూడా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముచేతులమీదుగా ప్రారంభోత్సవంజరిపించలేదని, దేశ ప్రథమ మహిళచేతులమీదుగానే ప్రజాస్వామ్య వ్యవస్థకు కేంద్రం అయిన పార్లమెంటు ప్రారంబోత్సవం జరిపించాల్సి ఉండగా మోడీ ప్రారంభోత్సవం చేయడం ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేయడమేనన్నారు. రాష్ట్రపతి ఒక్కరే ప్రభుత్వం, విపక్షాలు, ప్రతి దేశ పౌరుని రూపంలో ఆమె నిలుస్తారని భారత ప్రథమ పౌరురాలిగా రాష్ట్రపతి ఉంటారని గుర్తుచేసారు. ఆమె చేత పార్లమెంటు భవనం ప్రారంభిస్తే ప్రజాస్వామ్య విలువలకు ప్రభుత్వం కట్టుబడి ఉందని నిరూపితం అయ్యేదని, రాజ్యాంగ పరిరక్షణకు ప్రాధాన్యత ఉండేదని కాంగ్రెస్ చీఫ్ మల్లిఖార్జున్‌ఖర్గే అన్నారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ ప్రధాన ప్రతిపక్షాలన్నింటితోనే భేటీ అయి విపక్ష ఐక్యతకు కృషిచేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని పాట్నాలోనే తొలుత సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. నితీష్ ఖర్గేతోపాటు రాహుల్ గాంధీని కూడా ఢిల్లీలో కలుసుకున్నారు. మమతా బెనర్జీ, అరవింద్‌కేజ్రీవాల్, సమాజ్‌వాదిపార్టీలు కాంగ్రెస్‌పార్టీ పట్ల కొంతమేర విముఖంగా ఉంటే మమతా బెనర్జీ ఎవరికివారు సొంత వ్యూహంతో వెళ్లేందుకు అంగీకరించారు. ఇక ప్రాంతీయ పార్టీలన్నీ కూడా బిజెపిని 2024లో కట్టడిచేసేందుకు సమైక్యంగా ముందుకు కదలాలని నిర్ణయించారు. రాష్ట్రాల్లో తమ పార్టీలను గెలిపించుకోవడం, ఆపై పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 200కిపైగా స్థానాలు సాధించేటట్లు కృషిచేయడం వంటి అజెండాతో ముందుకువస్తున్నారు.



## ఉక్రెయిన్ రాజధానిపై రష్యా డ్రోన్ దాడులు

**క్యీవ్,మే 28:** ఏడాదిన్నరకాలంగా ఉక్రెయిన్‌పై దండయాత్ర నిర్వహిస్తున్న రష్యా ఇపుడు తాజాగా రష్యారాజధానిపై డ్రోన్లతో దాడులునిర్వహిస్తోంది. ఆదివారం ఉక్రెయిన్ వ్యవస్థాపక దినోత్సవం జరుపుకుంటున్న తరుణంలో రష్యా ఏకంగా రాజధానిపైనే డ్రోన్లతో దాడులు, వైమానిక దాడులునిర్వహిస్తోంది. ఈనెలలోనే 14వ పర్యాయం క్యీవ్‌పై దాడులకు ఉపక్రమించింది. వైమానిక రక్షణ వ్యవస్థలతో ఈ విరివిగా దాడులు జరిపింది. సుమారు 40 డ్రోన్లు క్యీవ్ రాజధానినరగంపై ప్రయోగించినట్లు సమాచారం. ఒక వ్యక్తి ఈ దాడుల్లో చనిపోయాడని కూడా ఉక్రెయిన్ ప్రభుత్వం ప్రకటించింది. 1541 ఏళ్లక్రితం అధికారికంగా ఈ దేశం ఆవిర్భావ దినోత్సవాన్ని జుపుకుంటున్న ఆదివారం రోజే రష్యా ఈ దాడులకు ఉపక్రమించడంపై ఉక్రెయిన్ తీవ్రనిరసన ప్రకటించింది. వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా వీధుల్లో ర్యాలీలు, జాతరలు, ప్రత్యేక వస్తుప్రదర్శనలు ఏర్పాటుచేసారు. రష్యా దండయాత్ర ప్రారంభించిన తర్వాత ఆదేశ వైమానిక దళాలు అతిపెద్దడ్రోన్ దాడులను నిర్వహించినట్లు క్యీయవ్ మిలిటరీ ప్రతినిధి సెర్హీ పాప్‌ఖో వెల్లడించారు. ఇరాన్‌తయారీ షహీద్‌డ్రోన్లను ఈ దాడుల్లోప్రయోగిస్తోందని ఆయన ఆరోపించారు. మానవ రహిత డ్రోన్‌దాడులతో మన శత్రువు మనల్ని పలకరించి అభినందిస్తోందని పాప్కో టెలిగ్రామ్ ఛానల్‌లోమాట్లాడుతూ విమిర్శంచారు. అనేక మార్గాల్లో ఈదాడులు నిర్వహించారని, వైమానికరంగపరంగా పూర్తిస్థాయిలో హెచ్చరికలు జారీచేసామని రష్యా వైమానిక డ్రోన్ దాడులు ఐదు గంటలపాటు కొనసాగాయని చెప్పారు. మేయర్ విటాలి క్లిట్టిచకో మాట్లాడుతూ 41 ఏళ్ల మిలిటరీ పాలన కేంద్రంలో పనిచేస్తున్న ఒకరు చనిపోయారని, మరో ఇద్దరు తీవ్ర గాయాల పాలయినట్లు తెలిపారు. క్యీవ్‌ప్రాంతంలోని అనేక జిల్లాలు రాత్రివేళల్లో జరుగుతున్న ఈ దాడులతో తీవ్ర ఇబ్బందులు పాలయ్యాయని, మూడు మిలియన్ల జనాభాకు మించి ఉన్న జిల్లాలపైనే శత్రువు దాడులుచేస్తున్నట్లు తెలిపారు. డ్రోన్ శకలాలు పడటంవల్ల తొమ్మిది అంతస్తుల భవనంనుంచి దట్టమైన పొగలు కమ్ముకున్నాయని క్యీవ్ మిలిటరీ అధికారులు వెల్లడించారు.

# మణిపూర్‌లో ఉగ్రవాదుల ఏరివేత

## 40మంది హతమయినట్లు సిఎం వెల్లడి

**ఇంఫాల్, మే 28:** మణిపూర్‌లో కొనసాగుతున్న హింసాకాండలో పారామిలిటరీ దళాలకు మిలిటెంట్లకు మధ్య పోరాటం ఉధృతం అయింది. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో గడచిన ఎనిమిది గంటల్లో ఉద్రిక్తతలు చెలరేగాయి. ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ మాట్లాడుతూ ఇప్పటివరకూ 40 మంది ఉగ్రవాదులు హతమయ్యారని తెలిపారు. ఉగ్రవాదులు ఎం16, ఎకె47 తుపాకులు, స్నిపర్ తుపాకులతో పౌరులపైకి విజృంభిస్తున్నారని, అనేకగ్రామాల్లోకి ప్రవేశించి ఇళ్లను తగుల బెడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఇలాంటి చర్యలను ఉపేక్షించదని కఠిన చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఆర్మీ, ఇతర పారామిలిటరీ సాయంతో అణిచివేస్తామన్నారు. ఇప్పటివరకూ అందిన సమాచారాన్ని బట్టి 40 మంది ఉగ్రవాదులు హతమయినట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. నిరాయుధులైన పౌరులపై మిలిటెంట్లు కాల్పులు జరుపుతున్నారని సింగ్ అన్నారు. కేంద్రం సాయంతో నడుస్తున్న మణిపూర్‌ప్రభుత్వాన్ని నిర్వీర్యంచేసే కుట్రలోభాగంగానే ఉగ్రవాదులు ఈఘాతుకాలకు పాల్పడుతున్నారన్నారు. అలాగే అల్లర్లలో ఆం దోళనకారులు ఏకకాలంలో ఐదు ప్రాంతాల్లో విధ్వంసాన్ని సృష్టించినట్లు అధికా రులు వెల్లడించారు.సెక్మాయి, సుగ్ను, కుంబి, ఫాయేంగ్; సెరోవు ప్రాంతాల్లో తుపాకులమోత మోగుతున్నదన్నారు. వీధుల్లో గుర్తుతెలీని శవాలు పడి ఉన్నాయి. సెక్మాయిలో తుపాకులపోరు ముగిసిందని ఉగ్రవాదులను మట్టుపెట్టినట్లు పారా మిలిటరీ దళాలుప్రకటించాయి. ఫేయెంగ్‌ప్రాంతంనుంచి తీవ్రంగా గాయపడిన బాధితులు పది మంది తమ కేంద్రానికి వచ్చినట్లు రిమ్స్ డాక్టర్లు తెలిపారు. ఇంఫాల్ లోయ సరిహద్దుల్లో గడచిన రెండురోజులుగా మిలిటెంట్లు హద్దుమీరుతున్నారని అన్నారు. శాంతిచర్చలను ప్రారంభించేందుకు కేంద్ర సహాయ మంత్రి నిత్యానందరాయ్ మణిపూర్‌లో బసచేసిన సమయంలోనే ఈదాడులు విధ్వంసం జరిగాయి. మరోపక్క కేంద్రహోంమంత్రి అమిత్‌షా తాను మణిపూర్‌లోనే బసచేసి శాంతిస్థాపనకు కృషిచేస్తానని, ఇరుపక్షాలతో చర్చలు జరుపుతానని ప్రకటించారు. ఆర్మీచీఫ్ జనరల్ మనోజ్‌పాండే కూడా మణిపూర్‌కు వెళ్లారు. రెండురోజులపాటు అక్కడే ఉండి శాంతి భద్రతల పరిస్థితిని సమీక్షించారు. మైయితీలు, కుకీ గిరిజన జాతులమధ్యనే ఈ ఉధృత పోరాటం జరుగుతోంది. మైతీలు తమను ఎస్‌టిల్లోనే చేర్చాలని సుదీర్ఘకాలంగా పోరాటం చేస్తున్నారు. ఈనెల 3వ తేదీనుంచి నిర్వహిస్తున్న నిరవధిక ఆందోళనలో ఇప్పటివరకూ 70 మంది చనిపోయారు. గడచిన 25 రోజులుగా మణిపూర్‌లో ఇంటర్నెట్ సేవలు నిలిపివేసారు.





## మరికొన్ని రైలు సర్వీసులు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, మే 28 ప్రభాతవార్త:** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణమధ్య రైల్వే ప్రస్తుతం నడుపుతున్న మరికొన్ని రైలు సర్వీసుల గడువును పొడిగించింది. హైదరాబాద్ నుంచి రక్సాల్ వెళ్లే నెంబర్07051 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు జూన్ 03, 10, 17, 24 తేదీల్లో ప్రతి శనివారాల్లో నిర్ణీత వేళల్లో బయల్దేరుతుంది. రక్సాల్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07052 వీక్లీ ప్రత్యేకఎక్స్‌ప్రెస్‌రైలు జూన్ 06,13,20,27 తేదీల్లో ప్రతి మంగళ వారాల్లోను, సికింద్రాబాద్‌నుంచి దాణాపూర్ వెళ్లే నెంబర్ 07419 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ జూన్ 03,10,17,24 తేదీల్లో ప్రతి శనివారాల్లోనూ, దాణాపూర్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07420 వీక్లీ ప్రత్యేకఎక్స్‌ప్రెస్ రైలు జూన్ 05,12, 19, 26తేదీల్లో ప్రతి సోమవారాల్లో నిర్ణీత సమయంలో బయల్దేరుతాయని రైల్వే వర్గాలు తెలిపాయి.

## రికార్డు స్థాయిలో విద్యుత్ సరఫరా

### గంటకు 131 బిలియన్ కిలో వాట్ వినియోగం

**పెరిగిన ఉష్ణోగ్రతలతో రాష్ట్రాల్లో డిమాండ్**

**గ్రిడ్ కంట్రోలర్ ఆఫ్ ఇండియా డేటా వెల్లడి**

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో అదే స్థాయిలో రాష్ట్రాల్లో విద్యుత్‌కు డిమాండ్‌ఏర్పడింది. దీంతో పవర్ పవర్ ఎక్స్ఛేంజ్‌లో రాష్ట్రాల నుండి విద్యుత్ కొనుగోళ్లు భారీగా పెరిగాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రాల నుండి వచ్చిన డిమాండ్ మేరకు దేశ వ్యాప్తంగా రికార్డు స్థాయిలో విద్యుత్ సరఫరా చేయడం జరిగిందని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. మొత్తం విద్యుత్ సరఫరా గంటకు దాదాపు 131 బిలియన్ కిలో వాట్ చొప్పున సరఫరా చేసినట్లు గ్రిడ్ కంట్రోలర్ ఆఫ్ ఇండియా యొక్క డేటా వెల్లడించింది. దీనికి సంబంధించిన నేషనల్ లోడ్ డిస్పాచ్ సెంటర్ నుండి వచ్చిన వివరాలను క్రోడీకరించిన మీదట ఈ విషయాలు వెలుగు చూశాయి. విద్యుత్ ప్రసార నెట్ వర్క్ దాదాపుగా రికార్డు స్థాయిలో విద్యుత్‌ను సరఫరా చేసింది. అయితే రాష్ట్రాల నుండి వచ్చిన డిమాండ్‌ను అధికమించేందుకు కొంత గ్యాస్ ఆధారిత ఉత్పత్తి ఉపయోగపడిందని తెలిపింది. కానీ దేశంలోని చాలా ప్రాంతాలు ముందస్తుగా ఉష్ణోగ్రతలతో కొట్టుమిట్టాడుతున్నప్పుడు గత సంవత్సరం ఇదే సమయంతో పోల్చితే గంటకు మొత్తం 2.3 బిలియన్ కిలో వాట్ కంటే -1.8 శాతం ఎక్కువ తగ్గిందని నేషనల్ లోడ్ డిస్పాచ్ సెంటర్ డేటా పేర్కొంది. ముఖ్యంగా జన సాంద్రత ఎక్కువగా ఉన్న ఉత్తర మైదానంలో, న్యూఢిల్లీలోని తదితర రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు సగటున 28.2 డిగ్రీల సెల్సియస్ నమోదయ్యాయి. ఇది ఏడాది క్రితం ఇదే సమయానికి 33 సెల్సియస్‌తో పోలిస్తే గరిష్ట విద్యుత్ లోడ్ తగ్గినట్లయింది. కాగా అదే సమయంలో పెరిగిన డిమాండ్ మేరకు అదనపు ఉత్పత్తి సౌర క్షేత్రాలు, బొగ్గు ఆధారిత జనరేటర్ల (థర్మల్ పవర్ స్టేషన్లు) ద్వారా విద్యుత్ అందించినట్లు తెలియచేసింది. ఈ పెరుగుదలలు జల విద్యుత్ జనరేటర్లు, గ్యాస్ ఫైర్డ్ యూనిట్ల నుండి తగ్గిన ఉత్పత్తిలో కొంత భాగాన్ని భర్తీ చేయడంలో సహాయ పడినట్లు స్పష్టం చేసింది. గత సంవత్సరంతో పోలిస్తే గ్యాస్ ఫైర్ జనరేషన్ కూడా కొద్దిగా తగ్గింది. మార్చి నెలతో పోలిస్తే గంటకు 0.5 బిలియన్ కిలో వాట్ కంటే ఎక్కువ పెరిగిందని వెల్లడించింది. కానీ తక్కువ సగటు ఉష్ణోగ్రతలు ఉన్నప్పటికీ గత సంవత్సరంతో పోలిస్తే గరిష్ట డిమాండన 4.2 శాతం పెరుగుదల నమోదైంది. మరోపక్క బొగ్గు ఆధారిత థర్మల్ విద్యుత్ ఉత్పత్తి యూనిట్లు 13 రోజుల వినియోగానికి సమానమైన నిల్వలను కలిగి ఉన్నాయి. గత ఏడాది ఇదే సమయానికి కంటే 8రోజులు పెరగడం విశేషం. ఇందుకు అనుగుణంగా దేశీయ బొగ్గు ఉత్పతనఇత 2023 మొదటి నాలుగు నెలల్లో 35 మిలియన్ టన్నులు చొప్పున 10 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. రైల్, రోడ్డుల ద్వారా విద్యుత్ ఉత్పత్తి సంస్థలైన థర్మల్ విద్యుత్ కేంద్రాలకు పంపించే బొగ్గు రవాణా 5 శాతం పెరుగుదలతో 12 మిలియన్ టన్నులకు పెరిగింది.

# సినీ,రాజకీయరంగాల్లో ఎన్టీఆర్ చెరగని ముద్ర

**సామాజిక సమానత్వం కోసం పరితపించిన సావర్కర్: మన్‌కీబాత్‌లో ప్రధాని మోడీ**



**న్యూఢిల్లీ, మే 28:** ప్రధానిమోడీ నెలవారీగా నిర్వహించే మన్‌కీబాత్ కార్యక్రమంలో టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌కు నివాళి అర్పించారు. రాజకీయాల్లో, సినీపరిశ్రమలో అద్భుతమైన ప్రతిభతో చెరగని ముద్రవేసారని కొనియాడారు. మరోవైపు వీరసావర్కర్ సేవలగురించి కూడా మోడీ ప్రస్తావించారు. స్వాతంత్ర్య పోరాటంలోనే కాకుండా సామాజిక సమానత్వంకోసం సావర్కర్‌చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుంటాయని అన్నారు. యువ సంగమం పేరుతో విద్యాశాఖ చేపట్టిన కార్యక్రమంపై మోడీ మాట్లాడారు. ఆదివారం ఎన్టీఆర్ శతజయంతి అని రెండు తెలుగు రాష్ట్రాల్లోను పలుప్రాంతాల్లో ఎన్టీఆర్‌కు నివాళి అర్పిస్తున్నారని చెపుతూ ప్రధాని మోడీ తన 101వ ఎపిసోడ్‌లో ఎన్టీఆర్ ప్రత్యేకతలను ప్రస్తావించారు. బహుముఖ ప్రజ్ఞతో తెలుగు చిత్రసీమలో సూపర్‌స్టార్‌గా నిలవడమే కాకుండా కోట్లాదిప్రజల హృదయాలను కూడా గెలుచుకున్నారని చెప్పారు. తన నటన ఆధారంగా అనేక చారిత్రక పాత్రలకు జీవం పోసారు. భగవాన్‌శ్రీకృష్ణుడు, శ్రీరాముడు లాంటి అనేకపాత్రలలో ఎన్టీఆర్ నటనని ప్రజలు ఎంతగానో ఇష్టపడ్డారన్నారు. ప్రజలు ఇప్పటికీ ఆయనను గుర్తుంచుకుంటారని వివరించారు. ఎన్టీఆర్ సినీరంగంతోపాటు రాజకీయాల్లోను తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్నారని మోడీ ప్రశంసించారు. ప్రజల నుంచి ప్రేమ ఆశీర్వాదాలుపొందారని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా లక్షల ప్రజల హృదయాలను ఏలిన ఎన్టీఆర్‌కు నివాళి అర్పిస్తున్నట్లు మోడీ తెలిపారు. దేశ ఉజ్వల భవిష్యత్తు కోసం వచ్చే 25 ఏళ్లు చాలా కీలకమని మోడీ చెప్పారు. మన్‌కీబాత్ 100వ ఎపిసోడ్ చూసేందుకు ప్రపంచదేశాల్లో ప్రజలు ఆసక్తి చూపించారని, న్యూజిలాండ్‌లో వందేళ్ల వృద్ధురాలు తన ఫోటోను ఆశీర్వదించారని గుర్తు చేసారు. ప్రజలనుంచి నిర్మాణాత్మక సూచనలు, సలహాలు మన్‌కీబాత్ కార్యక్రమం ద్వారా వచ్చిన అంశాన్ని ప్రధాని ప్రస్తావించారు. గడచిన పదేళ్లలో భారత్‌లో కొత్త వస్తుప్రదర్శన శాలలు, స్మారక చిహ్నాలనునిర్మించామని స్వాతంత్ర్య పోరాటంలో గిరిజనుల పోరాటాలను వివరించే పది కొత్తప్రదర్శన శాలలు ఏర్పాటుచేయనున్నట్లుమోడీ తెలిపారు. గురుగ్రామ్‌లో ఉన్న మ్యూజియంలో కెమేరాలున్నాయని ఆయన గుర్తుచేసారు. ఇండియన్ మెమరీ ప్రాజెక్టు 2010లో స్థాపించారని గుర్తుచేసారు. ఇది ఒక రకమైన ఆన్‌లైన్ మ్యూజియంగా ఆయన పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న పలు మ్యూజియంల గురించి మోడీ ప్రస్తావించారు. కొత్తపార్లమెంటు ప్రారంభోత్సవం వేళ ఇటు మన్‌కీబాత్ ప్రసారం కూడా ప్రత్యేక ఆసక్తిని నింపింది.

# జూన్ 10 తర్వాతే తెలుగు రాష్ట్రాల్లోకి రుతుపవనాలు

### 4 రోజుల పాటు ఆలస్యం కానున్న విస్తరణ

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** నైరుతి రుతుపవనాలు జూన్ 10వ తేదీ తర్వాతే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రవేశించే అవకాశాలు ఉన్నాయి. ఈ తెలుగు రాష్ట్రాల్లో ప్రవేశించగానే రుతుపవనాలు పూర్తిగా విస్తరించడానికి మరో మూడు, నాలుగు రోజులు పట్టనున్నాయి. ఈ లెక్కన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో నైరుతి రుతుపవనాలు వ్యాపించి పూర్తి స్థాయిలో వర్షాలు పడేందుకుగాను జూన్ 13వ తేదీ వరకూ సమయం పట్టే వీలుందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. అప్పటి వరకూ ఎండల తీవ్రత ఉంటుందని స్పష్టం చేస్తోంది. కాగా సాధారణంగా ఈ నెల 30వ తేదీ నుండి జూన్ 1వ తేదీ నాటికి నైరుతి రుతుపవనాలు తీర్నాన్ని తాకనున్నాయి. అయితే ఈ సారి కాస్త ఆలస్యంగా జూన్ 4వ తేదీన కేరళ తీరాన్ని తాకుతాయని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. అంటే ఈ సారి నైరుతి రుతుపవనాలు 4 రోజుల పాటు ఆలస్యం కానున్నాయి.కేరళ నుండి ముందుగా గోవా వైపు విస్తరిస్తూ తదుపరి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోకి రుతుపవనాలు రానున్నాయి. అందుకు ఒక వారం పడుతోంది. ఈ లెక్కన జూన్ 10వ తేదీ తదుపరే తెలుగు రాష్ట్రాల్లోకి నైరుతి రుతుపవనాల ఆగమనం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.



జగ్గయ్యపేట పట్టణంలో ఎన్టీఆర్ శత జయంతి వేడుకలో మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, టిడిపి నాయకులు

## తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని విస్తరింపజేసిన మహనీయుడు ఎన్టీఆర్

**జగ్గయ్యపేట, మే 28, ప్రభాతవార్త :** తెలుగు ప్రజల రుణం తీర్చుకునేందుకు ఆవిర్భవించిన పార్టీ తెలుగుదేశం అని, తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు, పేదరిక నిర్మూలనకు అంకితమైన మహామానవుడు, బడుగువర్గాల అభ్యున్నతికి అవిశ్రాంతంగా శ్రమించిన యుగపురుషుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అంటూ మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావుతోపాటు పలువురు పార్టీ నాయకులు శ్లాఘించారు. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో దేశంపార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ 100వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ నివాసం నుండి భారీ ర్యాలీతో పురవీధుల్లో పచ్చజెండాలతో ఊరేగుతూ మున్సిపల్ కూడలిలోని ఎన్టీఆర్ కాంశ్య విగ్రహం వద్దకు చేరుకుని పూలమాలలు అలంకరించి నివాళులర్పించారు. కేక్‌కట్‌చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈసందర్భంగా పలువురు ముఖ్య నాయకులు మాట్లాడుతూ పేదలు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం, పేదరికాన్ని రూపుమాపేందుకు, బడుగులకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించేందుకు ఎన్టీఆర్ చేసిన కృషి అద్వితీయమన్నారు. మహిళలకు ప్రాధాన్యతనిస్తూ వారికి ఆస్తిహక్కుతోపాటు రాజకీయ రిజర్వేషన్లు కూడా అమలుచేసిన గొప్ప సంస్కర్త ఎన్టీఆర్ అంటూ శ్లాఘించారు. నేడు రాష్ట్రంలో నెలకున్న విపత్కర పరిస్థితుల్లో చంద్రబాబునాయుడు నాయకత్వంలో మాత్రమే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని, నేటి ప్రభుత్వం అప్పులుచేసి గొప్పలు చెప్పుకుంటూ, నిరంకుశం, నియంతలా ప్రశ్నించిన వారిపై దాడులు, అక్రమ కేసులు నమోదుచేస్తూ ప్రజాస్వామ్యవ్యవస్థను దిగజారుస్తుందని దుయ్యబట్టారు. ప్రజావ్యతిరేక విధానాలతో కొనసాగుతున్న ఈప్రభుత్వానికి బుద్ధిచెప్పాలని, తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చేవరకు కార్యకర్తలు మనోధైర్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కాగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, పార్టీ నాయకులు శ్రీరాం సాయిప్రసాదు, కన్వీనర్ రామలక్ష్మి, కందెటి గీతారాణి, మేకా వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, కొత్తమాసు రామారావు, గట్టిది దుర్గాప్రసాదు, గుండ్ల కృష్ణారావు, రాటకొండ విశ్వేశ్వరరావు, షేక్ అన్వర్, షేక్ అస్లాం, ఎం సురేష్, గుంజ ఏడుకొండలు, మారేపల్లి కౌరి, కటికల అనిల్‌కుమార్, గోగూరు నాగేశ్వరరావు, షేక్ అక్బర్, షేక్ జాఫర్, ముత్తు, టిడిపి కౌన్సిలర్లు, నాయకులు తదితర అభిమానులు పాల్గొన్నారు.

# టిడిపిలో నారా లోకేష్ ప్రకటన ప్రకంపనలు

## చేతులెత్తిన వారికే టికెట్లు అని నేను చెప్పలేదు , పలువురు నేతల్లో నిరాశ

**అనంతపురం, మే 28 ప్రభాతవార్త బ్యూరో:** టిడిపి యువనేత, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రకటన అనంతపురంజిల్లా తెలుగుదేశం పార్టీలో ప్రకంపనలు సృష్టిస్తోంది. నారా లోకేష్ కొందరిని నిరాశ పర్చగా, కొందరిని సంతోషంలో ముంచెత్తుతోంది. ప్రస్తుతం రాజమండ్రిలో తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమం గత రెండు రోజులుగా పెద్ద ఎత్తున జరుగుతోంది. ఈ నేపథ్యంలో శనివారం నారా లోకేష్ విలేకర్ల సమావేశంలో రాయలసీమ జిల్లాలో యువగళం పాదయాత్ర సక్సెస్ గురించి వివరించే ప్రయత్నం చేశారు. రాయలసీమ జిల్లాల్లో యువగళం పాదయాత్ర ముగిసిన తర్వాత టీడీపీ అధికారంలోకి వస్తే రాయలసీమకు తెలుగుదేశం పార్టీ ఏం చేయాలన్నది రోడ్ మ్యాప్ ప్రకటిస్తామని నారా లోకేష్ ప్రకటించారు. ఇది బాగానే ఉంది. ఇదే సమయంలో విలేకర్లు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ యువగళం పాదయాత్ర సమయంలో కొందరు టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జులకు, ఇతర టీడీపీ నాయకులకు అభినందిస్తూ యువగళం పాదయాత్ర సభల్లో నారా లోకేష్ కొందరు నేతలు చేతులెత్తి కార్యకర్తలకు అభివాదం చేసిన విషయం తెలిసిందే. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ల చేతిని నారా లోకేష్ పైకెత్తి ప్రశంసించిన విషయం అప్పట్లో పత్రికల్లో ఫోటోలు వచ్చాయి. ఆయా నియోజకవర్గాలకు సంబంధించి వచ్చే ఎన్నికల్లో వారికే టికెట్లని అందరూ అనుకున్నారు. చేతులు పైకెత్తిన టీడీపీ ఇన్‌ఛార్జ్‌లకు టికెట్లు దక్కుతాయని, అభిమానులు, అనుచరులు సంతోష పడ్డారు. అయితే నారా లోకేష్ తాజా ప్రకటనతో అలాంటి నాయకులకు నిరాశ కలిగింది. ఇంకా టికెట్లు ఆశిస్తూ తమ చేతులు పైకెత్తని వారు, వారి అనుచరులు నారా లోకేష్ ప్రకటనతో తెగ సంతోష పడుతున్నారు. అనంతపురం జిల్లాలో యువగళం పాదయాత్ర పేరుతో నారా లోకేష్ పాదయాత్ర చేసినప్పుడు పలువురు టీడీపీ నాయకులు చేతులెత్తి నారా లోకేష్ ప్రోత్సహించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా కదిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కందికుంట వెంకట ప్రసాద్, పుట్టపర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ధర్మవరం టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్, ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, తాడిపత్రి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ జెసి అస్మిత్‌రెడ్డి లాంటి కొందరు నాయకులు చేతులెత్తి యువగళం పాదయాత్ర సభల్లో నారా లోకేష్ ప్రజలకు అభివాదం చేసిన విషయం తెలిసిందే. ఈ విధంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలోనూ, ఉమ్మడి అనంతపురంజిల్లాలోనూ, ఉమ్మడి కర్నూలు జిల్లాలోనూ కొందరు టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌ల చేతులు ఎత్తి నారా లోకేష్ కార్యకర్తలను ఉత్సాహ పరిచిన విషయం తెలిసిందే. ఇదే సమయంలో పెనుకొండ టీడీపీ ఇన్‌ఛార్జ్ బికె పార్థసారథి లాంటి కొందరు నాయకులు చేతులను యువగళం పాదయాత్ర సభల్లో నారాలోకేష్ ఎత్తక పోవడం చర్చనీయాంశంగా మారింది. పెనుకొండలో టీడీపీ టికెట్టు కోసం బికె.పార్థసారథితోపాటు సవితమ్మ ప్రయత్నిస్తున్నందునే అక్కడ నారా లోకేష్ ఎవరి చేతులు ఎత్తలేదని అప్పట్లో ప్రచారసాగింది. అయితే కొన్ని నియోజకవర్గాల్లో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌తోపాటు మరికొందరు టికెట్టు ఆశిస్తున్నప్పటికీ కొందరి నేతల చేతులను నారా లోకేష్ ఎత్తడం ద్వారా వారికే టికెట్టు దక్కుతుందని టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆశించారు. అయితే తాజాగా నారా లోకేష్ ప్రకటనతో ఆ ప్రచారానికి ఫుల్‌స్టాప్ పడినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా నారాలోకేష్ పర్యటన అనంతపురం జిల్లాలో పూర్తి అయిన తర్వాత కొందరు టీడీపీ ముఖ్య నాయకులు టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడుకి ఫిర్యాదు చేయడం వల్లే టిడిపి అధి నేత చంద్రబాబునాయుడు ఆగ్రహానికి గురై యువగళం పాదయాత్ర సభల్లో ఎవరి చేతులు ఎత్త వద్దని, ఎవరికి టికెట్టు ఖరారు చేయవద్దని చివరల్లో అన్ని



ఆలోచించి పార్టీ కోసం కష్టపడిన వారికి, గెలుపు గుర్రాలకు టికెట్లు ఇస్తామని టిడిపి అధినేత చెప్పడం వల్లే నారా లోకేష్ ఈ ప్రకటన చేశారని ప్రచారం సాగుతోంది.

# సంక్షేమానికి పెద్దపీట: మంత్రి ఆదిమూలపు సురేష్

**యర్రగొండపాలెం,మే28,ప్రభాతవార్త:** రాష్ట్రప్రజలకు సంక్షేమ ప్రభుత్వం అందివ్వాలని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రధాన ధ్యేయంగా పెట్టుకున్నారని,ఆ దిశగా అడుగులు వేస్తున్నారని రాష్ట్రపురపాలక,పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు.ఆదివారం యర్రగొండపాలెం మండలంలోని గంజివారిపల్లి పంచాయతీ లోని అల్లిపాలెం చెంచు గూడెంలో చెంచులకు ఇళ్ళపట్టాల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రతి గడపకు వెళ్లి 4 సంవత్సరాలుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి వ్యక్తిగతంగా తమ కుటుంబానికి చేకూరిన లబ్ధిగురించి ఆయన వివరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తుండంతో టీడీపీ అధినేత నారాచంద్రబాబునాయుడు,ఆయన తనయుడు లోకేష్‌లతోపాటు జనసేనాని అని చెప్పుకుంటున్న బాబు దత్తపుత్రుడు పవన్‌కల్యాణ్ రాష్ట్రంపై పడ్డారని జగనన్నపై అనవసరపు ఆరోపణలు చేసుకుంటూ తిరుగుతున్నారని,వీరికి తోడుగా కొన్ని పత్రికలు, మీడియా ప్రభుత్వంపై అబద్ధపు రాతలు రాసుకుంటూ ప్రచారం చేస్తున్నాయని ఆయన అన్నారు.రాష్ట్రం కొత్తగా ఏర్పడిన తరుణంలో 2014లో వచ్చిన ఎన్నికల్లో ఎన్నో వాగ్దానాలు చేసి ప్రజలను నమ్మించారని, అధికారంలోకి వచ్చిన తరువాత తెలుగుదేశంపార్టీ నాయకులు తాము చేసిన వాగ్దానాలను విస్మరించి రాష్ట్రాన్ని దోచుకున్నారని ఆయన విమర్శించారు..అందుకే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించారని ఆయన అన్నారు.రాష్ట్రంలో సుదూర పాదయాత్ర చేసిన జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు చేసిన వాగ్దానాలు అయన అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోనే 90శాతం అమలు చేశారని ఆయన అన్నారు. చెంచుల అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం ఎల్లప్పుడు కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఇళ్ల స్థలాల పంపిణీ కారక్రమంలో మాట్లాడుతున్న మంత్రి సురేష్

# ప్రయోగం నేడే

ఈ రాకెట్ ద్వారా భారతీయ నావిగేషన్ ఉపగ్రహం ఎన్‌వీఎస్ 01ని అంతరిక్షంలోకి జియో సింక్రనస్ ట్రాన్స్ ఫర్ ఆర్బిట్‌లో ప్రవేశపెట్టాల్సి ఉంది. 2021 ఆగస్టు 12న జీఎస్ఎల్‌వి ఎఫ్10 రాకెట్ వైఫల్యం చెందింది. అనంతరం ఇస్రో శాస్త్రవేత్తలు వివిధ రకాల రాకెట్లను తయారు చేసి శ్రీహరికోట నుంచి విజయవంతంగా ప్రయోగించారు. అయితే జియో సింక్రనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్‌ను మాత్రం 22 మాసాల అనంతరం ప్రయోగిస్తుండటం విశేషం. ఇస్రో శాస్త్రవేత్తలకు మొదటి నుంచి జీఎస్ఎల్‌వి తరహా రాకెట్లు కొంత ఇబ్బంది పెడుతూనే ఉన్నాయి. 2001లో మొదలైన ఈ సిరీస్ గత 22 ఏళ్లుగా కేవలం 15 రాకెట్లను మాత్రమే తయారు చేశారంటే ఇవి ఎంత క్లిష్టమైనవో ఊహించుకోవచ్చు. దీనికితోడు గత ప్రయోగం సక్సెస్ కాకపోవడంతో శాస్త్రవేత్తలు పూర్తి దృష్టిని కేంద్రీకరించారు. ప్రత్యేకించి మూడవ దశ అయిన క్రయో ఇంజన్‌ను అత్యంత భద్రంగా తయారు చేశారు. అతి శీతల ఇంధనం కలిగిన ఈ దశ పలుమార్లు శాస్త్రవేత్తలకు తలనొప్పి తెచ్చిపెట్టింది. మూడు దశల నిర్మాణం కలిగిన జీఎస్ఎల్‌వి ఎఫ్12 రాకెట్‌లో మొదటి దశతో పాటు దాన్ని అంటిపెట్టుకున్న నాలుగు స్ట్రాపాన్లు ఘన ఇంధనంతో నిర్మితమయ్యాయి. రెండవ దశలో ద్రవ ఇంధనం కూరుస్తున్నారు.

**నిర్ణీత సమయానికి మొదలైన కౌంట్‌డౌన్**

శ్రీహరికోటలో ఆదివారం ఉదయం సరిగ్గా 7.12 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభించినట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. 27 గంటల 30 నిమిషాల కౌంట్‌డౌన్ అనంతరం రాకెట్ అంతరిక్ష ప్రయాణం చేయనుంది. ఈ కౌంట్‌డౌన్‌లో రాకెట్‌లోని రెండవ దశలో ద్రవ ఇంధనం నింపడంతో పాటు అన్ని సాంకేతిక వ్యవస్థలను సరిచూసుకుంటున్నారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్‌తో పాటు దేశంలోని ఇతర ఇస్రో కేంద్రాల డైరెక్టర్లు, సీనియర్ శాస్త్రవేత్తలు షార్‌లోనే ఉన్నారు.

**నావిగేషన్ ఉపగ్రహం ఎంతో అవసరం**

మన దేశానికి స్వదేశీ నావిగేషన్ సేవలు అత్యంత అవసరంగా ఉన్నాయి. అంతరిక్షంలోకి నావిక్ ఉపగ్రహాల శ్రేణిని ఉపయోగించి వాటి ద్వారా భూ, జల మార్గాలలో వాహనాలు మార్గం చూసుకునే సౌకర్యం ఈ ఉపగ్రహాలకు ఉంది. మనం నిత్యం చెప్పుకునే జీపీఎస్, గూగుల్ వంటి సేవలే ఈ స్వదేశీ నావిగేషన్ సేవలు. మన దేశంతో పాటు చుట్టూ విస్తరించిన ఎటు చూసినా మరో 1500 కిలోమీటర్ల దూరం ఈ నావిక్ పసిగడుతుంది. అందుచేతనే శత్రువుల నుంచి రక్షణకుకూడా నావిక్ ఉపగ్రహాలు ఉపయోగపడతాయని స్పష్టమవుతోంది. పైగా ఈసారి ప్రయోగిస్తున్న 2232 కిలోల బరువు ఉన్న ఎన్‌వీఎస్ 01 ఉపగ్రహంలో అత్యాధునిక సాంకేతిక వ్యవస్థలను అమర్చినందున భూమిమీద వాతావరణం, సముద్రంలోని మత్స్యసంపద ఉనికి వంటివి కూడా పసిగట్టడానికి అవకాశం ఉంటుంది.

**రాకెట్ ప్రయోగం తర్వాత ఏమి జరుగుతుంది?**

సోమవారం ఉదయం 10.42 గంటలకు శ్రీహరికోటలోని సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి అంతరిక్షంలోకి జీఎస్ఎల్‌వి ఎఫ్12 రాకెట్ దూసుకెళ్లిన తర్వాత భూకేంద్రాల నుంచి శాస్త్రవేత్తలు అత్యంత సమర్థంగా వ్యవహరించాల్సి ఉంది. ఈ రాకెట్ ప్రయోగ సమయాన 51.7 మీటర్ల పొడవు, 420 టన్నుల బరువు కలిగి ఉంటుంది. మొదట నాలుగు స్ట్రాపాన్లు అంటుకుంటాయి. ఎల్ పార్టీలుగా పిలిచే ఈ స్ట్రాపాన్లు ఒక్కొక్కటి 40 టన్నుల ఘన ఇంధనంతో నింపి ఉన్నారు. వీటికి మధ్యలో ఉన్న ఎస్ 139 మొదటి దశలో ఏకంగా 139 టన్నుల ఘన ఇంధనాన్ని కూర్చి ఉన్నారు. అనంతరం కీలకమైన అతి శీతల ఇంధనం కలిగిన క్రయో దశ మొదలవుతుంది. ఈ దశ ప్రయాణం అత్యంత వేగంగా ఎక్కువ సమయం నడుస్తుంది. రాకెట్ ప్రయోగం తర్వాత 1120 సెకన్ల వ్యవధిలో భూమికి 170 కిలోమీటర్ల దగ్గర దూరం, 36,528 కిలోమీటర్ల ఎక్కువ దూరంలో ఉపగ్రహాన్ని రాకెట్ విడిచిపెడుతుంది. అది క్షేమంగా కక్ష్యలో చేరినట్లు భూకేంద్రాల నుంచి శాస్త్రవేత్తలు గుర్తిస్తారు. ఆ వెంటనే బెంగళూరు సమీపంలోని హాసన్‌తో పాటు మరి కొన్ని ఇస్రో కేంద్రాలు ఈ ఉపగ్రహాన్ని నియంత్రిస్తాయి. దేశానికి 12 సంవత్సరాల పాటు అంతరిక్షం నుంచి ఎన్‌వీఎస్ 01 నావిగేషన్ సేవలను అందిస్తుంది. ఇప్పటికే మనం ప్రయోగించిన కొన్ని నావిగేషన్ ఉపగ్రహాలు కాలంతీరిన కారణంగా వాటి స్థానంలో ప్రతి ఆరు నెలలకు ఒక నావిగేషన్ ఉపగ్రహాన్ని ప్రయోగించి భర్తీ చేయాలని ఇస్రో లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రయోగం విజయవంతం కావాలని దేశ ప్రజలు, ముఖ్యంగా వాహనదారులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



హాజ్ యాత్రకు వెళ్తున్న 13 మంది ముస్లింలతో ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను

# ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

## ప్రభుత్వ విప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, మే 28, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎన్నిరకాల ఆటుపోట్లు ఎదురైనా వాటిని ఎదురొడ్డుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్న ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను కోరారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తన నివాసంలో ఆదివారం కలుసుకున్న ఇంటింటికి రేషన్ సరులకు అందజేస్తున్న 64 వాహనాల సిబ్బంది సిఎం జగన్మోహనరెడ్డి, ప్రభుత్వవిప్ ఉదయభానులకు కృతజ్ఞతలు తెలిపారు. వారితో ముచ్చటించిన అనంతరం ఉదయభాను విలేకరులతో మాట్లాడుతూ ఐరిష్ విధానం ద్వారా రేషన్ బియ్యం పంపిణీ జరుగుతుందని, నియోజకవర్గంలో 64 వాహనాల ద్వారా లబ్ధిదారులకు రేషన్ పంపిణీ కొనసాగుతుందని అన్నారు. వేలిముద్రలు పడక ఇబ్బందులు పడుతున్న వారికోసం ఐరిష్ విధానాన్ని కూడా అమలుచేస్తున్నామని, అందుకు అవసరమైన ఐరిష్ పరికరాలను కూడా సిబ్బందికి అందజేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆర్టీఓ రవీంద్రబాబు, కెడిసిసి ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, ఎంఆర్ఓ నాగరాజు, పిడిఎస్ డిటి మానస తదితరులు పాల్గొన్నారు. అలాగే హజ్ యాత్రకు వెళ్తున్న ముస్లిం సోదరులకు అదనపు భారం పడకుండా ఒక్కొక్కరికి రూ.80వేల సహాయాన్ని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అందిస్తున్నారన్నారు. మొత్తంగా రూ.14.15 కోట్లు నిధులు విడుదలచేసి ముస్లిం పక్షపాతిగా సిఎం నిలిచారన్నారు. హజ్ యాత్రకు హైదరాబాద్, బెంగ్లూర్ వెళ్ళాల్సిన పనిలేకుండా గన్నవరం విమానాశ్రమం నుండి మక్కా వెళ్ళేందుకు కేంద్రప్రభుత్వంతో అనేక సార్లు చర్చలు జరిపి ఇక్కడి నుండి ప్రయాణాలకు శ్రీకారం చుట్టారన్నారు. నెహ్రూచౌక్ జామియా మసీదు కమిటి ఆధ్వర్యంలో దాదాపు 210 మంది ముస్లిం విద్యార్థులకు ఉచితంగా ఉర్దూ సమ్మర్ క్లాసులు నిర్వహించగా ఉత్తమ ప్రతిభ కనపర్చిన రిహాన్, సాహిద్, సాజితా, సన, రుక్షాలను అభినందించి వారికి ఉదయభాను జ్ఞాపికలను బహూకరించారు.

# కృష్ణపై మూడు ఆనకట్టలు

దిగువన బ్యారేజీలను నిర్మించడం వల్ల పులిచింతల నుంచి హంసలదీవి వరకు నదిలో నీరు నిల్వ ఉంటుందని.. ఇది జలరవాణాకు ఊతమిస్తుందన్నారు. పారిశ్రామీకరణ దిశలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు వీలుగా ప్రభుత్వం ప్రైవేటు భాగస్వామ్యాన్ని అధికంగా తీసుకుంటుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ వెల్లడించారు.రాష్ట్రంలో పరిశ్రమల పరంగా ముందుకు వచ్చే సంస్థలకు ప్రభుత్వం అనేక రాయితీలను అందిస్తోందన్నారు.రాష్ట్రంలో ఉన్న మౌలిక వసతులు,కీలకంగా రవాణా వ్యవస్థపట్ల ఆకర్షతీతమై అనేక విదేశీ సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నట్లు సీఎం జగన్ చెప్పారు.ఆయా పరిశ్రమలో ఉద్యోగ అవకాశాల్లో 75శాతం స్థానికులకే కల్పించే దిశలో చర్యలు తీసుకుంటున్నామన్నారు.విశాలమైప కోస్టల్ తీరం ఉన్న మన రాష్ట్రంలో జలరవాణా వ్యవస్థతో పాటు రోడ్డు రవాణా వ్యవస్థతను,విమానరంగాన్ని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకుకొత్తగా పలు మెగా ప్రాజెక్టులకు సంబంధించిన ప్రతిపాదనలన సీఎం జగన్ ఇప్పటికే ఆమోదించారు.పరి శ్రమల స్థాపనకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో ప్రాధాన్యతను ఇస్తోంది,ఇందులో భాగంగా చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తి మండలం ఇనగలూరులో ఇంటలిజెంట్ సెజ్ లిమిటెడ్ (ఫుట్‌వేర్ మ్యానుఫ్యాక్చరింగ్) రెండు దశల్లో రూ.700 కోట్ల పెట్టుబడికి సిద్ధమైన ఆ కంపెనీ ద్వారా 10వేల మందికి ఉపాధి లభించనుంది.రాష్ట్రంలో మెగా ప్రాజెక్టులపై రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపిబి) ప్రతిపాదనలు చేసిందన్నారు..విశాఖ జిల్లా అచ్యుతాపురం సెజ్‌లె ఎటిసి ఎపి ప్రైవేట్ లిమిటెడ్ (ఆఫ్-హైవే టైర్స్) మొత్తం ర.980 కోట్లు పెట్టుబడి పెట్టనున్న ఆ సంస్థ ద్వారా మొత్తం 2వేల మందికి ఉపాధి అవకాశాలు ఏర్పడుతుందన్నారు..రాయలసీమ ప్రాం తంలో నిర్మించతలపెట్టిన ప్రాజెక్టులన్ని నిర్దిష్ట వ్యవధిలో పూర్తి చేస్తామన్నారు. ఇందులో భాగంగానే పేరూరు డ్యాంకు కృష్ణా జలాలను అందించామన్నారు. జీడిపల్లి రిజర్వాయర్ నుంచి నేరుగా పేరూరు డ్యాంకు నీరు మళ్లించేలా రూ.264.54 కోట్లతో 53.45 కిలోమీటర్ల మేర కాలువ పనులు చేపట్టినట్లు తెలిపారు.పేరూరు డ్యాం దిగువన ఉన్న 10వేలఎకరాల ఆయకట్టు సాగులోకి వస్తుందన్నారు. డ్యాంకు సమీపం లో ఉన్న రామగిరి, కనగానపల్లి, చెన్నే కొత్తపల్లి మండలాల్లో భూగర్భ జలాలు పెరిగి పరోక్షంగా మరో 25వేల ఎకరాలు సాగులోకి రానున్నాయన్నారు.. 'హంద్రీనీవా' నుంచి ప్రత్యేక కాలువ ద్వారా పేరూరు డ్యాంకు నీరు తరలించే మార్గంలోనే మరో నాలుగుసాగునీటి రిజర్వాయర్ల నిర్మాణానికి చేసిన ప్రతిపాదనలకు ఆమోదం తెలిపి నట్లు వివరించారు. ఈ పథకం కెపాసిటీ కుడా పెంచి అదనంగా మరో రెండు రిజర్వాయర్లు అదనంగా ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.దీనివలన అదనంగా మరో3.3టీఎంసీల కెపాసిటీని యాడ్ అవుతుందనా న్నరు. ఈ ప్రాజెక్టుకు రూ.830కోట్లుతోనే నిర్మిస్తున్నామన్నారు. హంద్రీనీవా జీడిపలి జలాశయం నుంచి ఎత్తిపోతల పథకం ద్వారా 5.40 టీఎంసీల సామర్థ్యంతో ఎగువపెన్నా జలశయానికి సంబంధించిన ప్రధాన కాల్వ,ముట్టాల, తోపుదుర్తి,దేవరకొండ,సోమరాండ్లపల్లి జల శయాలు నిర్మించడం జరుగుతుందన్నారు. తద్వారా 75వేల ఎకరాలకు సాగునీటితో పాటుగా,పలు ప్రాంతాలకు మంచినీరు అందుతుందనా న్నరు.రూ.803.96కోట్లు వ్యయంతో పనులు చేపట్టే విధంగా గత ప్రభుత్వం హయంలో 2018 జనవరి24న జీవో జారీ చేసినా పనులు కాలేదన్నారు.మన ప్రభుత్వం అదే సొమ్ముతోనే అదనంగా రెండు రిజర్వాయర్లు పెంచి అదనంగా నిల్వ సామర్థ్యం పెంచుతున్నామన్నారు.ఈ పథకం ద్వారా 90రోజుల్లో అయిదు జలశయాలల్లో 7.216 టీఎంసీల నీరు నింపి బెలుగప్ప,కూడేరు, ఆత్మకూరు, కంబదూరు, కనగాన పల్లి,చెన్నే కొత్తపల్లి,రాప్తాడు, రామగిరి మండలాల్లో 75వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారు ప్రాజెక్టు కోసం 5,171 ఎకరాల భూమి సేకరించాల్సి వుందన్నారు. ప్రాజెక్టు పనుల్లో భాగంగా జీడిపల్లి జలాశయం నుంచి పెన్నా జలాశయం వరకు 53.45కిలోమీటర్లు ప్రధాన కాలువ,అందులో భాగంగా నాలుగు ఎత్తిపోతల పథకాలు 110 కాం క్రీట్ కట్టడాల నిర్మాణం జరుగుతుందన్నారు.కొత్తపల్లి,ఆత్మకూరు,బాలవెంకటాపురం,మద్దల చెరువు వద్ద నాలుగు ఎత్తిపోతల పథకాలు రాబోతున్నాయన్నారు, ప్రస్తుతం ఉన్న 181 టీఎంసీ ఎగువ పెన్నా జలాశయానికి అదనంగా ముట్టాల జలాశయాన్ని 2.024 టీఎంసీలు,తోపుదుర్తి జలాశయాన్ని 0.992 టీఎంసీలు, దేవరకొండ జలశయాన్ని 0.89 టీఎంసీలు, సోమరవాండ్లపల్లి జలాశయాన్ని 1.50 టీఎంసీల సామర్థ్యంతో నిర్మిస్తున్నారన్నారు. ఎగువ పెన్నా జలశయం ద్వారా 10వేల ఎకరాలు,ముట్టాల జలశయం ద్వార 18,700ఎకరాలు,తోపుదుర్తి జలాశయం ద్వారా 18వేల ఎకరాలు, దేవరకొండ జలశయం ద్వారా 19,500 ఎకరాలకు ప్రయోజనం లభిస్తుందన్నారు. సోమరివాండ్లపల్లిజలశయం ద్వారా 8,800 ఎకరాలకు ప్రయోజనం కలుగుతుందన్నారు.కృష్ణాడెల్టాకు అదనపు సాగునీరు అందించేందుకు వీలుగా ఆయకట్టు పరిధిలోని 13.08 లక్షల ఎకరాలకు తగినరీతిలో నీరందించేందుకు చర్యలు చేపట్టినట్లు ముఖ్యమంత్రి జగన్‌స్పష్టం చేసారు.మొదట రెండు ఆనకట్టులు నిర్మించాలని భావించినా డెల్టా అవసరాలరీత్యా మరో ఆనకట్ట నిర్మాణానికి ప్రభుత్వం సిద్ధమైం దన్నారు. అందుకు వీలుగా మూడు ఆనకట్టలకు సంబంధించిన ప్రణాళికను రూపొం దించినట్లు సీఎం జగన్ తెలిపారు. కృష్ణానదిపై ప్రకాశం బ్యారేజిపై ఎగువన ఒకటి, దిగువన రెండు బ్యారేజీలను నిర్మించాలని నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. కృష్ణాడెల్టాలో సకాలంలో ఖరీఫ్ పంటల సాగుకు నీరందించేందుకు దివంగత సిఎం వైఎస్సార్ 45.77టిఎంసిల సామర్థ్యంతో పులిచింతల ప్రాజెక్టును నిర్మించిన సంగతిని గుర్తుపెట్టుకోవాలన్నారు.డెల్టాకు మరింత సమర్థంగా నీరందించేందుకు ప్రకాశం బ్యారేజ్‌కి ఎగువన.పులిచింతలకు దిగువన పదిటిఎంసిల సామర్థ్యంతో మరో బ్యారేజీ నిర్మించాలని నిర్ణయించినట్లు సిఎం చెప్పారు. ప్రకాశం బ్యారేజ్ నుంచి ఈ ఏడాది ఇప్పటి వరకు 1,235.27 టిఎంసిల కృష్ణాజలాలు సముద్రంలో కలిశాయి.

## మొండి రుణాల నిర్వహణలో అత్యుత్తమ బ్యాంక్‌గా బిఓఎం

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** మొండి రుణాల నిర్వహణలో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (బీఓఎం) అత్యుత్తమ బ్యాంకుగా నిలిచింది. ఈ ఏడాది మార్చి నెలతో ముగిసిన 2022-23 ఆర్థిక సంవత్సరంలో నికర నిరర్థక ఆస్తులు (ఎన్‌పీఏ) 0.25 శాతానికి తగ్గించడంలో ఇది సాధ్యపడింది.వార్షిక బ్యాంకు డేటా ప్రకారం, ప్రభుత్వ రంగ బ్యాంకులు మాత్రమే కాకుండా 3 లక్షల కోట్ల రూపాయల కంటే ఎక్కువ వ్యాపారం కలిగి ఉన్న అన్నిబ్యాంకుల కంటే ఇది తక్కువ కావడం గమనార్హం. ప్రభుత్వరంగ సంస్థల బ్యాంకుల్లో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర తర్వాత దేశీయ ప్రభుత్వ రంగ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నికర నిరర్థక ఆస్తులు 0.67 శాతం, బ్యాంక్ ఆఫ్ బరోడా 0.89శాతంతో ఉన్నాయి. రుణాల వృద్ధికి సంబంధించి వార్షిక ప్రాతిపదికన 29.49 శాతం వృద్ధితో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర అగ్రస్థానంలో ఉంది. ఆ తర్వాత ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ 21.28 శాతంతో రెండో స్థానంలోను, 21 శాతం పెరుగుదతో ఇండస్‌ఇండ్ బ్యాంక్ మూడో స్థానంలో ఉన్నాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 15.38 శాతం వృద్ధిని సాధించింది. ఇక మొండి రుణాలకు సంబంధించి ప్రైవేటు బ్యాంకుల విషయానికి వస్తే పూణెకు చెందిన హెచ్‌డిఎఫ్‌సీ బ్యాంక్ నికర నిరర్థక ఆస్తులు 0.27 శాంతో రెండో స్థానంలో, 0.37 శాతంతో కోటక్ మహీంద్రా బ్యాంక్ మూడవ స్థానంలో ఉన్నాయి.

# పదవులిచ్చారు..ఏదీ అధికారం?

### నామమాత్రంగా మారుతున్న ధర్మకర్తల మండళ్లు

### ట్రస్టుబోర్డు సమావేశం ఏర్పాటును అడ్డుకోవాలా?

### ఆలయాధికారుల తీరా! రాజకీయ వత్తిడా?

**శ్రీకాళహస్తి,మే 28 ప్రభాతవార్త:** ఆలయాల్లో అభివృద్ధి పనుల పర్యవేక్షణ,భక్తుల సదుపాయాల కల్పన,అభివృద్ధి కార్యక్రమాల ప్రతిపాదన,సుదర్శనం, సత్వర దర్శనం, కీలక నిర్ణయాల కోసం ప్రభుత్వం నామినేట్ చేసే ధర్మకర్తల మండళ్ళకు అధికారాలు కేవలం గంగడోలుగా మారింది. ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నియమించిన ధర్మకర్తల మండళ్ళకు అధికారపీఠ మిచ్చి అధికారాలు ఆయా ప్రాంతాల్లోని పాలకులు తమ చెప్పు చేతుల్లో పెట్టుకున్నారనే విమర్శలు బాహాటంగా ఉన్నాయి.

శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ ధార్మికత భావాలు కల్గిన వ్యక్తి. అభివృద్ధికి దిశ దెశ ఉన్న నాయకుడు అయితే ఆయన కూడా ధర్మకర్తల మండలి సర్వసభ్య సమావేశానికి నెలన్నర రోజుల క్రితం రాతమూలకంగా ఉత్తరం ఇస్తే పట్టించుకోని అధికారుల తీరు గమనిస్తే ధర్మకర్తల మండళ్ళ పాలన ఇంతేనా? అని ముక్కునవేలేసుకుంటున్నారు. మొదట్లో ధర్మకర్తల మండలి సభ్యులు హాజరయ్యేవారు.కానీ ఇటీవల కాలంలో సభ్యులు కూడా ఆలయంలో కనబడటం లేదు.కేవలం ఒకరిద్దరు సభ్యులుమాత్రమే విఐపిలు వచ్చే సమయంలో కనబడుతున్నారు.

**మూడేళ్ళ తరువాత పాలకమండలి:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వైకాపా ప్రభుత్వం వచ్చిన మూడేళ్ళకు ధర్మకర్తల మండలి ని నియమించింది. మొదట ప్రభుత్వం ఏ కారణాల చేతనో స్థానికేతరులకు అవకాశం కల్పించింది. దాంతో వివాదం చోటు చేసుకుంది.దాంతో స్థానిక శాసనసభ్యుడు బియ్యపుమధుసూధనరెడ్డి స్థానికులకు అవకాశం కల్పించాలనే లక్ష్యంతో వివిధ సమీకరణలు,సమీక్షలు జరిపి ఓ ప్రధాన సామాజిక వర్గానికి అవకాశం కల్పించారు.2022 మార్చి 1 శివరాత్రి నాడు నిరాడంబరంగా ప్రమాణ స్వీకారం చేసారు. అంజూరు తారక శ్రీనివాసులును ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా ఎంపిక చేసి ప్రమాణం చేయించారు.

**పీఠం సరే అధికారాలేక్కడ?:** శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా శ్రీనివాసులు పీఠంపై కూర్చొన్నారు.చక్కటి చాంబర్‌ను ఏర్పాటు చేసుకున్నారు.ఆయన బాధ్యతలు చేపట్టిన తరువాత పురాతన ఆలయాల జీర్ణోద్ధారణకు నిర్ణయం తీసుకున్నారు.పలు ఆలయాలకు కుంభాభిషేకాలు జరిపించారు.అంతేకాక సేవలకు సంబంధించి అతిథులకు నచ్చజెప్పి విరాళాల సేకరణలో విజయం సాధించారని చెప్పవచ్చు.అయితే గత కొంత కాలంగా బోర్డు సమావేశాల నిర్వహణలో నిరాశ నిస్పృహలు చోటు చేసుకున్నాయి. మొదటి సంవత్సరం అతి కష్టం మీద మహాశివరాత్రి సమీక్షా సమావేశాలు నిర్వహించాల్సి వచ్చింది. మరో సమీక్షకు అధికారులు, ప్రజాప్రతినిధితో నిర్వహించారు.సాధారణంగా శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలిని నియమించిన తరువాత రెండు నెలలకొక మారు సమావేశాలు నిర్వహించుకునే వారు. కానీ ఆ సంప్రదాయం ఈ బోర్డుకు దక్కలేదని చెప్పవచ్చు. ప్రభుత్వం జిఓ ఇచ్చిన బోర్డు ఆదేశాలను అమలు చేయటానికి ఎందుకో అధికారులు సాహసించటం లేదు. దాంతో నిత్యం ఆలయంలో దళారులు,దందా,అవినీతి చోటు చేసుకుందనే విమర్శలు చోటు చేసుకున్నాయి.అంతేకాక బోర్డుకు తెలియకుండానే 15రోజుల కొక మారు నెలకొక మారు అంతర్గత బదిలీలు జరుగుతుంటే పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.ఇంతకూ ఈ బోర్డుకు స్వయం పతిపత్తి ఉందా? లేదా ఏదైనా అదృశ్యశక్తి అధికారులను నడిపిస్తుందా? అనే చర్చ పట్టణంలో చోటు చేసుకుంది.

**ఏప్రిల్ 15న రాతమూలకంగా ఇచ్చినా . . :**

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల తరువాత చివరి రోజు ధూర్జటి కళాప్రాం గణంలో అభినందన సభ తప్ప ఆలయ పరిపాలనకు సంబం ధించికానీ ప్రసన్నవరదరాజస్వామి ఆలయ జీర్ణోద్ధారణకు సంబంధించి సమావేశం కానీ, శ్రీరామనవమి నిర్వహణపై అధికారులతో సమీక్షలు జరగకపోవటం గమనించదగ్గ విషయం.ఈ నేపథ్యంలో 'ధర్మకర్తల మండలి సర్వసభ్యస మావేశం' నిర్వహించమని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఏప్రిల్ 15న ఇఓకు రాతమూ లకంగా విన్నవించారు. 30అంశాలను కూడా పొందుపర చారు. కానీ ఏ కారణాల చేతనో ఇఓ సమావేశం ఏర్పాటు చేయటం లేదు.ఇందులో ఆంతర్యమేమిటి? అనేది పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. గతంలో తీసుకున్న కొన్ని ప్రతిష్టాత్మక నిర్ణయాలు ఇంకా అమలు కాలేదు. ముఖ్యంగా జిల్లాలోని శివాలయాల అభివృద్ధికి ఏటా రూ.2కోట్లు కేటా యించి ప్రతి దేవాలయానికి రూ.5లక్షలతో అభివృద్ధి చేయాలన్న నిర్ణయం శేషప్రశ్నగా మారింది. అంతేకాక బంగారు నాగపడగలతో పూజల నిర్వహణ మరో శేష ప్రశ్న. ఇక గుడిమల్లాం దత్తత తీసుకోవటం ప్రస్తుత సమావేశంలో పొం దుపరచారు.అసలు ఇక బోర్డు సమావేశాలు జరుగుతాయా? లేదా? అనేది శేష ప్రశ్నగానే మిగులు తుందేమో?



శ్రీకాళహస్తీశ్వరాలయ పరిపాలనా భవనం దృశ్యం

# స్పీకర్ ఆసనం వద్ద రాజదండం

**న్యూఢిల్లీ, మే 28:** సెంట్రల్ విస్టాప్రాజెక్టులో భాగంగా సుమారు 20వేల కోట్ల వ్యయంతోనిర్మించిన నూతన పార్లమెంటుభవనాన్ని ప్రధాని నరేంద్ర మోడీ లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాలు ఆదివారం ఉదయం ప్రారంభించారు. ఉదయం ఏడు గంటలకు పాత పార్లమెంటు ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహం వద్ద పూజలతోప్రారంభోత్సవం మొదలయింది. 7.30 గంటలకు తొలుత గణపతి హోమ నిర్వహించారు. అనంతరం తమిళనాడు మఠాధీశులనుంచి స్వీకరించిన చరిత్రాత్మక రాజదండానికి సాష్టాంగ ప్రమాణంచేసారు. స్పీకర్ ఆసీనంతో కలిసి పార్లమెంటుభవనంలోకి ప్రవేశించిన నరేంద్రమోడీ లోక్‌సభలో సభాపతి ఆసనం పక్కనే ఆ రాజదండాన్ని ప్రతిష్ఠాపన చేసారు. భవన నిర్మాణంలో పాల్గొన్న కార్మికులు, సిబ్బందిని మోడీ ఘనంగా సత్కరించారు. వారికి శాలువలు కప్పి జ్ఞాపికలు అందజేశారు. ఆతర్వాత అక్కడ నిర్వహించిన సర్వ మత ప్రార్థనల్లోప్రధానిపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రులు,ముఖ్యమంత్రులుఎంపిలు పాల్గొన్నారు. మధ్యాహ్నం 12గంటల తర్వాత జాతీయ గీతం ఆలపించడంతో మరో కార్యక్రమం ఉంటుంది. పూజాకార్యక్రమాలు పూర్తయిన తర్వాత అందరూ లోక్‌సభ,రాజ్యసభ ఛాంబర్లను సందర్శించారు.

## ఈ మాయా'ఫెస్టో'లో ఎవరు పడతారు?

### ట్విట్టర్ వేదికగా ఎంపి విజయసాయి

**విశాఖపట్నం, మే 28, ప్రభాతవార్త:** ట్విట్టర్ వేదికగా రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తరతమ భేదాలు లేకుండా ఎన్నో రకాల సంక్షేమ పథకాలు అమలు చేశారు. భవిష్యత్‌లో మరిన్ని సంక్షేమ పథకాలతో ముందుకువెళ్లేందుకు కృతనిశ్చయంతో ఉన్నారు. ప్రజల ముందుకు నవరత్న పథకాలు, మేనిఫెస్టోతో వెళ్లడమే కాకుండా వాటిని తూచ తప్పకుండా అమలు చేసి ప్రజల మన్ననలు పొందారు. అమలు చేయమంటారేమోనని అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో మేనిఫెస్టోనే మాయం చేసిన వారు.. ఇప్పుడు అల్ ఫ్రీ హామీలతో మేనిఫెస్టో ప్రకటించారు. ఈ 'మాయా'ఫెస్టోలో ఎవరు పడతారు అని ట్విట్టర్ వేదికగా విజయసాయిరెడ్డి అన్నారు.

# డిఎంహెచ్ఒ పోస్టులను సీనియారిటీ ఆధారంగా కేటాయించాలి

### వైద్య, ఆరోగ్య సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

### మంత్రి హరీశ్‌రావుకు వైద్య, ఆరోగ్య సంఘాల జెఎసి

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన డీఎం హెచ్‌వో పోస్టులను సీనియారిటీ ఆధారంగా కేటాయించాలని పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్, వైద్య, ఆరోగ్య సంఘాల జెఎసి నేతలు వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావుకు విజ్ఞప్తి చేశాయి. తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ మరియు వైద్య, ఆరోగ్య సంఘాల ఐక్య వేదిక ప్రతినిధులు ఆదివారం మంత్రి హరీష్ రావును కలిసి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కోసం 38 డీఎంహెచ్‌వో పోస్టుల ఏర్పాటు, నూతనంగా 40 మండలాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల(పీహెచ్‌సీ)ను, యూపీహెచ్‌సీలను చేసినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని వైద్యులు, వైద్య సిబ్బందికి సంబంధించిన పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. సివిల్ సర్జన్ ప్రమోషన్స్ ఇస్తూ కొత్తగా ఏర్పాటు చేసిన డీఎంహెచ్‌వో పోస్టులను సీనియారిటీ ఆధారంగా కేటాయించాలని కోరారు. పబ్లిక్‌హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్‌లో పనిచేస్తున్న వైద్యులందరికీ సీఏఎస్ క్యాడర్‌తో పాటుగా డీసీఎస్, సీఏ క్యాడర్‌లకు కూడా మంజూరు చేయాలన్నారు. పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ కెరియర్ అడ్వాన్స్‌మెంట్ కొరకు టైమ్ అండ్ ప్రమోషన్లను కల్పించాలని కోరారు. పబ్లిక్‌హెల్త్ మేనేజ్‌మెంట్ క్యాడర్ను అమలు చేయాలని, డాక్టర్లకు మొబిలిటీ సపోర్ట్‌ను ఇవ్వాలన్నారు. పల్లె దవఖానాలో పనిచేస్తున్న ఎంబీబీఎస్ డాక్టర్లకు రూ. 52,000 వేతనం మంజూరు చేయాలన్నారు. కాంట్రాక్ట్‌లో పనిచేస్తున్న రెగ్యులర్ కాని వైద్య సిబ్బందికి రెగ్యులర్ రిక్రూట్‌మెంట్‌లో డాక్టర్ల నియామకాల తరహాలో ప్రాధాన్యతా నివ్వాలని మంత్రిని కోరారు. సెకండ్ ఏఎన్ఎంలకు పెండింగ్‌లో ఉన్న ఏడు నెలల ఏరియర్స్ బకాయిలను విడుదల చేయాలన్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్న వైద్య సిబ్బందికి రెగ్యులర్ ఎంప్లాయీస్ లాగా ఉద్యోగ భద్రత కల్పించాలని పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కత్తి జనార్ధన్ మంత్రికి విజ్ఞప్తి చేశారు.



# ఇది మోడీకి పట్టాభిషేకమా?

### ఏదో సింహాసనం అధిష్ఠిస్తున్నట్లు ఆసంబరమేమిటి?: రాహుల్ ఎద్దేవా

**న్యూఢిల్లీ, మే 28:** కొత్తపార్లమెంటు భవనం ప్రారంభోత్సవాన్ని ప్రధాని మోడీ తనకు పట్టాభిషేక మహోత్సవంగా భావిస్తున్నారని ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఎద్దేవాచేసారు. ప్రారంభోత్సవం కార్యక్రమాన్ని ఏదో సింహాసనం అధిష్ఠిస్తున్నంతగా మోడీ హడావిడి చేస్తున్నారని విమర్శించారు. పార్లమెంటుభవనం అంటేనే ప్రజల వాణి కేంద్రం అని అర్థమన్నారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమష్ తన తాజా ట్వీట్‌లో నియంతవైఖరిని సొంతంచేసుకున్న ప్రధానమంత్రి పార్లమెంటరీ వ్యవస్థ విధానాలనే ద్వేషించే నాయకుడు తానుమాత్రమే ఉండాలని భావిస్తున్నారని, రాజ్యాంగంలోనే అత్యున్నత స్థానంలో ఉన్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా ప్రారంభోత్సవాన్ని అడ్డుకుని తానే స్వయంగా ప్రారంభించాలనుకోవడం తన నియంతృత్వ వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు. ఇక రాహుల్‌తోపాటే అనేక మంది ప్రతిపక్ష పార్టీల నాయకులు కూడా మోడీ వైఖరిని దుయ్యబట్టారు. కొత్తపార్లమెంటు భవనం ప్రారంబోత్సవంపై మోడీ వైఖరిని విమర్శించారు. రాష్ట్రీయ జనతాదళ్ అధినేతలు మాట్లాడుతూ కొత్తపార్లమెంటుభశనం మొత్తం ఒక శవపేటికలా రూపొందించారని ఆరోపించారు. దీనిపై బిజెపి తీవ్రంగా ప్రతిఘటిస్తూ 2024లో ప్రజలు ఆపార్టీని పూర్తిగా శవపేటికలోనికే మార్చేసారని దుయ్యబట్టింది. ఈ ట్విట్టర్‌పోస్టుచేసిన వారిని దేశద్రోహంనేరం కింద అరెస్టుచేయాలని డిమాండ్‌చేసారు. సమాజ్‌వాదిపార్టీ నేత స్వామిప్రసాద్‌మౌర్య మాట్లాడుతూ కేవలం మతఛాందసవాదంతో ఉన్న బ్రాహ్మణ గురువులను మాత్రమే ఈ రాజదండం ప్రతిష్టాపనకు ఆహ్వానించారని దుయ్యబట్టారు. అధికార బదలీకింద ఈ రాజదండాన్ని చివరి గవర్నర్‌జనరల్ లార్డ్ మౌంట్ బాటన్ నాటిప్రధానికి ఇచ్చారన్న లిఖితపూర్వక సాక్ష్యం ఏదైనా ఉందా అని పట్టుబట్టారు. సిరాజగోపాలాచారి, జవహర్‌లాల్‌నెహ్రూ, సిరాజగోపాలాచారిలమధ్య జరిగిన అధికారబదలీ రాజదండం ఇవ్వడంద్వారానే జరిగిందనడానికి ఆధారాలు ఏమీలేవన్నారు.

# ఏం సాధించారని దశాబ్ది ఉత్సవాలు?

- కెసిఆర్ పాలనలో రాష్ట్రం శతాబ్ది కాలం వెనకబాటు
- కాళేశ్వరం ప్రాజెక్టుతో అదనంగా ఒక్క ఎకరానికైనా సాగునీరు ఇచ్చారా?
- రాష్ట్రంలో పుట్టబోయే ప్రతి బిడ్డపై రూ.1.25 లక్షల అప్పు భారం మోపినందుకా?: ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** నీళ్లు, నిధులు, నియామకాల కోసం సాగిన తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చడంలో సిఎం కెసిఆర్ పూర్తిగా విఫలమయ్యారని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి అన్నారు. జగిత్యాలలో ఆదివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ మిగులు బడ్జెట్‌గా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని అన్నారు.

తెలంగాణ ఏర్పాటు నాటికి రూ.50 వేల కోట్ల ఉన్న అప్పు నేడు రూ.5.50 లక్షల కోట్లకు చేర్చి, పుట్టబోయే ప్రతిబిడ్డపై రూ.1.25 లక్షల భారం మోపారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించామని ఆర్భాటంగా చెప్పుకోవడమే తప్పా ఎక్కడ సాగు నీటి సౌకర్యం కల్పించారో చెప్పాలన్నారు. కేవలం జలాశయాలు నింపడం మినహాయించి, ఎక్కడ కూడా డిస్ట్రిబ్యూటరీ చానళ్ల నిర్మాణం చేపట్ట లేదన్నారు. ఇప్పటికీ ఎస్ఆర్ఎస్పీ,శ్రీశైలం,నాగార్జున సాగర్, జురాల ప్రాజెక్టు, కృష్ణ, జలాలతో సాగు చేస్తున్నారు. విద్యుత్ వినియోగంతో అదనపుసాగు చేస్తున్నారు తప్పా కాళేశ్వరం ప్రాజెక్టుతో అదనంగా ఒక్క ఎకరం కూడా సాగు కావడం లేదన్నారు. రూ.40 వేల కోట్లతో మిషన్ భగీరథ చేపట్టారని,ఇప్పటికీ 50 శాతం ఇళ్లకు కూడా నీరు అందడం లేదని,ఎక్కడైనా మిషన్ భగీరథ నీరు అందినా తాగేందుకు వినియోగించలేని స్థితిలో ఉన్నాయన్నారు.

గతేడాది అసెంబ్లీ సాక్షిగా ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి ఒక్క ఉద్యోగమైనా భర్తీ చేశావా అని ప్రశ్నించారు. .2022-23 లో ప్రతి నియోజకవర్గంలో 3000 ఇళ్ల నిర్మాణం చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 4 లక్షల ఇళ్లు నిర్మిస్తామని చెప్పి బడ్జెట్‌లో రూ.12 వేల కోట్లు కేటాయించినా ఒక్క ఇళ్లు కూడా నిర్మించలేదన్నారు.

**నాలుగేళ్లుగా బిసి యాక్షన్ ప్లాన్ అమలు చేసింది శూన్యం**

రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీతో పాటు, స్వయం ఉపాధి కింద ప్రతి సంవత్సరం యాక్షన్ ప్లాన్ అమలు చేయాల్సి ఉండగా,నాలుగేళ్లుగా యాక్షన్ ప్లాన్ అమలు నిలిచిపోయింది. మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని హామీ ఇచ్చి,ఇప్పుడు నా చేతుల్లో లేదు.కేంద్రం చేతుల్లో ఉంది.కేంద్రం సహకరించడం లేదు అని చెప్పడం సిగ్గుచేటన్నారు.

**రాబోయే కాలంలో ఈ ప్రభుత్వాన్ని మార్చాలి**

తెలంగాణ రాష్ట్రం ఏ ఉద్యమ ఆకాంక్షలకు అనుగుణంగా ఏర్పాటైందో ఆ ఆకాంక్షలు నెరవేర్చే లౌకిక తత్వానికి కట్టుబడి ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ ఒక్కటేనని ఉద్ఘాటించారు. రాష్ట్రంలో ఉన్న ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయడంతో పాటు ఎస్సీ, ఎస్టీలకు జనాభా ప్రాతిపదికన కేటాయించిన నిధులు ఏ ఏడాది నిధులు ఆ ఏడాదే ఖర్చు చేసేలా,బలహీన వర్గాలు,మైనార్టీల యాక్షన్ ప్లాన్ రూపొందిస్తామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పక్షాన నిలుస్తారని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# ధర రాక ధాన్యాన్ని తగులబెడుతోన్న రైతన్న

### కెసిఆర్ సర్కార్ సిగ్గుతో తలదించుకోవాలి

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యానికి విలువ కరువై, చేతులారా ఆ ధాన్యాన్ని తగలబెట్టే స్థాయికి తెలంగాణ రైతును తీసుకుని వచ్చారంటూ కెసిఆర్ సర్కార్ సిగ్గుతో తలదించుకుని, ఉరివేసుకోవాలి కదా అంటూ వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. ఈమేరకు ఆమె ట్వీట్ చేశారు. మిల్లర్లు 10,12 కిలోల కోతలు పెట్టి దోపిడి చేస్తుంటే, ఈ దొంగ ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. వడ్లు కొనడం లేదని ఆవేదనతో రైతన్న గుండె చెరువై వడ్లు తగులబెడుతుంటే కనీసం కనికరం కూడా లేదన్నారు. నెల రోజులుగా అన్నదాతలు కొనుగోలు కేంద్రాల్లోనే ఉండి ప్రాణాలు పోతుంటే ఈ నియంత సర్కారుకు సోయి రావడం లేదన్నారు.

పక్క రాష్ట్రాల్లో మీటింగ్‌లు పెట్టి, కిసాన్ సర్కారు అని దిక్కుమాలిన ప్రచారం చేసుకునే కెసిఆర్ దొరకు, మన రాష్ట్రంలో రైతుల కోసం కనీసం సమీక్ష పెట్టే తీరిక కూడా లేదన్నారు. రైతులు రోడ్డెక్కినా, ఆత్మహత్యలు చేసుకుంటున్నా, కెసిఆర్‌కి దున్నపోతు మీద వానపడ్డటే యాసంగిలో 80లోల మెట్రిక్ టన్నులు కొంటామని టార్గెట్ పెట్టుకుంటే ఇప్పటి వరకు మీరు కొనుగోలు చేసింది 38.50లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే అన్నారు.మీ దిక్కులమాలిన పాలనలో రైతు రుణమాఫీ నుంచి పంట కొనుగోలు చేసే వరకు అన్ని మోసాలే అన్నారు.

**కెసిఆర్ ముఖ్యమంత్రి కాదు, తాలిబన్లకు అధ్యక్షుడు**

కెసిఆర్ ముఖ్యమంత్రి కాదు, తాలిబన్లకు అధ్యక్షుడు అని వైఎస్ షర్మిల అన్నారు. రాష్ట్రంలో నడుస్తున్నది ప్రజాస్వామ్యం కాదు, తాలిబన్ల పాలన అన్నారు. దొర అరాచకాలకు, ఆగడాలకు అంతే లేదన్నారు. ప్రశ్నిస్తే కేసులు, అరెస్టులు జైల్లో పెట్టి చావబాదడాలు అన్నారు.. పట్టపగలే నడి రోడ్డుపై హత్యలు, శాంతి భద్రతలు అదుపులో లేవన్నారు. రాష్ట్రంలో ప్రజలను బతకనివ్వరు, ప్రతిపక్షాలను ఉండనివ్వన్నారు. తెలంగాణలో ఎమర్జెన్సీ విధించాలని, రాష్ట్రపతి పాలన పెట్టాలన్నారు.

# బండి సంజయ్.. నోరు అదుపులో పెట్టుకో!

### చేతనైతే ఢిల్లీలో నిరుద్యోగ మార్చ్ చెయ్

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ(బీజేపీ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ తన నోరు అదుపులో పెట్టుకోవాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు హెచ్చరించారు. ఆయన నోటిని యాసిడ్‌తో కాకుండా నిప్పులతో కడిగినా బాగుపడదని అన్నారు. బీజేపీ వంటి పార్టీలు సమాజానికి పట్టిన చీడ అయితే దానికి పట్టిన పీడ బండి సంజయ్ అని ఎద్దేవా చేశారు.

రాజకీయ సంస్కారం లేకుండా సంజయ్ మాట్లాడుతున్నారని కూనంనేని విమర్శించారు. ఖమ్మం జిల్లాకు రాగానే పూనకం వచ్చినట్టు మాట్లాడటం తగదని హెచ్చరించారు. కమ్యూనిస్టు పార్టీలు ఓట్లు, సీట్ల కోసం ఏనాడు తహతహలాడదని స్పష్టం చేశారు. సీట్లకు కోసం బీజేపీ లాగా అడ్డమైన పనులకు పాల్పడమని స్పష్టం చేశారు. ఉద్యోగాల కోసం ఖమ్మంకు వచ్చి నిరుద్యోగ మార్చ్ చేయడం కాదని.. చేతనైతే ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని .. ఇవ్వకుండా విఫలమైనందుకు ఢిల్లీలోని ప్రధాని నరేంద్ర మోడీ నివాసం వద్ద నిరుద్యోగ మార్చ్ చేయాలని సూచించారు. తెలంగాణ ప్రజలు, ప్రత్యేకించి ఖమ్మం ప్రజలు బీజేపీకి అధికారమేమోగాని కనీస స్థానాలను కూడా గెలవనివ్వరని అన్నారు.

# సురవరం జీవితం స్ఫూర్తిదాయకం

### సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

### ప్రముఖ సాహితీవేత్త కసిరెడ్డి వెంకట్‌రెడ్డికి ప్రతాపరెడ్డి సాహిత్య పురస్కారం ప్రదానం



సురవరం ప్రతాపరెడ్డి సాహితీ పురస్కారంతో కసిరెడ్డి వెంకటరెడ్డిని సత్కరిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్, శివారెడ్డి, కృష్ణవర్ధన్‌రెడ్డి, పుష్పలత, చెన్నయ్య తదితరులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), మే 28, ప్రభాతవార్త :** తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి జీవిత చరిత్ర తరతరాలకు స్ఫూర్తిదాయకమని, నేటి సమాజానికి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఆయన అడుగుజాడల్లో పయనిస్తే మహోన్నత వ్యక్తులుగా మారడం ఖాయమని తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, క్రీడా, యువజన సర్వీసులశాఖల మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. జూన్ 2 నుండి 22వరకు వైభవోపేతంగా నిర్వహించనున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో సురవరం ప్రతాపరెడ్డి నాటకాన్ని ప్రదర్శిస్తామని, ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలను, ముఖ్యులను కూడా ఆహ్వానిస్తామని, ప్రతీఒక్కరూ విచ్చేసి ఆస్వాదించాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, సురవరం ప్రతాపరెడ్డి సాహిత్య వైజయంతి ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో తెలంగాణ వైతాళికుడు, గోల్కొండ పత్రిక సంపాదకుడు సురవరం ప్రతాపరెడ్డి 127వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. సురవరం ప్రతాపరెడ్డి సాహిత్య వైజయంతి ట్రస్ట్, తెలంగాణ సారస్వత పరిషత్తుల అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి సభాధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వపరంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్ హాజరవ్వగా విశిష్ట అతిథులుగా ట్రస్ట్, సారస్వత పరిషత్తుల ప్రధాన కార్యదర్శి డా. జె.చెన్నయ్య, కార్యదర్శి సురవరం పుష్పలతరెడ్డి, కోశాధికారి డా. సురవరం కృష్ణవర్ధన్‌రెడ్డి, ట్రస్టు సభ్యులు సురవరం విష్ణువర్ధన్‌రెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, కపిల్, చరిత్ర పరిశోధకుడు శివనాగిరెడ్డి తదితరులు పాల్గొని ప్రతాపరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి ప్రసంగించారు. ప్రతాపరెడ్డి రాజకీయాల్లో కొనసాగి ఉంటే సమాజంలో పెనుమార్పులు వచ్చేవని, గొప్ప సంస్కరణలు ప్రవేశపెట్టి ఉండేవారని శ్రీనివాస్‌గౌడ్ అభిప్రాయపడ్డారు. డా. బి.ఆర్.అంబేద్కర్, సురవరం ప్రతాపరెడ్డి, చాకలి ఐలమ్మ, పుచ్చలపల్లి సుందరయ్య, జ్యోతిబాపూలే వంటి మహనీయులను కొన్నివర్గాలకే పరిమితం చేయడం బాధాకరమని, వారు అందరి వారని స్పష్టం చేశారు. అనంతరం ప్రతీయేటా ట్రస్ట్ ఎంతో అందిస్తున్న ప్రతిష్టాత్మక సురవరం ప్రతాపరెడ్డి సాహిత్య వైజయంతి సాహిత్య పురస్కారాన్ని ఈ సంవత్సరం ప్రముఖ తెలుగు సాహితీవేత్త కసిరెడ్డి వెంకట్‌రెడ్డి మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తదితర అతిథుల చేతులమీదుగా ఘనంగా సన్మానించి బహూకరించారు. పురస్కారంతోపాటు జ్ఞాపిక, ప్రశంసాపత్రం, లక్షరూపాయల నగదు బహుమతిని అందజేశారు. సభకు జె.చెన్నయ్య స్వాగతం పలుకగా, ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసంలో సురవరం ప్రతాపరెడ్డి గొప్ప పండితుడని, ఆయన వ్రాసిన ఆంధ్రుల సాంఘీక చరిత్రకు మించిన గ్రంథం మరొకటి లేదని కొనియాడుతూ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాపరెడ్డి నామకరణం చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి శివారెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ఆరు గంటలు ఇంట్లోనే ఉండి రూ.10లక్షలతో ఉడాయించాడు

### వీడిన దోపిడీ గుట్టు

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త :** జూబ్లీహిల్స్ లోని ఈ నెల 11న చోటు చేసుకున్న దోపిడి కేసులో నిందితుడిని జూబ్లీహిల్స్ పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు.. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్-52లో నివసించే వ్యాపారి ఎస్ఎస్ఎన్ రాజు ఇంట్లోకి ఆగంతకుడు ప్రవేశించి గర్భిణి అయిన ఆయన కుమార్తె నవ్య మెడపై కత్తిపెట్టి నగదు దోచుకెళ్లిన సంగతి తెలిసిందే. అర్థరాత్రి దాటాక ఇంట్లోకి ప్రవేశించి ఆరు గంటలకుపైగా అక్కడే ఉండి మద్యం తాగి, నగదు తీసుకొని జారుకున్నాడు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు 15రోజులుగా నిందితుడి కోసం వెతుకు న్నారు. సీసీ ఫుటేజీని పరిశీలించడంతోపాటు వేలిముద్రలు సేకరించారు. వేలి ముద్రలు లభ్యం కాకపోవడంతో సాంకేతికత ఆధారంగా నిందితుడు సికిందరాబాద్ ప్రాంతానికి చెందిన మోతీరాం రాజేష్‌యాదవ్‌గా గుర్తించారు. శామీర్‌పేట సమీపం లోని ఒక రిసార్ట్‌లో స్నేహితులకు విందు ఇస్తున్న సమయంలో పోలీసులు పట్టుకు న్నట్లు సమాచారం. నిందితుడు రూ.2.50లక్షలతో రాయల్ ఎన్‌ఫీల్డ్ వాహనాన్ని కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. వాహనంతోపాటు కొంత నగదును స్వాధీనం చేస్తున్నట్లు సమాచారం.

**అప్పుల బాధ ఎక్కువై..**

రాజేష్‌యాదవ్‌కు అప్పులబాధ ఎక్కువ కావడంతో దొంగతనం చేసి తీర్చాలనుకున్నాడు. జూబ్లీహిల్స్‌లోని పలు ఇళ్లను పరిశీలించాడు. అన్నింటికి గోడలు ఎత్తుగా ఉండి కాపలాదారులు సైతం ఉండటాన్ని గుర్తించాడు. ఈ క్రమంలో ఎన్ఎస్ఎన్ రాజు ఇంటి గోడలు ఎత్తు తక్కువగా ఉండటంతో లక్ష్యంగా చేసుకున్నాడు. నిచ్చెన సాయంతో లోపలికి ప్రవేశించాడు. రాజు కుమార్తె మెడపై కత్తి పెట్టి నగదు కావాలంటూ డిమాండ్ చేశాడు. ఆభరణాలు ఇచ్చినా తిరస్కరించాడు. తొలుత పాతిక లక్షలు డిమాండ్ చేసి..చివరకు ఇంట్లో ఉన్న రూ.2లక్షలతోపాటు బయటి నుంచి అల్లుడు పంపించిన రూ.8లక్షలు కలిపి మొత్తం రూ.10లక్షలతో ఉడా యించాడు.

**ముందే ప్రణాళిక..**

చోరీ చేయడం తొలిసారి కావడంతో ముందుగా దానిపై అవగాహన పెంచుకు న్నాడు. తన సెల్‌ఫోన్ నుంచి ఫోన్‌చేస్తే తెలుస్తుందని.. నవ్య సెల్‌ఫోన్ నుంచి క్యాబ్ బుక్ చేసుకొని షాద్‌నగర్ వెళ్లాడు. అక్కడ షాపింగ్ చేస్తూ సీసీ కెమెరాల్లో చిక్కి.. తాను వేరే ప్రాంతానికి వెళ్లడానికి అవసరమైన సామాగ్రి కొనుగోలు చేసిన ట్లుగా పోలీసులకు పక్కదారి పట్టించే ప్రయత్నం చేశాడు. అక్కడి నుంచి మరో క్యాబ్‌లో రాంగోపాల్‌పేట్‌లోని తన నివాసానికి వెళ్లాడు. నిందితుడి కదలికల ఆధా రంగా వేరే రాష్ట్రానికి పారిపోయి ఉంటాడని భావించి అటువైపు దృష్టి సారిం చాడు. ఈ కేసులో దాదాపు 30 మంది పోలీసు అధికారులు నిందితుడిని గుర్తించేందుకు శ్రమించారు.

# పార్లమెంటు చరిత్రలో నవశకం

భవనం నిలుస్తుందన్నారు. భారత్ చిత్తశుద్ధి, అంకితభావం ఎలాంటిదో ప్రపంచానికి శక్తివంతమైన సందేశం ఇచ్చామని అన్నారు. భారత్ అభివృద్ధితోనే ప్రపంచ ప్రగతి ముడిపడి ఉంటుందన్నారు. రాజదండం అంశాన్ని ప్రస్తావించినమోడీ బ్రిటిషర్లనుంచి అధికారాలను బదలీకి ప్రతీకగా రాజదండం నిలిచిందని, ఇపుడు ఈ పవిత్ర దండానికి సముచిత గౌరవం లభించిందన్నారు. చోళుల పాలనలో రాజదండాన్ని కర్తవ్యబోధన మార్గదర్శిగా భావించేవారని, సేవా మార్గానికి ప్రతీకగాను, జాతీయతాభావానికి చిహ్నంగాను భావించేవారని మోడీ పేర్కొన్నారు. మన ప్రజాస్వామ్యం మనకు స్ఫూర్తినిస్తుందని, మన రాజ్యాంగం మనకు పరిష్కారవేదికగా నిలుస్తుందని,పార్లమెంటు ఈ పరిష్కార వేదికగా నిలుస్తుందని మోడీ అన్నారు.పాతకొత్తల మేలుకలియకకు చిహ్నంగా ఈ కొత్త భవనం కాంప్లెక్స్ నిలుస్తుందన్నారు. పార్లమెంటుభవనంలో నిర్మాణం పరంగా సుమారు 60 వేలమందికి ఉపాధికలిగిందని, కాంప్లెక్స్‌లో నిర్మించిన డిజిటల్ గ్యాలరీని ఆ కార్మికులకే అంకితంచేస్తున్నట్లుప్రకటించారు. 1250 కోట్ల ప్రాజెక్టు వ్యయంతో ఈభవనం రెండున్నరేళ్ల రికార్డు వ్యవధిలోనిర్మించడం జరిగిందని మోడీ ప్రకటించారు. పంచాయత్ భవనాలనుంచి పార్లమెంటు కాంప్లెక్స్‌వరకూ మా అంకితభావం చిత్తశుద్ధిలో అదే తీరు ప్రస్ఫుటం అవుతుందనిమోడీ పేర్కొన్నారు. మనకు రాబోయే 25 ఏళ్లఅమృతకాలమని ఈ కాలంలోనే భారత్‌ను అభివృద్ధిచెందిన దేశంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. ఈ భవనంలో తీసుకునే ప్రతి నిర్ణయం భారత్ ప్రకాశవంతమైన భవిష్యత్తుకు మార్గం వేస్తుందని, నిరుపేదలు,దళితులు, వెనుకబడిన తరగతులు, గిరిజనులు, దివ్యాంగుల సాధికారతకు మార్గం వేస్తుందని మోడీ అన్నారు. ఈ భవనంలోని ప్రతి గోడ,ప్రతి ఇటు కూడా నిరుపేదల సంక్షేమానికి గుర్తుగా నిలుస్తాయన్నారు. ఆత్మనిర్భర్‌భారత్‌కు నిదర్శనంగా నిలుస్తుందని మోడీ పేర్కొన్నారు.

**ముందుగా గణపతి హోమం:** అంతకుముందు ఉదయం ఏడు గంటలకే ప్రధానిమోడీ సాంప్రదాయ దుస్తుల్లో ఒకటవ నంబరు గేట్‌నుంచి లోపలికి రాగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా స్వాగతం పలికారు. వేదమంత్రోఛ్చారణలమధ్య కర్ణాటక శృంగేరి మఠం ఆచార్యులు వెంటరాగా ప్రధాని గణపతి హోమం నిర్వహించారు. తమిళనాడులోని వివిధ మఠాధీశులనుంచి ఆశీస్సులుపొందిన తర్వాత రాజదండం వారినుంచి స్వీకరించారు ఆతర్వాతనే రాజదండాన్ని వెంటతీసుకుని ప్రదర్శనగా నాదస్వరం మేళతాళాలతో వేద మంత్రోఛ్చారణల మధ్య కొత్త పార్లమెంటు భవనంలోనికి వెళ్లి స్పీకర్ ఛాంబర్‌కు కుడివైపున ఈ రాజదండాన్ని అమర్చారు. ఈ కొత్తభవనం సాధికారత, కలలకు సాధికారత లభించే దిశగా నిర్మాణం జరిగిందని, ఈ భవనంలో తీసుకున్న నిర్ణయాలన్నీ కూడా భవిష్యత్ భారత్ అభివృద్ధికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. ఈ నిర్మాణంలో పాలుపంచుకున్న కొందరు కార్మికులు ప్రధానిని శాలువలతో సత్కరించారు. టాటాప్రాజెక్ట్సు ఈ భవనాన్ని నిర్మించింది. పార్లమెంటులో నిర్మాణం అయిన రాజ్యాంగహాలు భారత ప్రజాస్వామ్య వారసత్వానికి ప్రతీకగా నిలుస్తుంది. ఎంపిలాంజ్, లైబ్రరీ, వివిధ కమిటీల చాంబర్లు, భోజనశాలలు, విశాలమైన పార్కింగ్ ప్రాంతం అన్నింటినీ కట్టుదిట్టంగానిర్మించారు. ఈ భవనాన్ని 64, 500 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మించారు. మూడుప్రధాన గేట్లు, జ్ఞానద్వార్, శక్తిద్వార్, కర్మద్వార్‌లుగా నిర్మించారు.

# కొత్త పార్లమెంటులో జగన్

ఓ చారిత్రక అవసరమన్నారు. పార్లమెంటు భవన కార్యక్రమంలో పాల్గొన్న సీఎం జగన్ పలువురు మంత్రులు,అధికారులతో పలు అంశాలపై మాట్లాడారు.ప్రారంభోత్సవానికి హాజరైన సీఎం జగన్‌కు ప్రధాని నరేంద్రమోడీ అభినందనలు తెలిపినట్లు సమాచారం.ఢిల్లీ పర్యటనల్లో భాగంగా ఇప్పటికే సీఎం జగన్ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర జలశక్తి శాఖ కేంద్ర మంత్రి గజేంద్రసింగ్‌షేకావత్‌లో బేటీ అయ్యారు.పలు అంశాలపై ఆయన వారితో మాట్లాడారు.లభించిన సమాచారం ప్రకారం హోంమంత్రి అమిత్‌షాతో సీఎం జగన్ బేటీ అయ్యే అవకాశాలున్నాయి. తన ఢిల్లీ పర్యటనల్లో భాగంగానే రాష్ట్రానికి చెందిన అధికార పార్టీ ఎంపీలతో సిఎం జగన్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు.పలు అంశాలపై వారి చర్చించారు. పోలవరం విషయంలో కేంద్రంతో సమన్వయంతో వ్యవహరించి నిధులు రాబట్టాలని సీఎం జగన్ వారికి మార్గదర్శనం చేసారు.రాష్ట్రానికి రెవెన్యూలోటు నిధులను విడుదల చేయించడంలో ఎంపీలు చేసిన కృషి ఉందని సిఎం వారితో వ్యాఖ్యానించి అభినందించారు. నూతన పార్లమెంటు భవన ప్రారంభ కార్యక్రమానికి వారంతా హాజరయ్యారు.





ప్రసంగిస్తున్న డివైఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఎ.ఎ.రహీం, ప్రధాన కార్యదర్శి హిమాగ్నరాజ్ భట్టాచార్య హిమాగ్నరాజ్ భట్టాచార్య

# మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసనలు

### డివైఎఫ్ఐ జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.ఎ.రహీం,

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మే 28, ప్రభాతవార్త:** దేశంలో అన్ని రాష్ట్రాల్లో మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో 'దేశవ్యాప్త జాతాలు' నిర్వహించబోతున్నట్లు సమాఖ్య జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఎ.ఎ.రహీం, ప్రధాన కార్యదర్శి హిమాగ్నరాజ్ భట్టాచార్య తెలిపారు. డివైఎఫ్ఐ కేంద్ర కమిటీ రెండు రోజుల పాటు జాతీయకమిటీ సమావేశాలు ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ప్రారంభమయ్యాయి. ఈ సమావేశాలకు సంబంధించిన వివరాలను మీడియా ప్రతినిధుల సమావేశంలో ఎ.ఎ.రహీం, హిమాగ్నరాజ్ భట్టాచార్య వివరించారు.

ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద లైంగిక వేధింపులకు పాల్పడిన భారత రజ్లర్ల సమాఖ్య అధ్యక్షుడు, ఎంపి బ్రిజ్‌భూషణ్‌ను అరెసున్ట చేయాలని, మహిళా రజ్లర్ల ఏప్రిల్ 17నుంచి నిరసనలు చేస్తున్నారని, బిజెపి ఎంపిలు బ్రిజ్‌భూషణ్ సింగ్, సందీప్‌సింగ్‌లను తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆందోళనలు చేస్తున్నారని, శాంతియుతంగా నిరసన తెలుపుతున్న రెజ్లర్లపై పోలీసులు అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామని, ఈ రోజు బ్లాక్‌డే అని అన్నారు. పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించిన ప్రధానమంత్రి మోదీ రాష్ట్రపతి లేకుండా చేయడం దారుణమని, మూఢత్వాన్ని పెంపొందించే విధంగా పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించారని అన్నారు. నేడు దేశంలో 30లక్షల ప్రభుత్వ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఆ పోస్టులను నాశనం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని సమాచార హక్కుచట్టం ద్వారా అందిన సమాచారం అని అన్నారు. సమావేశంలో డివైఎఫ్ఐ అఖిలభారత కార్యదర్శివర్గసభ్యుడు జెక్ థామస్, అనగంటి వెంకటేశ్, సంజీవ్‌కుమార్, కేంద్ర కమిటీ సభ్యులు ఇర్ఫాన్ గుల్, కోట రమేశ్, అనీల్, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి జావెద్ తదితరులు పాల్గొన్నారు.

# సూపర్‌స్టార్ కృష్ణకు 'మళ్లీ పెళ్లి' మూవీ అంకితం: నరేష్

డాక్టర్ నరేష్ వి.కె గోల్డెన్ జూబ్లీ ప్రాజెక్టు మళ్లీ పెళ్లి.. మెగా మేకర్ ఎమ్మెస్ రాజు రచన, దర్శకత్వం వహిచార.. ఈ ఫ్యామిలీఎంటర్‌టైనర్‌లో పవిత్ర లోకేష్ హీరోయిన్‌గా నటించింది.. విజయకృష్ణ మూవీస్ పతాకంపై నరేష్ స్వయంగా నిర్మించారు.. మే 26న ఈచిత్రం విడుదలైన బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది.. ఈ నేపథ్యంలో యూనిట్ సక్సెస్‌మీట్ నిర్వహించింది.. చిత్రసీమలో 50 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా సెలబ్రిటీ వరల్డ్ రికార్డు నిర్వాహకులు డాక్టర్ నరేష్‌ను



సెలబ్రిటీ వరల్డ్ రికార్డుతో సత్కరించారు.. ఈసందర్భంగా నటుడు నరేష్ మాట్లాడారు.. ఒక సినీ కుటుంబంలో పుట్టటం , సినిమాల్లోకి రావటం , 50 ఏళ్లు పూర్తిచేసుకోవటం సంతోషంగా ఉంద న్నారు.. తన భార్య ఆలోచనలను ప్రజల్లోకి తీసుకు రావటానికి సూపర్‌స్టార్ కృష్ణగారు విజయకృష్ణ మూవీస్‌ను ప్రారంభించారని తెలిపారు.. ఇది ప్రపంచంలో చాలా అరుదు అన్నారు..రియల్ బోల్డెస్ట్ కపుల్ అంటే కృష్ణ, విజయనిర్మల గార్లే అన్నారు. వాళ్ళ రథం మళ్లీ ముందుకు వెళ్లాలని విజయ కృష్ణమూవీస్‌ను మళ్లీ ప్రారంభించినట్టు తెలిపారు. చాలా సంతోషంగా గర్వంగా ఉందన్నారు. ఈ చిత్రం విజయంతో కృష్ణ, విజయనిర్మల గార్ల ఆశీస్సులు అందుకున్నామని అన్నారు.. సూపర్‌స్టార్ కృష్ణగారి 81 జయంతి సందర్భంగా సగర్వంగా మళ్లీ పెళ్లి చిత్రాన్ని కృష్ణగారికి అంకితం చేస్తున్నా నని అన్నారు.. పవిత్ర లోకేష్ మాట్లాడుతూ, జీవితానికి సంబంధించిన సీక్రెట్స్‌ను ఎవరూ బయటికి చెప్పరని, కానీ కొన్నిసార్లు చెప్పాల్సిన అవశ్యకత ఉంటుందన్నారు. ఇది సమాజంలోని కథ అను కుంటే మేం గెలిచినట్టే అన్నారు. ఎమ్మెస్ రాజుగారు చాలా అందమైన చిత్రం తీశారన్నారు. ఆయన అనుభవం అంతా ఈసినిమాలోకన్పిస్తుందన్నారు. సంగీత దర్శకుడు సురేష్ బొబ్బిలి, రవివర్మ, అన్నపూర్ణ, వరప్రసాద్‌తోపాటు యూనిట్‌సభ్యులు పాల్గొన్నారు.

# అభిరామ్‌ను ఆదరిస్తారని కోరుకుంటున్నా: రానా దగ్గుబాటి

వెండితెరపై వైవిధ్యమైన ప్రేమ కథలను ఆవిష్కరించి ఘన విజయాలను అందుకున్న క్రియేటివ డైరెక్టర్ తేజ, అభిరామ్ అరంగేట్రం చేస్తున్న యూత్‌ఫుల్ లవ్, యాక్షన్‌ఎంటర్‌టైనర్ అహింస తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై పి.కిరణ్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. గీతికా తివారీ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై చాలా క్యూరియాసిటీని పెంచింది.. జూన్ 2న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఈనేపథ్యంలోప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. హీరోరానా దగ్గుబాటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. చీరాలకు రావటం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇవాళ మేం ఎంత ఏంచేసినా, ఎంత దూరం వెళ్లినా అది మా తాతగారు వేసిన ఫ్లాట్‌ఫామ్ అన్నారు.. తేజగారు ఆయనకు నచ్చిన వ్యక్తులతోనే సినిమా చేస్తారన్నారు. నాకు,



ఆయనకు ఉన్న సింక్ ఏ డైరెక్టర్,యాక్టర్‌కు ఉండదన్నారు.. ఆయనతో ఎన్నో సినిమాలు చేయాలని కోరుకుంటున్నానని అన్నారు. నన్ను నేనే రాజు నేనేమంత్రి సినిమాతోఓ రీజనబుల్ గుడ్ లుకింగ్ ఫెలో నుంచి యాక్టర్‌గా చేసింది తేజగారే అన్నారు. అలాంటి దర్శకుడితో మా తమ్ముడు లాంచ్ అవటం చాలా ఆనందంగా ఉందన్నారు.. టీంకు ఆల్‌దిబెస్ట్ అని తెలిపారు. అభిరామ్ మాట్లాడుతూ, చిన్నప్పటి నుంచి తాతగారితో చాలాసెట్స్ తిరిగానని అన్నారు. నాకు సినిమా అంటే చాలా ఇష్టమన్నారు. నన్ను హీరోగా చూడాలనేది తాతగారి కోరిక అన్నారు. ఎక్కడున్నా ఆయన ఆశీస్సులు ఉంటాయని అన్నారు.. తేజగారు నాకు కూడ ఒక లైఫ్ ఇచ్చారని, దాని ఫుల్‌ఫిల్ చేసుకుంటానని అన్నారు.. నాన్న, అమ్మ, బాబాయ్ అన్న నాకు ఎంతో సపోర్ట్ ఇచ్చారన్నారు.. జూన్6న తాతగారి బర్త్‌డే అని, జూన్ 2న అహింసతో మళ్లీ నేనుపుడుతున్నానని అన్నారు.. దర్శకుడు తేజ మాట్లాడుతూ, రామానాయుడుగారు ఉన్నపుడు మా మనుమడితో సినిమా చేయాలని అడిగారని, చేస్తానని చెప్పానని అన్నారు. తర్వాత ఆయన ఫోన్ చేస్తే నేను లిఫ్ట్ చేయలేదని, కొన్ని తర్వాత ఆయన వెళ్లిపోయారని, అక్కడి నుంచి నాకు గిల్ట్ పట్టుకుందన్నారు. అంత పెద్దమనిషి ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయకుండా మాట తప్పాననే గిల్ట్ పట్టుకుందన్నారు..ఈసినిమా రామానాయుడుగారి గురించి తీశానని అన్నారు. కార్యక్రమంలో గీతికా, ఎమ్మెల్యే కరణం బలరామ్,సురేష్‌బాబు, శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, ఆర్పీ పట్నాయక్, అనూప్‌రూబెన్స్, మనోజ్ టైగర్, రజిత్ బేడీ, కమల్ కామరాజు మాట్లాడారు.

# యాక్షన్ లవ్‌స్టోరీ 'సీతన్నపేట గేట్'

ఆర్ఎస్‌ప్రొడక్షన్స్ గతంలోఎన్టీఆర్‌తో సుబ్బు చిత్రాన్ని, అలాగే సుమంత్‌తో మహానంది చిత్రాన్ని నిర్మించింది. తర్వాత కన్నడలో వరుసగా సినిమాలు చేస్తూ వచ్చారు. కథ,కథనాలు నచ్చటం తో ఆర్ఎస్ ప్రొడక్షన్ నిర్మాత ఆర్‌శ్రీనివాస్ తెలుగులో సీతన్నపేట గేట్ సినిమాను నిర్మించారు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులముందుకు రాబోతున్న ఈచిత్రం యూత్‌కు కనెక్ట్ అయ్యే లవ్ ఎలిమెంట్స్ ఉండబోతున్నాయి.. వేణుగోపాల్, యశ్వన్, సురభి తివారి ప్రధాన పాత్రల్లో నటిం చారు.. ఈసినిమాకు వై.రాజ్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. పర్సు సంగీతం అందించారు.. ఈచిత్రం ఆడియో విడుదలకార్యక్రమం హైదరాబాద్‌లో గ్రాండ్‌గా జరిగింది.. దర్శకుడు సముద్రతో



పాటు యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. సముద్ర మాట్లాడుతూ, మంచి టేస్ట్ ఉన్న నిర్మాత ఆర్ శ్రీనివాస్ గారని అన్నారు.. తెలుగు, కన్నడలో మంచి సినిమాలుచేస్తూ అగ్రనిర్మాతగా పేరు తెచ్చుకు న్నారని అభినందించారు.. ఇపుడు తెలుగులో వరుసగా ప్రాజెక్టులు ప్లాన్ చేస్తున్నారని తెలిపారు.. ఈచిత్రం ట్రైలర్, సాంగ్స్ చాలా బాగున్నాయని అన్నారు. మంచి విజయం సాధించాలని కోరుకుం టున్నట్టు తెలిపారు. దర్శకుడు రాజ్‌కుమార్ మాట్లాడుతూ, ఈచిత్రాన్ని నమ్మి చేశామ న్నారు. ఒక మంచి కథకు కమర్షియల్ ఎలిమెంట్స్ జోడించి ఈసినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నామని తెలిపారు. తప్పకుండా సినిమాను ఆదరిస్తారనే నమ్మకం ఉందన్నారు. టీం అంతా బాగా సపోర్ట్ చేసిందని తెలిపారు. త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తామన్నారు. నిర్మాత శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈచిత్రాన్ని చూశానని, నాకు నచ్చిందని, విడుదల తర్వాత ప్రేక్షకులు కూడ ఇదే మాట చెబుతారని ఆశిస్తున్నానని అన్నారు. మంచి సినిమాలు ఎపుడూ సక్సెస్ అవుతాయని తెలిపారు. ఈచిత్రం మా అందరికీ మంచి పేరు తెచ్చిపెడుతుందని అన్నారు.

# 'ది ఇండియా హౌస్' పవర్‌ప్యాక్డ్ మోషన్ వీడియో

గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ తన ప్రొడక్షన్ బ్యానర్ వి.మెగా పిక్చర్స్‌ను ప్రారంచటం ద్వారా తన కెరీర్‌లోఒక కీలకమైన అడుగువేశారు. వినూత్నకథలను రూపొందించటంతోపాటు చిత్రపరిశ్రమలో కొత్త ప్రతిభను ప్రోత్సహించే లక్ష్యంగా యూవీ క్రియేషన్స్‌కు చెందిన తన స్నేహితుడు విక్రమ్‌రెడ్డితో కలిసి విమెగా పిక్చర్స్‌కు శ్రీకారం చుట్టారు. అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, తమ మొదటి ప్రాజెక్టు ది ఇండియా హౌస్'ను అనౌన్స్‌చేశారు.. ఈ అసోసియేషన్ తొలి ప్రాజెక్టులో ప్రతిభావంతులైన నటులు భాగమయ్యారు.. ఈచిత్రానికి నూతన దర్శకుడు రామ్ వంశీకృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. డైనమిక్ హీరో నిఖిల్ సిద్ధార్థ్, ప్రముఖ నటులు అనుపమ్ ఖేర్ స్టార్ లైన్ అప్...కాగా ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు వీర్ సావర్కర్ జయంతి సందర భంగా రామ్‌చరణ్ , వి మెగా పిక్చర్స్ అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ సోషల్‌మీడియా అకౌంట్స్ ద్వారా పవర్‌ప్యాక్డ్ వీడియోను విడుదలచేశారు.. ప్రేక్షకు లను ఒక కాలానికి తీసుకెళ్లి వారి హృదయాలను హత్తుకునే కథలో లీనమయ్యేలా ఇండియా హౌస్ సిద్ధమైంది.. లండన్‌లో స్వాతంత్ర్యానికి పూర్వం జరిగిన నేపథ్యంలో టీమ్ టీజర్‌ను విడుదల చేసింది... ఈచిత్రం ది ఇండియా హౌస్ చుట్టూ రాజకీయ అలజడి సమయలో ఒక ప్రేమకథను చూపిస్తుంది.. రాబోయే డ్రామాను సూచిస్తూ ఇండియా హౌస్ కాలిపోతున్న దృశ్యాలతో టీజర్ ముగుస్తుంది.. భారతీయ సినిమానే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టించే ఈ ఎక్స యిటింగ్ ప్రాజెక్టుకు సంబంధించిన మరిన్ని విశేషాలను త్వరలోనేతెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.



## అందాల 'రాశీ'



రాశీఖన్నా.. టాలీవుడ్‌లో స్టార్‌హీరోయిన్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సొంతంచేసుకుంది.. 'ఊహలు గుసగుసలాడే' చిత్రంలో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది.. తర్వాత తిరుగులేని ఇమేజ 'తో వరుస సినిమాలతో దూసుకుపోతోంది.. చిన్న హీరోలు మొదలుకొని స్టార్ హీరోల సరసన చాన్సులు అందిపుచ్చుకుని తన టాలెంట్‌ను నిరూపించుకుంది.. తాజాగా గోపీచంద్ సరసన పక్కా కమర్షియల్ మూవీలో అలరించింది.. తమిల్‌లోసర్దార్ మూవీతో కార్తీకి జోడీగా నటించింది.. కాగా ఈ భామప్రస్తుతం తన దృష్టంతా బాలీవుడ్‌పై పెట్టిందని తెలుస్తోంది.. అక్కడ రుద్రా ఫర్జీ వెబ్‌సిరీస్‌లతో అక్కడి ప్రేక్షకులకు చేరువైంది..ప్రస్తుతం యోదా మూవీలో హీరోయిన్‌గా నటిసోత ంది.. బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చాక అమ్మడు అందం డోసు పెంచిందని అంటున్నారు.. రెగ్యులర్‌గా హాట్ ఫొటో షూట్‌తో ఇన్‌స్టాగ్రామ్‌లో సెగలు పుట్టించే ఈ భామ అందాల ప్రదర్శనలోఎలాంటి హద్దులు లేకుండా రెచ్చిపోతుందనే టాక్ విన్పిస్తోంది.. తాజాగా బాలీవుడ్‌లో ఫిల్మ్ ఫెస్టివల్స్ ఫ్యాషన్ ఈవెంట్స్‌లో కూడ ఈభామ పాల్గొంది.. ఐఐఎఫ్‌ఏ అవార్డుల వేడుకలో రాశిఖన్నా వేసి కాస్ట్యూమ్స్ ఇపుడు సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలిచింది.. లాంగ్ ఫ్రాక్‌తో అందాల విందు వడ్డిస్తూ మెస్మరైజ్ చేసే లుక్స్‌తో చూపరులను ఇట్టే ఆకట్టుకుంది.

# సరికొత్త సత్యదేవ్‌ను చూస్తారు...

విలక్షణమైన సినిమాలు, పాత్రలతో మెప్పిస్తున్న సత్యదేవ్ హీరోగా రామాంజనేయులు జవ్వాజి, ఎస్‌డి కంపెనీ చినబాబు నిర్మాణంలో రూపొందుతున్న ఫన్ రైడర్ ఫుల్‌బాటిల్... శరణ్ కొప్పిశెట్టి ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈసినిమా టీజర్‌ను విజయ్ దేవరకొండ విడుదల చేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమలో చిత్ర నిర్మాత రామాంజనేయులు మాట్లాడారు.. హీరో సత్యదేవ్, దర్శకుడు శరణ్ కాంబినేషన్లఓ ఇప్పటికే తిమ్మరుసు వంటి హిట్ మూవీ వచ్చిందని అన్నారు. ఇపుడు మరోసారి ఫుల్‌బాటిల్ సినిమాతో అలరిం చబోతున్నారని తెలిపారు. ఈ టీజర్‌ను చూస్తుంటే ఎంత కిక్‌తో ఉందో అర్థం చేసుకో వచ్చు అని అన్నారు. జ్యోతి లక్ష్మీ సినిమా నుంచి నేను



సత్యదేవ్‌గారిని గమనిస్తున్నా నని, ఆయన ప్రతి సినిమాకు తన మార్కెట్ పెంచుకుంటూ వస్తున్నారని అన్నారు. స్టార్‌గా ఎదుగు తున్నారని అన్నారు. ఇదే బ్యానర్‌లో భవిష్యత్‌లో ఓ సినిమాను చేస్తానని తెలిపారు. దర్శకుడు శరణ్ మాట్లాడుతూ, డార్క్ కామెడీగా రూపొందుతోందని అన్నారు. సాయికుమార్‌గారి గెటప్ కొత్తగా ఉంటుందన్నారు. హీరో సత్యదేవ్ మాట్లాడుతూ, టీజర్‌కు మంచి స్పందన రావటం చాలా సంతో షంగా ఉందన్నారు.. రామాం జనేయులుగారి వల్లే ఈసినిమా ఈ స్టేజ్‌కు వచ్చిందన్నారు.. మరో నిర్మాత చిన్న బాపన్నకు థాంక్స్ అన్నారు. మనిషి జీవితం కూడ ఓ ఫుల్ బాటిల్ లాంటిదని, ఈసినిమాకు ఫుల్‌బాటిల్ అని టైటిల్ పెట్టటం జరిగిందన్నారు. కార్యక్రమంలో బ్రహ్మాజీ, కోనవెంకట్, చందు మొండేటి, కార్తీక్ దండు, సాయి రాజేష్, లక్ష్మీభూపాల్, హేమంత్ మధుకర్, రాహుల్ సంక్రిత్యాన్ తదితరులు మాట్లాడారు.

# అతి త్వరలోనే బిచ్చగాడు-3: విజయ్ అంటోనీ

విజయ్ అంటోనీ స్వీయ దర్శకత్వంలో రూపొందిన సినిమా బిచ్చగాడు2, రీసెంట్‌గా రిలీజ్ అయిన ఈచిత్రానికి భారీ ఓపెనింగ్స్‌తో బ్లాక్‌బస్టర్ టాక్ వచ్చింది. ఈ సందర్భంగా రాష్ట్రంలోని వివిధ నగరాల్లో బిచ్చగాడు2 థియేటర్స్‌కు వెళ్లి యూనిట్ సందడి చేసింది.. అలాగే రాజమండ్రిలో నిజమైన బిచ్చగాళ్లకు ఓస్టార్ హోటల్‌లో విందు కూడ ఏర్పాటుచేసింది.. తెలుగు రాష్ట్రాల ప్రజలు ఇంతప పెద్ద విజయాన్ని అందించిన సందర్భంగా యూనిట్ సక్సెస్‌మీట్ నిర్వహించింది. హీరో విజయ్ అంటోనీ మాట్లాడుతూ, అందరికీ బిచ్చగాడు నచ్చిందని, చాలా సపోర్ట్‌చేశారని అన్నారు.



ఇపుడు బిచ్చగాడు 2 వచ్చిందని అన్నారు. మంచి విజయం అందించారని అన్నారు. ప్రస్తుతం తెలుగు భాష నేర్చుకుంటున్నానని, బిజీషెడ్యూల్ కారణంగా కుదరటం లేదన్నారు. నెక్ట్స్‌టైమ్ కచ్చి తంగా తెలుగులోనే మాట్లాడతానని అన్నారు. త్వరలోనే బిచ్చగాడు3 చేయబోతున్నానని తెలిపారు. బిచ్చగాడు 3 మూవీ 2025లేదా 2026 బిగినింగ్‌లో విడుదల అవుతుందన్నారు. ఈ విజయం నా ఒక్కడిదే కాదని, టీం మొత్తం సపోర్ట్ చేసిందన్నారు. నా భార్య ఫాతిమా సపోర్ట్ మరువలేని దన్నారు. ఉషా పిక్చర్స్ వీరనారాయణగారు ప్రతి విషయంలో సపోర్ట్‌గా నిలిచారని, వారితోపాటు సురేష , విజయ్‌బాబు, అండగా ఉన్నారన్నారు. కార్యక్రమలో నిర్మాత ఫాతిమా విజయ్ అంటోనీ, తెలుగు అనువాద రచయిత భాషాశ్రీ, డిస్ట్రిబ్యూటర్లు సత్యనారాయణ, సురేష్, వీరనారాయణ, వైజాగ్ ఎమ్మెల్సీ వంశీ కృష్ణయాదవ్, నటుడు చందు సాయి తదితరులు మాట్లాడారు.


# 'హను-మాన్' విజువల్ ట్రీట్: ప్రశాంత్‌వర్మ

క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచివస్తున్న తొలి చిత్రం హను-మాన్.. టాలెంటెడ్ హీరో తేజ సజ్జాహీరోగా నటించిన ఈచిత్రాఈన్ని శ్రీమతి చైతన్య సమర్పణలో ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్‌పై కె.నిరంజన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. ఇప్పటికేవిడుదలైన ఈచిత్రం ప్రమోషనల్ కంటెంట్ భారీ అంచనాలు పెంచాయి.. ఈచిత్రం విడుదలకు సిద్ధమవుతున్న సందర్భంగా దర్శకుడు ప్రశాంత్‌వర్మ మీడియాతో మాట్లాడారు.. విఎఫ్‌ఎక్స్ పనులు జరుగుతు న్నాయని అన్నారు. జూన్ చివరికి పూర్తవు తాయని ప్రామిస్ చేశారు..చివర్లో చూసి క్వాలిటీ పరంగా రెడీ అనుకున్నపుడు జూలై ఫస్ట్ వీక్‌లో రిలీజ్ డేట్ అనౌన్స్‌చేద్దామని భావిస్తున్నామని అన్నారు.. విఎఫ్ ఎక్స్ వర్క్ మన చేతిలో ఉండదన్నారు.. అమెరికా, చైనా రెండర్స్ వాడతున్నప్పటికీ చాలా సమయంల తీసుకుం టుందన్నారు. టీజర్ విడుదల చేసిన తర్వాత అంచనాలు పెరిగాయన్నారు.. ఆ అంచాలను అందుకోవటానికి ఇంకొంత యాడ్ చేశామన్నారు. కథ పరంగా ఒక క్యారెక్టర్‌నుయాడ్ చేశామని అన్నారు. సినిమా అంతా చూసుకున్న తర్వాత 95శాతం రీచ్ అయినట్టు అన్పించిం దన్నారు.. ఐదుశాతం ఏదో మిస అవుతుందని చర్చించిన తర్వాత ఒక పాత్ర యాడ్ చేస్తే 100 శాతం అవుతుందన్పించిందన్నారు. ఆ పాత్ర షూట్ చేసి యాడ్ చేసి చూసుకున్నాక 200 శాతం అయ్యిం దన్నారు. మొదట తెలుగు అనుకున్నామని, టైటిల్ అనౌన్స్ చేసిన తర్వాత హిందీ నుంచి



మంచి రెస్పాన్స్ వచ్చిందన్నారు.. తేజ ఫస్ట్‌లుక్ రిలీజ్ చేసిన తర్వాత తమిళ, కన్నడ, మలయాళ మంచి స్పందన వచ్చిందన్నారు.. మేం క్రియేట్ చేసిన ప్రోడక్ట్‌కు డిమాండ్ వచ్చిందన్నారు.. వాళ్లు అడగక పోయిఉంటే తెలుగు వరకేఫిక్స్‌అయ్యేవాళ్లమన్నారు. కొత్త ప్రాజెక్టు విషయాలకొస్తే ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ ని నా బర్త్‌డే రోజున అనౌన్స్‌చేస్తానని అన్నారు. రాబోయే పదేళ్లలో ఒక పెద్ద ఫ్రాంచైజీ క్రియేట్ చేయటంపా దృష్టిపెట్టామన్నారు. దాదాపు8 సూపర్ హీరోఫిలిమ్స్ వస్తా యన్నారు. ఇది నా ఒక్కడి వలన కాదని, యువ ప్రతిభను ఇన్‌వైట్ చేస్తున్నానని అన్నారు. సుమారు వందమంది టీంతో ఒక హాలీవుడ్ స్టూడియోలా నడపాలనేదినా ఆలోచన అని అన్నారు. దీనికోసం గత కొన్నాళ్లుగా పనిచేస్తున్నానని, బర్త్‌డే రోజున అనౌన్స్‌మెంట్ ఉంటుందన్నారు.

# 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' కోసం ధనుష్ పాట



యంగ్ హీరో నవీన్ పోలిశెట్టి, స్వీటీ బ్యూటీ అనుష్కశెట్టి నటించిన కొత్తచిత్రం 'మిస్ శెట్టి మిసెస్ పోలిశెట్టి'... ఈచిత్రంలోని ఓ పాట పాడేందుకు హంగామా చేశారు నవీన్ పోలి శెట్టి.. ఈ మధ్య హీరోలే తమ చిత్రాల్లో పాటలు పాడుతు న్నారు.. అటు నిర్మాత, మ్యూజిక్ డైరెక్టర్, లిరిసిస్టల వద్ద ఓ రేంజ్‌లో ఫోజు ఇచ్చారు.. సరే అని మైక్ ఇచ్చారు. తీరా అతను పాడుతుంటే పాన్‌ఇండియా స్టార్ ధనుష్ వాయిస్ విన్పిస్తోంది. మరి ఇదెలా సాధ్యం అంటే సింపుల్ ఈ మూవీస్ కోసం నిజంగానే ధనుష్ పాట పాడారు. అనౌన్స్‌మెంట్ వీడియోలో, నవీన్ తన దర్శకుడిని , నిర్మాతను తాను పాట పాడతాను అని ఒప్పించే ప్రయత్నం చూశాం.. కానీ వారు అతని తమాషా ప్రయత్నాలను తిరస్కరించారు.. ఆ పాట కోసం ధనుష్‌ను దాని కోసం తీసుకొచ్చారు. హతవిధీ,.. ఏందిదీ ఊహలో లేనిదీ.. అంటూ సాగే పాట.. ఆకట్టుకునేలా ఉంది.. మే 31న ఫుల్‌సాంగ్‌ను రిలీజ్ చేయబోతున్నారు.. అదేరోజున ధనుష్ పాడుతున్న లిరికల్ వీడియోను కూడ విడుదల చేయనున్నారు. ఈచిత్రంలో నవీన్ పోలిశెట్టి స్టాండప్ కమెడియన్‌గా, అనుష్క చెఫ్‌గా చూపించారు. యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై మహేష్‌బాబు.పి, డైరెక్టు చేసిన చిత్రమిది.. తెలుగుతోపాటు తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల చేయబోతున్నారు.

# ఎన్టీఆర్‌కు నివాళులర్పించిన 'విఎస్11' టీం

హీరో విశ్వక్‌సేన్ ఓ వైవిధ్యమైన చిత్రం కోసం సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్‌తో చేతులు కలిపారు. ఇది నైతికత లేని సమాజంలో ఓ గ్రే మ్యాన్ ప్రయాణాన్ని వర్ణించే చిత్రంగా ఉండబోతోందని తెలిసింది.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ యూనివర్సల్ అప్పీల్ ఉన్న కథలను ఎంచుకుంటుందనే సంగతి తెలిసిందే. అలాగే విఎస్11 మరోమైలురాయి లాంటి చిత్రమ వుతుందని యూనిట్ నమ్మకంగా చెబుతోంది.. విఎస్11 చిత్రం చీకటి , క్రూరమైన ప్రపంచంలో అట్టడుగు నుంచి ధనవంతుడిగా ఎదిగిన వ్యక్తి కథను వివరిస్తుంది.. ఈ ప్రపంచానికి నైతికత లేదు, దేన్నీ పట్టించుకోదు..,. అలాంటి ప్రపంచంలో మనిషి మనుగడ సాగించాలంటే తన మార్గాన్ని నిర్ణయించుకోవటానికి అతనికి ప్రేరణ, స్ఫూర్తి అవసరం అనేది తెలిసిందే. కాగా తెలుగువారి ఆత్మ గౌరవం లెజెండ్ ఆఫ్ లెజెండ్స్‌గా పేరొందిన ఎన్టీఆర్ 100వ జయంతి సందర్భంగా విఎస్11 నుంచి ది రాగ్స్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఆ మహనీయుడిపై వారికున్నప్రేమను చాటకుంది యూనిట్.. ఈచిత్రానికి యువన్‌రాజా సంగీతం అందిస్తున్నారు.. కృష్ణచైతన్య దర్శకత్వం వహిస్తు న్నారు.. సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు.. వెంకట్ ఉప్పుటూరి, గోపీచంద్ ఇన్నమూరి సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.



# కీటకాలకు దూరంగా..



పెరట్లో ఎంతో ఆసక్తిగా పెంచుకొన్న. టొమాటో,. వంకాయ మొక్కలకు పూత మొదలైతే చాలు. కాయలెప్పుడు కాస్తాయో అని ఆశగా ఎదురుచూస్తాం. అదే సమయానికి పురుగుపట్టిందంటే చాలు. మనసంతా ఆందోళనతో నిండిపోతుంది. రసాయనాలతో కాకుండా, ఇంట్లోని సేంద్రియ పదార్థాలతోనే ఈ కీటకాలను పోగొట్టొచ్చు. సహజపద్ధతిలో పోషకాలను అందించి కాయలెక్కువగా కాసేలానూ చేయొచ్చు. టొమాటో ఆకులకు కింది భాగాన ఎక్కువగా తామర పురుగు పడుతుంది. దీన్ని వెంటనే దూరం చేయకపతే మొక్క మొత్తం మీద పట్టినట్లు మారుతుంది. ముందుగా టొమాటో ఆకులను కొన్నింటిని తీసుకొని రెండు కప్పులొచ్చేలా చిన్నముక్కలుగా తరగాలి వీటిని రెండు కప్పుల నీటిలో రాత్రంతా నానబెట్టి, వడకట్టి, కప్పు నీటినికలిపి స్ప్రే సీసాలో నింపాలి. దీన్ని పురుగున్న చోటంతా స్ప్రే చేస్తే చాలు. టొమాటో ఆకుల్లో పుష్కలంగా ఉండే ఆల్కలాయిడ్స్ ఈ కీటకాన్ని నశింపజేస్తాయి. అలాగే నాలుగు వెల్లుల్లి రేకలను చిన్న ముక్కలుగా కట్‌చేసి గురుకుగా ఉండేలా చితక్కొట్టాలి. వీటికి ఒక టేబుల్‌స్పూన్ మినరల్ ఆయిల్ కలిపి రోజంతా నాననిచ్చి వడకట్టాలి. ఈ మిశ్రమంలోని సల్ఫర్ పురుగులు దూరం చేస్తుంది.

**పోషకాలను...** టొమాటో, వంకాయ మొక్క ఆకులు పసుపుగా కావడం లేదా వడలినట్లు చుట్టుకుపోవడం జరుగుతుంటుంది. పోషకాలు అందనప్పుడు ఈ సమస్య ఎదురవుతుంది. రెండు కప్పుల క్యారెట్ ముక్కలు లేదా అరటి పండు తొక్కలను లీటన్నర నీళ్లలో 24 గంటలు నాన నిచ్చి వడకట్టాలి. ఇలా ఈ నీటిని రెండు వారాల కొకసారి మొక్కలకు అందించాలి. దీంతో ఐరన్ నైట్రోజన్, పొటాషియం సహా విటమిన్లు సేంద్రియ ఎరువు కూడా మంచి ఫలితాన్నిస్తుంది. అలాగే రెండు కప్పుల కాఫీ పొడిని కలిపిన నీటిని మొక్కలకు చెంచా చొప్పున పోయడం మంచిది. ఎరువులా పనిచేసి పిందెలు ఆరోగ్యంగా వస్తాయి. ❑

# మామిడి పిందెల పచ్చడి



**తెలుగువాళ్లు అవకాయ అంటే ప్రాణం పెడతారు. మరి తమిళ ప్రజలు? వాళ్లకి మామిడి పిందెలతో పెట్టే వడు మాంగాయ్ అంటే మహా ఇష్టం.** కాయలతో కాకుండా లేత పిందెలతో పెట్టే వడుమాంగాయ్‌కి లేదా పిందెల ఊరగాయకి అక్కడ చాలా డిమాండ్ ఉంది. అందుకే వేసవి రాగానే మైలాపూర్, మాదవరం కూరగాయల మార్కెట్లు ఈ మామిడి పిందెలతో నిండిపోతాయి. ఈ పిందెల్లో కూడా రెండు రకాలుంటాయి. 'కాంబు వడు' ఇది మొదటిరకం. కాడలతో జాగ్రత్తగా కోసి దెబ్బ తగలకుండా సేకరించిన కాయలు. రెండో రకం ఏదైనా గాలివాన వస్తే రాలిపోతాయి. వాటిని ఏరుకొచ్చిన కాయలన్నమాట. వడుమాగాయ్ రుచి తెలిసిన వాల్లు మొదటిరకాన్నే తింటారు. చాలా ఇళ్లలో ఈ ఊరగాయ పెట్టడం ఓ పెద్ద యజ్ఞంలా చేస్తారు.



ఆడపిల్లకు సారెలో ఇవ్వడం. కొత్త అల్లుడికి వడ్డించడం చేస్తారు కాబట్టి మనం ఆవకాయ పెట్టినంత నిష్ఠగా పెడతారు. ఈ కాయల్ని మళ్లీ కొయ్యరు. అలానే కాయపళంగా పెట్టేస్తారు. రుచి చాలా బాగుంటుంది. పెట్టుకోవడం కష్టం అనుకొనేవారికి మార్కెట్లో ఈ పచ్చడి రెడీమేడ్‌గా దొరుకు తోంది. పెరగన్నంలోకి చాలా బాగుం టుందట. ❑

# జుట్టు ఒత్తుగా పెరిగేందుకు..

**పోషకాహార లోపం, కాలుష్యం, ఒత్తిడి.. వీటన్నింటి ప్రభావం జుట్టుపై పడుతుంది. ఫలితంగా చుండ్రు, జుట్టు పొడిబారడం, రాలడం, నెరవడం, లాంటి సమస్యలు వస్తాయి. వీటిని నియంత్రించాలంటే ఈ ప్రత్యేక మైన పూతలను ప్రయత్నించండి.**



**ఒత్తుగా పెరిగేందుకు..** గోరింటాకు పొడి (హెన్నా) లో కొద్దిగా ఆలవ్‌నూనె కలిపి రాత్రంతా నానబె ట్టాలి. మర్నాడు కాస్తంత చక్కెరవేసి తలకు పట్టించాలి. రెండు గంటల తర్వాత కడిగేయాలి. చుండ్రు పోయేందుకు హెన్నాలో కాస్తంత టీపొడి, నీళ్ల పోసి ఏడెనిమిది గంటల పాటు ఉంచాలి. ఆ తర్వాత తలకు రాయాలి. ఇలా చేసే ముందు కొబ్బరినూనె రాసుకుంటే మంచిది.

**నెరపు తగ్గేందుకు..** ఈ సమస్య తగ్గాలంటే.. కాస్తంత గోరింటాకు పొడిలో కొద్దిగా మెంతిపొడి వేసి, కొన్ని నీళ్ల పోసి బాగా కలిపి కాసేపు నానబెట్టాలి. ఆ తర్వాత జుట్టుకు పట్టించి గోరింటాకు కడిగేయాల. దీన్ని క్రమం తప్పకుండా వేసు కోవడం వల్ల నెరుపు క్రమంగా తగ్గు తుంది. ❑

# గౌతమ బుద్ధుడు

**భారతదేశాన అలుముకొన్న** అజ్ఞానాంధకార పొరలను తొలగించుటకు అవతరించిన దివ్య పురుషుడు గౌతమబుద్ధుడు. గొప్ప హేతువాదియైన కపిలుని పేర వెలసిన కపిల వస్తులో క్రీ.పూ 563వ ఏట వైశాఖ పౌర్ణమి రోజున శుద్ధోధన, మహామాయల పుత్ర రత్నంగా జన్మించాడు గౌతముడు. ఇరవై తొమ్మిదేండ్ల వయస్సులో పరివ్రాజం స్వీకరించి సత్యాన్ని అన్వేషించాడు. నాలుగు వారాల ధ్యానానంతరం గౌతమునికి జ్ఞానోదయమైంది. ఎన్నో కష్టాల నెదొర్కొని, కుల, మత, ప్రాంత, లింగ భేదాలను ఏ మాత్రం పాటించక అందరికీ ప్రేమనుపంచి, జ్ఞాన బోధ చేసి, 40 సంవత్సరాలు శ్రమించి తన 80వ ఏట కుసీనగర ప్రాంతంలో తనువుచాలించాడు. నాలుగు పరమసత్యాలు, అష్టాంగమార్గం ఆయన బోధనలో అత్యంత ముఖ్యమనవి. వాటిని అవగతం చేసుకొని, ఆచరించిన వారికి నిర్వాణం సిద్ధిస్తుంది. ఖడ్గాన్ని చూపి బెదిరింపక, ప్రలోభాతో లొంగదీసుకోక ప్రపంచ ప్రజలను ఆకర్షించిన వ్యక్తి గౌతమబుద్ధుడు, ఆయన బోధ, ఆయన ప్రేమ. భరద్వాజుడు ఒక పండితుడు. ధనంజాని అతని భార్య. ఆమెకు గౌతముడంటే ఎనలేని గౌరవం భక్తి ఉండేవి. ఒకరోజు భరద్వాజుని ఆహ్వానంపై వారి ఇంటికి ఎందరో బంధు, మిత్రులు వచ్చారు. భోజన సమయంలో ధనంజాని బుద్ధునిగూర్చి పొగడుతూ నాలుగు మాటలు చెప్పింది. అందరికీ కోపంచ్చి భోజనాన్ని ఉమ్మేసి, పీటలపై నుంచి లేచి వెళ్లిపోయారు. భరద్వాజునికి ఆమెపై కోపం వచ్చింది. అంతకు మించిన కోపం బుద్ధునిపై కలిగింది. అతని అంతుతేలుస్తానని సరాసరి ఆయన వద్దకు వెళ్ళి తిట్ల వర్షం, ప్రశ్నల వర్షం కురిపించాడు. గౌతమ బుద్ధుడు ప్రేమ దృక్కులతో, కరుణాపూరిత సమాధానాలతో అతన్ని ఎదుర్కొని అతని హృదయాన్ని గెలుచుకున్నాడు. భరద్వాజుడు, ధనంజాని పరోపకారమే పరమార్థమై వారి శేషజీవితాన్ని జీవించి తరించారు, ప్రేమసుధాన్ని వ్యాపింపచేశారు. దుర్మార్గులను సహృదయులుగా, రాతిని రత్నంగా మార్చగల్గినది, మూఢులను జ్ఞానులుగా చేయగల్గినది గౌతమబుద్ధునిబోధ, దాన్ని మించిన ప్రేమ. ఆయన ప్రేమామృతాన్ని, జ్ఞానామృతాన్ని సేవించిన మహాకస్యపుడు, అశ్వఘోషుడు, నాగార్జునుడు, అసంగుడు, వసుబంధుడు, బుద్ధఘోషుడు, ధర్మకీర్తి ఈ జాతికి చేసిన మహోపకారం మరువలేనిది మరువరానిది. శ్రీ రామకృష్ణపరమహంస,న వివికానందస్వామి, గాంధీమహాత్ముడు, జిడ్డు కృష్ణమూర్తి, ఓషో, సద్గురు జగ్గీవాసుదేవ్ లాంటి మహనీయులందరూ గౌతమ బుద్ధుని గొప్ప తనాన్ని గూర్చి చెప్పేవారే. ఆది శంకరును ప్రచ్ఛన్న బౌద్ధుడు అని అన్నారంటే బుద్ధుని ప్రభావం ఆయనపై ఎంత ఉందో ఊహించవచ్చు. గౌతమబుద్ధుడు దశావతారాల్లో ఒకరై ప్రజల స్మృతి పథంలో శాశ్వతంగానిలచిపోయాడు.

**- రాచమడుగు శ్రీనివాసులు**

ఆధ్యాత్మికం

# వ్యాపారాభివృద్ధికి సలహాలు కావాలా..

'ఓటమి గెలుపుకి నాంది' అన్నారు పెద్దలు. కొచ్చికి చెందిన అనూజా బషీర్ కూడా అదే సూత్రాన్ని నమ్మింది. కార్పొరేట్ ఉద్యోగాన్ని వదులుకొని.. వ్యాపారంలోకి అడుగుపెట్టిన ఆమె వరుసగా రెండు సార్లు విఫలమైంది. అయినా ఆత్మవిశ్వాసం కోల్పోకుండా.. ఓటమి నుంచి పాఠాలు నేర్చుకొని.. ముచ్చటగా మూడోసారి విజయం చవిచూసింది. ప్రస్తుతం వ్యాపారాలు/ స్టార్టప్‌లు ప్రారంభించానుకునే వారికి.. వారి వ్యాపారాభివృద్ధికి సంబంధించి అన్ని కోణాల్లో సలహా లిస్తోందామె. 'అసలు వ్యాపారంలోకి రావాలన్న ఆశ, ఆశయం.. రెండూ లేకపోయినా.. అనుకోకుండా ఇదే నా పూర్తి స్థాయి కెరీర్‌గా మారిపోయిందం' టోన్న బషీర్ వ్యాపార ప్రయాణం గురించి తెలుసుకుందాం..

బషీర్ కుటుంబంలో అందరూ ప్రభుత్వాధికారులే. దీంతో ఒక రకమైన క్రమశిక్షణతో కూడిన కుటుంబ వాతావరణంలో పెరిగిన ఆమె కూడా ప్రభుత్వ అధికారి కావాలనుకుంది. ఈ ఆశయంతోనే సివిల్ ఇంజినీరింగ్ పూర్తి చేసింది. అయితే పెళ్లయ్యాక దుబాయ్ వెళ్లిపోయిన ఆమె.. దశాబ్దం పాటు అక్కడే సివిల్ ఇంజినీర్‌గా పనిచేసింది. ఆపై భారత్‌కు తిరిగొచ్చిన ఆమె.. కొచ్చిలోని ఓ ఇంజినీరింగ్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా చేరింది.

**వరుస వైఫల్యాలు....** టీచింగ్ నా ప్రవృత్తి. అందుకే దుబాయ్ నుంచి తిరిగి రాగానే అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉద్యోగంలో చేరాను. ఓవైపు ఉద్యోగాన్ని ఆస్వాదిస్తూనే.. మరోవైపు బోలెడన్ని విషయాలు నేర్చుకున్నా. విద్యార్థులకు పాఠాలు బోధించడంతోనే సరిపెట్టుకోకుండా. కెరీర్ పరంగానూ వారికి మార్గనిర్దేశనం చేయాలన్న ఆలోచన వచ్చింది. ఈ క్రమంలోనే విద్యార్థుల్లో కెరీర్ నైపుణ్యాల్ని పెంచే ఓ వేదికను ప్రారంభించాలను కున్నా. ఈ ఆసక్తే నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం ప్రారంభించేందుకు దోహదం చేసింది. ఉద్యోగం వదులుకొని, రూ.10 లక్షల పెట్టుబడితో ప్రారంభించిన ఈ వ్యాపారం లో సక్సెస్ కాలేకపోయా. దాంతో కొన్నాళ్ల పాటు కెరీర్‌కు విరామమిచ్చి ఇంటి బాధ్యతలు నిర్వర్తించా. ఇక 2017లో ఓ మార్కెటింగ్ కంపెనీని ప్రారంభించా. ఈ వేదికగా పలు సంస్థలకు మార్కెటింగ్ వ్యూహాలకు సంబంధించిన సలహాలిచ్చాను. అయితే దురదృష్టవశాత్తూ ఇందులోనూ విఫలమయ్యా. అయినా నిరాశపడలేదు.ఎలాగైనా వ్యాపారంలో నిలదొక్కుకోవాలని సంకల్పించుకున్నా. అంటూ తన వరుస వైఫల్యాల గురించి చెప్పుకొచ్చింది బషీర్.



**వ్యాపారాభివృద్ధి పాఠాలు......** వరుసగా తన ప్రణాళికలు విఫలమవుతున్నా నిరాశ చెందని బషీర్.. 2019లో మరో సంస్థను ప్రారంభించింది. ఇన్నాల్లూ తాను ఏ వ్యాపారాభివృద్ధికి సంబంధించిన నైపుణ్యాలపై పట్టు లేక విఫలమవుతూ వచ్చిందో. ఆ మెలకువలనే ఔత్సాహిక వ్యాపారవేత్తలకు/స్టార్టప్‌లు ప్రారంభించే వారికి, కార్పొరేట్ సంస్థలకు అందించాలనుకుంది. 300 డిగ్రీల బిజినెస్ మోడల్‌గా ప్రారంభించిన తన కంపెనీని మరింత అభివృద్ధి చేయడానికి ఏటికేడు కొత్త లక్ష్యాల్ని నిర్దేశించుకొని దాన్ని చేరుకునే ప్రయత్నం చేస్తోందామె. ourea ఎలాగైతే సవాళ్లను దాటుంతూ పర్వతారోహణ చేస్తామో. అదే విధంగా వైఫల్యాలను ఎదుర్కొని, దృఢ సంకల్పంతో వ్యాపారంలో సక్సెస్ కావాలన్న ఆకాంక్షతోనే నా సంస్థకు ఈ పేరు పెట్టుకున్నా. కొత్తగా వ్యాపారాలు/ స్టార్టప్‌లు ప్రారంభించాలనుకునే ఔత్సాహికులకు, కార్పొరేట్ సంస్థలకు.. వారి వ్యాపారాభివృద్ధికి కావాల్సిన నైపుణ్యాలు నేర్పించడమే మా సంస్థ ముఖ్యోద్దేశం. ప్రస్తుతం ఆయా సంస్థల అవసరాల్ని బట్టి.. బ్రాండింగ్, డిజైనింగ్, డిజిటల్ మార్కెటింగ్, స్ట్రాటజిక్ మార్కెటింగ్, ఎస్ఇఓ సేవలు, వెబ్ డిజైన్ డెవలప్‌మెంట్, అప్లికేషన్ డెవలప్‌మెంట్, వెబ్ మెయింటెనెన్స్, హెచ్ఆర్ మేనేజ్‌మెంట్.. వంటి సేవలందిస్తున్నాం' అంటూ చెప్పుకొచ్చింది బషీర్.

ఆ పట్టుదల కావాలి! .ఇలా మూడేళ్లలో వెయ్యికి పైగా స్టార్టప్‌లు/కార్పొరేట్ సంస్థలకు తమ వ్యాపారభివృద్ధిలో మార్గనిర్దేశనం చేసిన బషీర్.. 'ఫ్లెక్సీ క్లౌడ్' అనే మరో సంస్థకు సిఎంవోగా కొనసాగుతోంది. ఒకప్పుడు వ్యాపారంలో వరుస వైఫల్యాలు చవి చూసిన ఆమె.. ఇప్పుడు అదే వ్యాపారంలో నలుగురికీ సలహాలిస్తూ.. వారి అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోన్న బషీర్..'40 అండర్ 40 ఇండియన్ అఛీవర్స్ క్లబ్‌లో చోటు దక్కించుకుంది. మరోవైపు ఫోర్బ్స్, ఫార్చ్యూన్.. వంటి పత్రికలు విడుదల చేసిన జాబితాల్లోనూ స్థానం సంపాదించింది. బషీర్ మంచి వక్త కూడా! ఫార్చ్యూన్.. వంటి పత్రికలు విడుదల చేసిన జాబితాల్లోనూ స్థానం సంపాదించింది. బషీర్ మంచి వక్త కూడా ! టెడెక్స్ వంటి వేదికలపై స్ఫూర్తిదాయక ప్రసంగాలు చేయడంతో పాటు.. వ్యాపార మెలకువలకు సంబంధించిన అంశాలపై మాట్లాడుతూ ఎంతోమంది మహిళల్లో ప్రేరణ కలిగిస్తుంటారామె. ఎట్టి పరిస్థితుల్లోనూ మహిళలు తమ ఆశయాల్ని విడిచిపెట్టకూడ దం'టూ స్వీయానుభవంతోనే తనను తాను నిరూపించుకున్నా రామె. ❑

## చెలి చిట్కా



నల్లగా ఉన్న వెండి వస్తువులని కొద్ది శానిటైజర్ వేసి తుడవండి. కొత్తవాటిలా మెరుస్తాయి.

# చిన్నారికి వేసవిలో అందమైన టోపీ







ఎండలకు బయట అడుగు పెట్టాలంటే భయమేస్తుంది. కానీ సెలవులు కదా.. ఇంట్లోనే ఉండటం పిల్లలకు నచ్చదు. అలాంటప్పుడు తప్పనిసరిగా ఎక్కడికైనా వెళ్లాల్సి వస్తే.. తల, కళ్లు, ముఖంలో చాలా భాగాన్ని కప్పి ఉంచే టోపీలను పెడితే సరి. రకరకాల రంగుల్లో.. వివిధ ఆకారాల్లో చూడచక్కగా ఉన్న ఈ నయాతరం టోపీలు.. చిన్నారులకు ఎండ నుంచి రక్షణతోపాటు చక్కటి లుక్‌నూ ఇస్తాయి.













# వంట గట్టు మెరిసేలా..

ఇంట్లో అన్ని ప్రాంతాల్లాగే వంటగట్టు కూడా అతి ముఖ్యమైన ప్రదేశమే. అది శుభ్రంగా లేకపోతే పని కూడా చేయాలనిపించదు. దానికి తోడు చీమలు, ఈగలు వచ్చి చేరతాయి. దీనిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి శుభ్రం చేసుకోవాలి కదా.. దాని కోసం కొన్ని చిట్కాలు తెలుసుకుందాం..

- వంట పూర్తవగానే పొయ్యి గట్టుని శుభ్రం చేస్తే చూడటానికి చక్కగా ఉంటుంది. చిందుర్లు, నూనె మరకలు పడితే వంట అవ్వగానే తుడిచేయాలి. దానికోసం వెనిగర్ కలిపిన నీళ్లతే మంచిది వెంటనే అయితే పనీ తేలిక అవుతుంది. దాంట్లో న్యాప్‌కిన్ ముంచి తుడిస్తే చీమలు దోమలను కూడా దరి చేరనివ్వదు.
- కూరగాయలు తరిగిన తర్వాత వాటి చెత్త అంతా గట్టుపైన పేరుకుంటుంది. ఇప్పుడు కాదు వంట అంతా అయ్యాక పడేద్దామని అలాగే పెట్టఊడదు. వాటి తేమ, మరకలు క్యాబినెట్‌ని పాడుచేస్తాయి. తరిగేటప్పుడే వాటికోసం పక్కన ఓ డబ్బా పెట్టుకొని దాంట్లో వేసి తర్వాత చెత్తడబ్బాలో పడేస్తే పని సులువవుతుంది.

2. బాగా మరకలు పేరుకుపోయిన గట్టు పైన బేకింగ్ సోడా చేసిన నీళ్లతో తుడిస్తే ఫలితం ఉంటుంది. దుర్వాసనా ఉండదు. దీన్ని శుభ్రం చేసేందుకు బ్లీచింగ్ అమోనియా లాంటివి అస్సలు వాడకూడదు. ఇవి ఉపయోగిస్తే క్యాబినెట్‌కున్న రంగులు, టైల్స్ దెబ్బతింటాయి.



- కిచెన్ గట్టుని తేమగా ఉంచకూడదు. వీలైతే చిమ్నీ లేదా వేడి బయటకు వెళ్లేందుకు తడి అరిపోయేందుకు కిటికీకి ఎగ్జాస్ట్‌ఫ్యాన్‌ను బిగిస్తే మంచిది. ❑

# ముందు మనమే మారాలి..

దేశంలో ప్రతి 100 మంది వ్యాపారవేత్తల్లో ఏడుగురే మహిళలు. యూనికార్న్ క్లబ్‌కి చేరిన 136 మందిలో అయిదుగురే ఆడవాళ్లు ఎంత వ్యత్యాసం? ఉద్యోగినులుగా ఎంతోమంది రాణిస్తున్నా.. వ్యాపార



రంగంలోకి రావడానికి భయపడే వారే ఎక్కువ ఓడిపోతే అన్న భయంతోనే సగం ఆలోచన చేయం. మహిళలు.. ఏం చేయగలుగుతారు అన్న సందేహంతో పెట్టుబడిదారులూ ముందురారు. ఏదైనా సాధిద్దామని ఎవరైనా కాస్త ఉత్సాహంగా ఉన్నా అమ్మాయివి. అంత దూకుడొద్దు అంటూ సలహాలు, అలాగని ఆగిపోదామా? ప్రోత్సాహం ఇంటి నుంచి మొదలై తర్వాత టీచర్లు, మెంటార్లు, సమాజం ఇలా కొనసాగాలన్నది నిజమే. అఇతే మన వంతు ప్రయత్నమూ కావాలి. డిజిటల్ కంటెంట్.. ఇప్పుడీ మాట సాధారణమే! దాదాపు దశాబ్దం క్రితం దీన్నే వ్యాపార సూత్రంగా మార్చుకొని రైట్ నాలెడ్జ్ ల్యాబ్స్ ప్రారంభించాం. కొత్త, ఎవరూ ప్రారంభించని దారిలో పయనమంటే ఒడుదొడుకులు సాధారణమే. అయినానిలదొక్కుకున్నానంటే ఆత్మవిశ్వాసమే కారణం. ముందు మనపై మనకి, ఎంచుకున్న మార్గంపై నమ్మకం ఉండాలి. దానికి కష్టపడేతత్వం, అంకితభావం తోడైతే ఎవరైనా సాధించగలరు. ముందు చేయగలనా అంటూ కూర్చోనక మీరు మారండి. నెట్‌వర్క్‌ని పెంచుకోండి. నేరుగానే కలవాలనేముంది? ఆన్‌లైన్ సాయం తీసుకోండి. అవకాశాలు తెలుస్తాయి. వాటిని ఉపయోగించుకోవడమిక మీ వంతు. ❑

# కంటి నిండా నిద్ర పట్టాలంటే..

**నిద్ర లేకపోతే రకరకాల అనారోగ్య సమస్యలు వచ్చిపడతాయి. అందుకే కంటినిండా నిద్రపోవాలని నిపుణులు సూచిస్తుంటారు.**

- ప్రతిరోజూ ఒకే సమయానికి పడుకోవడం అలవాటు చేసుకోవాలి.
- పగటిపూట నిద్రపోకూడదు. ఒకవేళ ఆ అలవాటు ఉంటే మానుకోవడం మంచింది. ఎందుకంటే మధ్యాహ్నం నిద్రపోవడం వల్ల రాత్రినిద్ర ఆలస్యంగా పడుతుంది. దాంతో రోజువారీ టైమ్ టేబుల్ తప్పినిద్రలేమితో రకరకాల ఇబ్బందులు తలెత్తు తాయి.
- రాత్రి సమయంలో కాఫీ, టీలు మానే యాలి. ఇవి తాగితే తొందరగా నిద్ర పట్టదు. పడుకోబో యేముందు గోరు వెచ్చటి పాలు తాగితే త్వరగా నిద్రవస్తుంది.
- పడుకునేముందు ఇతర పనులు గురించి ఆలోచించకూడదు. దానవ్ల నిద్ర పట్టక ఉదయాన సమయానికి లేవలేరు. పనులు కూడా ఓపిగ్గా, హుషారుగా చేసుకోలేరు.
- పడుకునే ముందు మనసుకు నచ్చిన విషయాలు ఆలోచించుకుంటే పీడకలలు రావు. నిద్రాభంగం కాదు. నిచ్చన పాటలు వినడం, నచ్చిన పుస్తకాలు చదవడం వల్ల రాత్రి ప్రశాంతంగా నిద్ర పడుతుంది. ❑

# ఒక్కమ్యాచ్‌లోనూ ఆడని ఆటగాళ్లు

## కోట్లుపెట్టి కొన్నా బెంచ్‌కే పరిమితం



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌లో కొందరు ఆటగాళ్లు బెంచ్‌కేపరిమితం అయ్యారు. ఫ్రాంచైజీలు జూనియర్ ప్లేయర్లను బేస్‌ధరకే కొనుగోలుచేసి బెంచ్‌కేపరిమితంచేయడం సహజం. కానీ కోట్లాది రూపాయలు కొనుగోలుచేసి ఫ్రాంచైజీలు ఈసీజన్‌లో కొందరిని ఒక్కమ్యాచ్‌లో కూడా ఆడే ఛాన్స్ ఇవ్వలేదు. టీమ్ కాంబినేషన్లతో పాటు నలుగురికంటే ఎక్కువమంది విదేశీ ప్లేయర్లను ఆడించలేకపోవడం లాంటి నిబంధనలవల్ల కొందరు ఆటగాళ్లు ఈ సీజన్‌లో ఒక్కమ్యాచ్‌లోనూ ఆడలేకపోయారు. తోటి ఆటగాళ్లు మైదానంలో సత్తా చాటుతుంటే వీళ్లు వెనుకనుంచి ఉత్తేజపరచడానికే పరిమితం అయ్యారు. ఒక్క మ్యాచ్ ఆడకపోయినా ఫ్రాంచైజీలు వీరికి వేలం ధరలప్రకారం చెల్లించాల్సి ఉంటుంది. కానీ వచ్చే సీజన్‌లో వీరిని రిటైన్‌చేసుకోవడం మిగతా ఫ్రాంచైజీలు కొనుగోలుచేయడం కష్టం అవుతుంది. ఈ సీజన్‌లో ఒక్కమ్యాచ్‌కూడా ఆడని ముఖ్య ఆటగాళ్లలో శివమ్‌మావి ఒకడు. గుజరాత్ టైటాన్స్ ఆరుకోట్లతోకొనుగోలుచేసింది ఒక్కమ్యాచ్‌లోకూడా ఆడించలేదు. ఆస్ట్రేలియా క్రికెటర్ మాథ్యేవేడ్‌ను కూడా టైటాన్స్ 2.40 కోట్లకు కొనుగోలుచేసింది. గతసీజన్‌లో పది మ్యాచ్‌లు ఆడిన వేడ్ ఈసీజన్‌లో కేవలం బెంచ్‌కేపరిమితంచేసింది. డేవిడ్ మిల్లర్‌కే పాండ్యా ఛాన్స్ ఇచ్చాడు. ఇక గుజరాత్‌ఖ జట్టు సాయికిషోర్‌ను మూడుకోట్లకు కొనుగోలుచేసినా ఒక్కమ్యాచ్‌లోనూ ఆడించలేదు. గత ఏడాది ఐదు మ్యాచ్‌లు ఆడి ఆరువికెట్లు తీసాడు. తుదిజట్టులో సాయికిశోర్‌కు చోటు ఇవ్వలేదు. ఎలిమినేటర్‌మ్యాచ్‌లో ఆడిస్తారని భావించినా పాండ్యా ఛాన్స్ ఇవ్వలేదు. డెవాల్డ్‌బ్రేవిస్‌ను ముంబయి ఇండియన్స్ గత ఏడాది మూడు కోట్లకు కొనుగోలుచేసింది. గత ఏడాది ఏడుమ్యాచ్‌లు ఆడినబ్రేవిస్ 161 పరుగులుమాత్రమేచేసాడు. ముంబయి ఇండియన్స్ ఈసారి ఆతడిని రిటైన్‌చేసుకుంది. కానీ తిలక్‌వర్మ వధేరా రాణించడం కామెరాన్‌గ్రీన్ టిమ్‌డేవిడ్‌రూపంలో హిట్టర్లు జట్టులో ఉండటంతో బ్రేవిస్‌కు ముంబయి ఒక్కమ్యాచ్ ఛాన్స్ కూడా ఇవ్వలేదు. అలాగే 1.2 కోట్లకు వేలంలో కెఎస్‌భరత్‌ను కొనుగోలుచేసిన గుజరాత్ ఫ్రాంచైజీ భరత్‌ను ఆడించలేదు. గతసీజన్‌లో ఆర్సీబీ తరపున 8 మ్యాచ్‌లు ఆడినభరత్ తర్వాత ఢిల్లీకేపిటల్స్‌లో ఆడాడు. కానీ ఆసీజన్‌లో రెండుమ్యాచ్‌లుమాత్రమే ఆడాడు. డబ్ల్యుటిసి ఫైనల్‌కోసం జట్టులో భరత్ వికెట్‌కీపర్‌గా ఉన్నాడు. అలాగే న్యూజిలాండ్ పవర్ హిట్టర్ ఫిన్ అలెన్ ఐపిఎల్ 2021నుంచి ఆర్సీబీలోనే ఉన్నాడు. కానీ ఆతడికి ఒక్కమ్యాచ్‌లో కూడా ఛాన్స్ రాలేదు. జట్టులో డుప్లెసిస్, మ్యాక్స్‌వెల్‌రూపంలో ఇద్దరు విదేశీ బ్యాటర్లు ఉండటంతో అలెన్‌కు తుదిజట్టులో చోటుదక్కలేదు. మిగిలిన రెండుస్థానాల్లో బౌలర్లకే ఆర్సీబీ మొగ్గు చూపించింది. దీనితో న్యూజిలాండ్ బ్యాటర్ ఫిన్ అలెన్ ఒక్కమ్యాచ్‌కూడా ఆడలేకపోయాడు.




## గైక్వాడ్‌స్థానంలో యశస్విజైస్వాల్

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ ముగిసిన కొద్దిరోజులకే డబ్ల్యుటిసి ఫైనల్‌ప్రారంభం అవుతోంది. వరుసగా రెండోసారి డబ్ల్యుటిసి ఫైనల్‌చేరిన భారత్ ఈసారి ఎలాగైనా గెలిచే పట్టుదలతో ఉంది. ఇప్పటికే కోహ్లీసహా ఐపిఎల్ ప్లేఆఫ్స్ చేరని జట్లకు చెందిన ఆటగాళ్లకు లండన్‌చేరుకుని ప్రాక్టీస్‌ప్రారంభించారు. ఐపిఎల్‌ముగిసాక మిగిలినవారు కూడా లండన్ బయలుదేరి వెళుతున్నారు. ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్‌కోసం చెన్నై సూపర్‌కింగ్స్ బ్యాటర్ రుతురాజ్ గైక్వాడ్‌ను స్టాండ్‌బై ఓపెనర్‌గాప్రకటించిన సెలక్టర్లు ఇపుడు ఆతని స్థానంలో రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్ యశస్విజైస్వాల్‌ను ఎంపికచేసారు. 26 ఏళ్ల గైక్వాడ్ వచ్చేనెల మూడునాలుగు తేదీల్లో వివాహంచేసుకుంటున్నాడు. అందుకే ఫైనల్‌కు ఐదో తేదీలోగా హాజరుకాలేడు. జూన్ ఏడోతేదీనే ఆసీస్‌తో ఫైనల్‌మ్యాచ్‌మొదలవుతుంది. ఆతడిస్థానంలో రాయల్స్ బ్యాటర్ జైస్వాల్‌ను బ్యాకప్ ఓపెనర్‌గా ఎంపికచేసారు. పెళ్లికారణంగా రాలేకపోవచ్చన అంశాన్ని బిసిసిఐకి గైక్వాడ్ తెలిపాడు. దీనితో హెడ్‌కోచ్ రాహుల్‌ద్రావిడ్ ప్రత్యామ్నాయం కోరాడు. జైస్వాల్‌ను బ్యాకప్ ఓపెనర్‌గా జట్టులోకి తీసుకున్నారు. ఐపిఎల్ 2023లో జైస్వాల్ బ్యాటింగ్‌తో చెలరేగాడు. 14 మ్యాచ్‌ల్లో 625 పరుగులుచేసాడు. ఐదు అర్థసెంచరీలు, ఒక సెంచరీ చేసాడు. రంజీట్రోఫీలో ఐదు మ్యాచ్‌లు ఆడిన జైస్వాల్ 45 సగటుతో 404 పరుగులుచేసాడు. వీటిలో ఒక అర్థసెంచరీకూడా ఉంది. జైస్వాల్‌కు ఇప్పటికే యుకే వీసా ఉంది. లండన్‌కు ముందే రెడ్‌బాల్‌తో ప్రాక్టీస్‌చేసాడు. ఆదివారం ముంబైలోని జింఖానామైదానంలో రాయల్స్ డైరెక్టర్ జుబిన్ బరూచాతో కలిసి జైస్వాల్ రెండ్‌బాల్‌తోప్రాక్టీస్‌చేసాడు. ఆదివారం రాత్రికే లండన్ వెళతాడని సమాచారం.

## మలేసియా మాస్టర్స్ టోర్నీ విజేత ప్రణయ్!

**కౌలాలంపూర్:** మలేసియా మాస్టర్స్ 2023 టోర్నీలో భారతస్టార్ షట్లర్ హెచ్‌ఎస్‌ప్రణయ్ విజేతగా నిలిచాడు. ఆదివారం జరిగినపురుషుల సింగిల్స్ ఫైనల్‌లో ప్రణయ్ 21:19, 13:21, 21:18తేడాతో చైనా షట్లర్ వెంగ్‌హాంగ్ యాంగ్‌ను ఓడించాడు. గంటా 31 నిమిషాలపాటు హోరాహోరీగాసాగిన ఈమ్యా చ్‌లో విజయం కోసం ప్రణయ్ తీవ్రంగా శ్రమించాడు. డ్రాప్‌షాట్లు, సుదీర్ఘర్యాలీలు, స్మాష్‌లతో తొలిగేమ్‌నుంచే ప్రతి పాయింట్‌కోసం ఇద్దరూ షట్లర్లు పోటాపోటీగా ఆడారు. ప్రణయ్ అసాధారణ ఆటతో ఆధిపత్యంచెలాయించి తొలతి గేమ్‌లో గెలుపొందాడు. రెండోగేమ్‌లో చైనా షట్లర్ ధీటుగా బదులివ్వడమేకాకుండాప్రణయ్‌పై పూర్తి ఆధిపత్యంచెలాయించాడు. భారత్ షట్లర్ తప్పిదాలను యాంగ్ తనకు అనుకూలంగా మలుచుకుని గేమ్‌సొంతంచేసుకున్నాడు. ఇపుడు డిసైడర్ మ్యాచ్‌పై ఆధారపడింది. ప్రణయ్ తప్పులు సరిచేసుకుంటూ చెలరేగిపోయాడు. ప్రత్యర్థిజోరు చూపించినా చాకచక్యంగా ఆడిగేమ్ సొంతంచేసుకున్నాడు.



## చెన్నైటీమ్‌ను కలిసిన సురేష్‌రైనా

**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్ ఫైనల్‌మ్యాచ్ గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్ కింగ్స్ మధ్య జరుగుతోంది. మరికొద్దిసేపట్లోనే ఈమ్యాచ్‌ముగిసి సీజన్‌కు ముగింపు పలకనున్నారు. ఈఫైనల్‌మ్యాచ్‌కి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న సురేష్‌రైనా చెన్నైసూపర్‌కింగ్స్ ఆటగాళ్లను కలిసికాసేపు మాట్లాడాడు. ఐపిఎల్ తొలిసీజన్‌నుంచి రిటైర్మెంట్ వరకూ చెన్నై టీమ్‌కే రైనా ఆడినసంగతి తెలిసిందే. మధ్యలో రెండేళ్లపాటు చెన్నై టీమ్‌పై నిషేధం పడటంతో గుజరాత్ లయన్స్ జట్టుకి రైనా ఆడాడు. ఐపిఎల్ ఫైనల్ మ్యాచ్ కోసం మైదానంలో చెన్నైటీమ్‌లోని పాతమిత్రలతో కాసేపు ముచ్చటించినరైనా ఫైనలిస్టు గుజరాత్‌టైటాన్స్ హెడ్‌కోచ్ ఆశిష్‌నెహ్రాతోనూ జోక్‌లు వేస్తూ కనిపించాడు. ఈ మేరకు చెన్నై సూపర్‌కింగ్స్ ఓ వీడియోను సోషల్‌మీడియాలోషేర్‌చేసింది. సురేష్‌రైనా రాకని నమ్మలేనట్లు కళ్లుతుడుచుకని మరీచూస్తూ దీపక్‌చాహర్ ఆటపట్టించాడు. కానీ ఆటైమ్‌లో ధోనీ ప్రాక్టీస్‌సెషన్‌లో లేడు. దాంతో ఇద్దరూ కలవలేకపోయారు.

## ఐపిఎల్‌కు అంబటిరాయుడు గుడ్‌బై



**చెన్నై:** చెన్నైసూపర్‌కింగ్స్ ఆటగాడు అంబటిరాయుడు ఐపిఎల్‌కు రిటైర్మెంట్‌ప్రకటించాడు. గుజరాత్ టైటాన్స్‌తోజరిగే ఐపిఎల్ ఫైనల్‌మ్యాచ్ తన కెరీర్‌లో చివరిదని వివరించాడు. ఈమేరకు ట్వీట్‌చేసాడు. 2010లో ఐపిఎల్‌లో అరంగేట్రంచేసిన రాయుడు ముంబయి ఇండియన్స్ చెన్నై సూపర్‌కింగ్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు. ఇప్పటివరకూ 203 మ్యాచ్‌లు ఆడి 28.29 సగటుతో 4329 పరుగులుచేసాడు. ఆతడి ఖాతాలో ఒక సెంచరీకూడా ఉంది. 2010:2017వరకూ ముంబయి ఇండియనన్స్‌కుప్రాతినిధ్యం వహించిన రాయుడు నిలకడగా ఆడుతూ జట్టులో కీలక ఆటగాడిగా మారాడు. ఎన్నో మ్యాచ్‌ల్లో ముంబయిని ఇంటిచేత్తో గెలిపించాడు. ఇప్పటివరకూ ఐదు టైటిల్స్ గెలిచిన అంబటిరాయుడు గుజరాత్‌పై చెన్నై గెలిస్తే ఆరోటైటిల్ గెలిచిన జట్టులో కూడా గెలిచిన ఆటగాడిగా నిలుస్తాడు. ముంబయి ఇండియన్స్ తరపున 2013, 2015, 2017, చెన్నై సూపర్‌కింగ్స్ తరపున 2018, 2021లో టైటిల్‌ను అందుకున్నాడు. 2018లతో సిఎస్కే ఛాంపియన్‌గా రావడంలో రాయుడితే కీలకపాత్ర. ఆసీజన్లఓ 16 మ్యాచ్లఉ ఆడి 43 సగటుతో 602 పరుగులుచేసాడు. అదేసీజన్‌లో ఐపిఎల్‌లో శతకం కూడా నమోదుచేసాడు.

## పృథ్వీషా ఒక సూపర్‌స్టార్ అనుకుంటాడు!

### గిల్ చిన్ననాటికోచ్ కార్సాన్ గర్వి



**ముంబయి:** ఫామ్‌కోల్పోయి తిరిగి ఫామ్‌కోసం తాపత్రయ పడుతున్న పృథ్వీషాపై శుభ్‌మన్‌గిల్ చిననాటికోచ్ కార్సాన్‌గర్వి సంచలన వ్యాఖ్యలుచేసాడు. పృథ్వీషా వైఖరి సక్రమంగా ఉండదని, తానొక సూపర్‌స్టార్ అని ఊహించుకుంటూ ఉంటాడని అన్నాడు. ఎవరూ తనను టచ్‌చేయలేరని భావించేవాడని ఆయన అన్నాడు. ఐసిసి అండర్19 జట్టులో ఆడుతూ ప్రపంచకప్ గెలిచిన జట్టులో శుభ్‌మన్‌గిల్‌తోపాటు పృథ్వీషా ఇద్దరూ ఆడాడు. ఇద్దరు ఆటగాళ్లు ఒకరు ఢిల్లీకేపిటల్స్ మరొకరు గుజరాత్ టైటాన్స్‌లోను ఉన్నారు. ఓపెనర్‌గా గిల్‌మూడు పార్మాట్లలోనూ రాణిస్తున్నాడు. పృథ్వీషా మాత్రం జట్టులోస్థానంకోసం తీవ్రప్రయత్నాలుచేస్తున్నాడు. ఈక్రమంలో గిల్‌చిన్ననాటికోచ్ షాపై చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. 2018 అండర్19 ప్రపంచకప్‌ను గెలిచిన జట్టులో ఇద్దరూ ఉన్నారు. ఇపుడు పృథ్వీషాపరిస్థితి ఏమిటి?శుభ్‌మన్‌గిల్ ఎక్కడ ఉన్నాడు. ఇద్దరు వేర్వేరు కేటగిరీ ప్లేయర్లుగా మారిపోయారు. పృథ్వీషా ఎప్పుడూ స్టార్‌గా ఫీలవుతూ ఉంటాడు. ఎవరూ తనని అందుకోలేరని భావిస్తాడు. అయితే ఆతడు అర్థంచేసుకోవాల్సిన కీలక విషయం ఒకటుంది. అంతర్జాతీయ క్రికెట్‌లోకానీ రంజీట్రోఫలోనైనా సరే బ్యాటర్ ఔట్‌కావడానికి ఒకే ఒక్కబంతి చాలు. దూకుడుగా ఆడితే సరిపోదు. క్రమశిక్షణ చాలాముఖ్యం. బ్యాటింగ్‌పై నిరంతరసాధనచేస్తూ ఉండాలి. క్రీజులో పాతుకుపోతే పరుగులు ఆటోమేటిక్‌గా వచ్చేస్తాయి. ఇప్పటికైనా సమయం మించిపోలేదు. పృథ్వీషా కష్టపడితే మళ్లీఫామ్ అందుకోవచ్చు గిల్, పృథ్వీషా ఒకే వయసు కలిగినవాళ్లు. గిల్‌కష్టపడ్డాడు. ఇపుడు ఫలితం ఆస్వాదిస్తున్నాడు. షా మాత్రం చేయలేకపోయాడు. ఇప్పటికీ జట్టులోస్థానం కోసం పోరాడాల్సిన పరిస్థితిలో ఉన్నాడని గర్వి అన్నాడు.

# ఎస్‌బిఐ కార్డ్స్‌కు రూ.2లక్షల పెనాల్టీ

**ముంబై, మే 28:** ఎస్‌బిఐకి షాకిచ్చిన వినియోగదారుల ఫోరమ్. తప్పుడు క్రెడిట్‌కార్డు బిల్లు పంపినందుకు కస్టమర్‌కు రూ.2 లక్షల పెనాల్టీ చెల్లించాలని ఆదేశం మీరు క్రెడిట్‌కార్డును ఉపయోగిస్తే, మీరు కొన్ని ముఖ్యమైన విషయాలను జాగ్రత్తగా చూసుకోవాలి. లేదంటే ఇబ్బందుల్లో పడవచ్చు. మీ అవగాహనలో కొంత భాగం మిమ్మల్ని ఈ ఇబ్బందుల నుంచి బయట పడేయగలదు. ఎందుకంటే క్రెడిట్ కార్డు చెల్లుబాటు గడువు ముగిసిన తర్వాత బిల్లును కస్టమర్‌కు పంపినందుకు ఎస్‌బిఐ కార్డ్స్ అండ్ పేమెంట్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి ఢిల్లీ వినియోగదారుల ఫోరమ్ రూ.2 లక్షల జరిమానా విధించినటువంటి ఉదంతం ఒకటి వెలుగులోకి వచ్చింది. ఢిల్లీ వినియోగదారుల ఫోరమ్, విచారణ తర్వాత సేవలో లోపం కారణంగా కస్టమర్‌కు రూ.2 లక్షలు చెల్లించాలని కంపెనీని ఆదేశించింది. కార్డ్స్ అండ్ పేమెంట్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి వ్యతిరేకంగా కస్టమర్ తన క్రెడిట్ కార్డు గడువు ముగిసిందని, నా వద్ద ఎలాంటి బిల్లు బకాయి లేదని వినియోగదారు ఫోరమ్‌కు ఫిర్యాదు చేశాడు. అయినప్పటికీ కంపెనీ నాకు బిల్లును పంపింది. బిల్లు డిపాజిట్ చేయాలని పదే పదే వేధించారు. ఆ తర్వాత బ్లాక్ లిస్ట్‌లో పెట్టారు. అయితే ఉద్దేశపూర్వక ఎగవేతదారుల కోసం సిబిల్ సిస్టమ్‌లోని కస్టమర్‌ను కంపెనీ బ్లాక్‌లిస్ట్ చేసిందని ఫోరమ్ తన దర్యాప్తులో గుర్తించింది. దీని కారణంగా క్రెడిట్ కార్డు కోసం అతని దరఖాస్తు తిరస్కరించబడింది. అక్కడ అతను దాదాపు రెండు దశాబ్దాలుగా ఉన్నారు. రెగ్యులర్ ఖాతా నిర్వహించాడు. ఎస్‌బిఐ కార్డ్స్ అండ్ పేమెంట్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఫిర్యాదుదారుకు సేవలను అందించడంలో విఫలమైందని, క్రెడిట్ రేటింగ్ పరంగా ఫిర్యాదు దారుకు జరిగిన నష్టాన్ని ఇంకా ద్రవ్యపరంగా కొలవలేదని కమిషన్ అభిప్రాయపడింది. కంపెనీకి వ్యతిరేకంగా శిక్షార్హమైన నష్టపరిహారం చెల్లించాలని ఆదేశించాలని, అందువల్ల రెండు నెలల్లోగా కంపెనీకి 2 లక్షల రూపాయల మొత్తాన్ని పరిహారంగా చెల్లించడం ద్వారా ఫిర్యాదుదారుడికి పరిహారం ఇవ్వాలని, లేని పక్షంలో 3 లక్షల రూపాయల వరకు జరిమానా విధించాలని పేర్కొంది. ఏప్రిల్ 2016లో గడువు ముగిసేలోపు తన కార్డును రద్దుచేయమని, పునరుద్ధరించవద్దని కంపెనీని అభ్యర్థించామని, పరిహారం కోరుతూ ఒక కస్టమర్ చేసిన ఫిర్యాదుపై ఫోరమ్ మే 20న ఆర్డర్ ఇచ్చింది.




# గడువు ముగుస్తున్న పాన్-ఆధార్ లింక్!

**న్యూఢిల్లీ, మే 28:** కొన్ని ఆర్థిక సాధనాలు, గుర్తింపు పత్రాలకు సంబంధించి ఇచ్చిన గడువు జూన్ 30తో ముగిసిపోనుంది. ఇందులో పాన్ ఆధార్ లింక్ కూడా ఒకటి. ఇలాంటి ముఖ్యమైన వాటిని వెంటనే పూర్తి చేసుకోవడం వల్ల తర్వాత కంగారు పడాల్సిన అవసరం ఏర్పడదు. పాన్‌ను ఆధార్‌తో అనుసంధానించుకోవడాన్ని కేంద్రం తప్పనిసరి చేసింది. పాన్ తీసుకున్న ప్రతి ఒక్కరూ ఆదాయ పన్ను శాఖ వెబ్‌సైట్‌కు వెళ్లి ఆధార్ నంబర్‌తో అనుసంధానించుకోవాలి. ఇప్పటికే పలు విడతలుగా ఈ గడువును పొడిగిస్తూ వచ్చారు. మరో విడత గడువు ఇస్తారన్నది ఇప్పుడే చెప్పలేం. గడువు కోసం చూడకుండా లింక్ చేసుకోవడమే బెట్టర్. ఒకవేళ లింక్ చేసుకోకపోతే, గడువు పొడిగించకపోతే, జూన్30 తర్వాత పాన్ పనిచేయదు. పాన్ పని చేయకపోతే పెట్టుబడి సాధనాలతో లింక్ తెగిపోతుందని అనుకోవాలి. బ్యాంకు ఖాతాల్లో డిపాజిట్ల పరంగా కూడా సమస్య ఎదురుకావచ్చు. ఉద్యోగుల భవిష్యనిధి సంస్థలో సభ్యులైన వారు తమకు అధిక పింఛను కోరుకుంటే జూన్ 26వరకు ఆప్షన్ నమోదు చేసుకోవచ్చు. మే 3 వరకు ఉన్న గడువును పొడిగించారు. ఆధార్‌కార్డు దారులు తమ వివరాలను ఆన్‌లైన్‌లో ఉచితంగా అప్‌డేట్‌చేసుకునే అవకాశాన్నియుఐడిఎఐ ఆఫర్ చేస్తోంది. మార్చి 15 నుంచి జూన్ 14 వరకు ఈ అవకాశం కల్పించింది. ఆధార్‌లో చిరునామా మార్చుకోవాలంటే ఉచితంగా చేసుకోవచ్చు. మైఆధార్ పోర్టల్ నుంచి ఉచితంగా చేసుకోవచ్చు. ఆఫ్‌లైన్‌లో ఆధార్ కేంద్రానికి వెళ్లి చేసుకుంటే రూ.50 ఫీజు చెల్లించాల్సి ఉందే. గుర్తింపు ధ్రువీకరణ, చిరునామా ధ్రువీకరణ పత్రాలను అప్‌లోడ్ చేయడం ద్వారాతమ డెమోగ్రాఫిక్ సమాచారాన్ని తిరిగి చెల్లుబాటు అయ్యేలా చేసుకోవచ్చని యుఐడిఎఐ సూచించింది. లాకర్ ఒప్పందాల విషయంలో కొత్త నిబంధనలు అమల్లోకి వచ్చాయి. కనుక లాకర్ కలిగిన ఖాతాదారులతో తిరిగి తాజా ఒప్పందాలు చేసుకోవాలని బ్యాంకులకు ఆదేశాలు వెళ్లాయి. 2023 డిసెంబరు 31నాటికి దశలవారీగా దీన్ని పూర్తి చేయాలని కోరింది. ముఖ్యంగా 50శాతం లాకర్ల ఒప్పందాలను జూన్ 30 నాటికి తాజాగా కుదుర్చుకోవాలని ఆదేశించింది. కనుక లాకర్ ఉన్న వారు కొత్త ఒప్పందంపై సంతకం చేయాల్సి ఉంటుంది.



# కొత్త బిజినెస్‌లోకి రిలయన్స్

**న్యూఢిల్లీ, మే 28:** ముఖేష్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ గత కొన్ని త్రైమాసికాలుగా విస్తరణపై దృష్టిసారించింది. ఇందులో భాగంగా అనేక కంపెనీల్లో వాటాల కొనుగోళ్లు, కొత్త ఉత్పత్తులను ప్రవేశపెట్టడం, సొంత బ్రాండ్ ఉత్పత్తులను దేశీయ మార్కెట్లోకి తీసుకొస్తోంది. ఈ క్రమంలో రిలయన్స్ రిటైల్ వెంచర్స్‌కు చెందిన ఎఫ్‌ఎంసిజి విభాగం, దాని పూర్తి యాజమాన్యంలోని అనుబంధ రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ దేశంలోకి ప్రసిద్ధ కార్న్ చిప్స్ స్నాక్స్ అలన్స్ బగ్ల్స్‌ను తీసుకొస్తున్నట్లు ప్రకటించింది. ఈ స్నాక్స్ ఇప్పటికే యుకే, మిడిల్ ఈస్ట్ దేశాల్లో మంచి ఆదరణ కలిగి ఉంది. తాజా నిర్ణయంతో రిలయన్స్ ఇండస్ట్రీస్ విదేశీ స్నాక్స్ విభాగంలోకి ప్రవేశిస్తోంది. అలన్స్ బగ్ల్స్ బ్రాండ్ మార్కెట్లో 50యేళ్లకుపైగా గొప్ప వారసత్వాన్ని కలిగి ఉంది. జనరల్ మిల్స్ యాజమాన్యంలో పోర్ట్‌ఫోలియోలో ఈ కంపెనీతో పాటు పిల్స్‌బరీ, బెట్టీ క్రోకర్, నేచర్ వ్యాలీ, హాగెన్-డాజ్, చీరియోస్, ఓల్డ్ పాల్ పాసో, అన్నీస్, వాంచై ఫెర్రీ వంటి మరిన్ని ప్రముఖ బ్రాండ్లు ఉన్నాయి. ఆకాంక్షగల భారతీయులు ప్రీమియం ఆఫర్‌లను రుచి చూడాలని, ఆస్వాదించాలని కోరుకుంటున్నట్లు రిలయన్స్ యాజమాన్యం ఒక ప్రకటనలో వెల్లడించింది. తమ ఎఫ్‌ఎమ్‌సిజి పాదముద్రను విస్తరించాలని అంబానీ కంపెనీ లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతోంది. భారత వినియోగదారుల కోసం ఈ చిప్స్ కేవలం రూ.10 ప్యాకేజీ నుంచి అందుబాటులో ఉంటాయని కంపెనీ వెల్లడించింది. ఒరిజినల్, టొమాటో అండ్ చీజ్ వంటి ఫ్లేవర్స్ అందుబాటులో ఉంటాయని తెలిపింది. జనరల్ మిల్స్ భారత దేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన బ్రాండ్లలో ఒకటైన బగ్ల్స్‌ను కలిగి ఉన్నందుకు థ్రిల్‌గా ఉందని ఫైనాన్స్ డైరెక్టర్ అభిప్రాయ పడ్డారు. ఈ చిప్‌ల విడుదల ముందుగా కేరళ నుంచి మొదలై క్రమంగా దేశమంతటా విస్తరించనుంది.




## వాణిజ్యం

# ప్రజ్ ఇండస్ట్రీస్ షేర్లకు భారీ రిటర్నులు

**ముంబై, మే 28:** పెన్నీ స్టాక్స్ చాలా రిస్క్‌తో కూడుకున్నవి. అయితే కొన్ని సార్లు ఇవి లక్షలను లక్షలు, కోట్లుగా మార్చి ఇన్వెస్టర్ల తలరాతను మార్చేస్తుంటాయి. అదేవిధంగా ప్రజ్ ఇండస్ట్రీస్ షేరు కూడా ఒకప్పుడు కేవలం 20 పైసల ధర కలిగిన ఈ కంపెనీ స్టాక్ ప్రస్తుతం తన ఇన్వెస్టర్ల తలరాతలు మార్చి మల్టీబ్యాగర్ రాబడులను అందించింది. దాదాపు 22యేళ్ల కిందట ఈ కంపెనీ స్టాక్ ధర 20 పైసలు మాత్రమే ఉన్నప్పటికీ ప్రస్తుతం దాని ధర రూ.386కి చేరుకుంది. జులై 14, 1995లో ఈ స్టాక్ ధర రూ.10.10 వద్ద ఉండగా, ఆ తర్వాత 2001 సెప్టెంబరు 17 నాటికి 20 పైసలకు తగ్గింది. తాజాగా మార్చి త్రైమాసికంలో బలమైన రాబడులను అందించడంతో స్టాక్ ధర 4.90 శాతానికిపైగా పెరిగింది. దీంతో స్టాక్ శుక్రవారం మార్కెట్లో తన ప్రయాణాన్ని రూ.374.40 వద్ద కొనసాగించింది. అక్టోబరు 11, 2022న స్టాక్ తన యేడాది గరిష్ట ధర రూ.461.60కి చేరింది. నాలుగోత్రైమాసికంలో కంపెనీ నికర లాభం రూ.88.12 కోట్లుగా ఉంది. అలాగే కార్యకలాపాల ద్వారా ఆదాయం రూ.1003.98 కోట్లుగా నమోదైంది. కంపెనీ డైరెక్టర్ల బోర్డు 2023 ఆర్థిక సంవత్సరానికి ఒక్కో ఈక్విటీ షేరుకు రూ.4.50 తుది డివిడెండ్ ప్రకటించింది. తాము స్థిరంగా ముందుకు సాగుతున్నామని, వాటాదారుల అంచనాలను అందుకోగలమని విశ్వసిస్తున్నట్లు ప్రజ్ ఇండస్ట్రీస్ సిఇఒ అండ్ ఎండి శిశిర్ జోషిపురా అన్నారు. వివిధ రకాల జీవ ఇంధనాల ఉత్పత్తి కోసం ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌తో కంపెనీ జాయింట్ వెంచర్ ఏర్పాటుకు ఎంవోయూ చేసుకున్నారు.




# ఇకపై అన్ని అవసరాలకూ ఒకే బీమా!

**ముంబై, మే 28:** దేశంలో ఇన్సూరెన్స్ వ్యాపారం ఇప్పుడిప్పుడే వేగంగా ముందుకెళుతోంది. అయితే ఒక్కో అవసరానికి ప్రత్యేకంగా పాలసీలను తీసుకోవాల్సి ఉంది. కానీ త్వరలో వీటికి చెక్‌పడే అవకాశం కనిపిస్తోంది. ఆల్ ఇన్ వన్ పాలసీని ప్రవేశపెట్టేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం దేశంలో ఇన్సూరెన్స్ వ్యాప్తి చాలా పేలవంగా ఉంది. అయితే దీన్ని విస్తృతం చేసేందుకు ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలపర్‌మెంట్ ఆథారిటీ పొరులకు బహుళ ప్రమాదాల నుంచి రక్షణ కల్పించడానికి కొత్త సరసమైన ఉత్పత్తిని రూపొందిస్తోంది. ఈ ప్రణాళికలు ఫలవంతమైన దేశవ్యాప్తంగా ఉన్న కుటుంబాలు హెల్త్, లైఫ్, ప్రాపర్టీ, యాక్సిడెంట్స్ కవరేజ్ వంటి అవసరాలను కవర్ చేసే సరసమైన ఒకే పాలసీని పొందుతారు. పైగా పాలసీ క్లెయిమ్‌లను గంటల వ్యవధిలోనే పరిష్కరించవచ్చు. గ్రామ స్థాయికి బీమాను అందుబాటులోకి తీసుకెళ్లాలని దృష్టిపెట్టింది. ఈ రంగం ద్వారా రానున్న కాలంలో ఉద్యోగాల సంఖ్య 1.2 కోట్లకు చేరవచ్చని అంచనా వేస్తున్నారు. ఇందుకోసం కొత్త బీమా సుగమ్ ప్లాట్‌ఫారమ్ బీమా సంస్థలు, పంపిణీదారులను ఒక ప్లాట్‌ఫారమ్‌లో ఏకీకృతం చేస్తుంది. ఇది కస్టమర్‌ల కోసం ఒక స్టాప్ షాప్‌గా చేస్తుంది. రెగ్యులేటర్ ఏకకాలంలో సాధ్యమయ్యే లించ్‌పిన్ ఉత్పత్తి బీమా విస్తార్‌ను అభివృద్ధి చేస్తోంది. ఇది ప్రాణం, ఆరోగ్యం, ఆస్తి, ప్రాణనష్టం లేదా ప్రమాదాల కోసం ఒక బండిల్ రిస్క్ కవర్ అందిస్తోంది. నష్టాన్ని అంచనా వేయడానికి సర్వేయర్ అవసరం లేని పారామెట్రిక్ ట్రిగ్గర్‌లు ఉండేలా మేము దీన్ని ఒక పద్ధతిలో రూపొందించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. 2047 నాటికి అందరికీ బీమా సదుపాయం కల్పించే లక్ష్యాన్ని చేరుకోవడానికి, రాష్ట్రస్థాయి బీమా కమిటీలను ఏర్పాటు చేయాలని, జిల్లా స్థాయి ప్రణాళికలను రూపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలను కలుపుకోవాలని ఐఆర్‌డిఎ చూస్తోంది.

# బ్యాంకు ఆఫ్ ఇండియా వడ్డీ రేట్ల పెంపు

**న్యూఢిల్లీ, మే 28:** ప్రభుత్వరంగ బ్యాంకు ఆఫ్ ఇండియా యేడాది కాల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై రేట్లను పెంచింది. రూ.2 కోట్ల వరకు డిపాజిట్లు చేసే రిటైల్ ఇన్వెస్టర్లకు యేడాది కాల డిపాజిట్‌పై 7శాతం వడ్డీని ఆఫర్ చేస్తోంది. ఇది ఇంతకుముందు 6శాతం ఉండేది. అంటే 100 బేసిస్ పాయింట్లను బ్యాంకు ఆఫ్ ఇండియా పెంచింది. అదే 60 యేళ్లు నిండిన వృద్ధులకు యేడాది కల ఎఫ్‌డిపై 7.50శాతం, 80యేళ్లు నిండిన వారికి 7.65శాతం ఇస్తున్నట్లు బ్యాంకు ప్రకటించింది. తాజా రేట్ల సవరణ తర్వాత ఏడు రోజుల నుంచి పదేళ్ల కాలం వరకు డిపాజిట్లపై రేట్లు 3-7శాతం మధ్య ఉన్నాయి. కొత్త వడ్డీరేట్లు దేశీయ, ఎన్‌ఆర్‌ఒ, ఎన్‌ఆర్‌ఇ డిపాజిట్లకు వర్తిస్తాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.